విలేకరులు కావలెను
కర్నూలు నుండి వెలువడుతున్న 'విజయ సారథి' తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం ఉన్న విలేకరులు కావలెను.. తెలుగు రాష్ట్రాలలోని అన్ని జిల్లాలు మరియు అన్ని మండల కేంద్రాలలో స్థానిక సమస్యలపై పోరాడేందుకు ఆసక్తి ఉన్న రిపోర్టర్లు వెంటనే సంప్రదించండి.. సెల్ నెం: 9700370499
సీనియర్ జర్నలిస్ట్. ఎడిటర్: పి.వెంకటేశ్వర్లు

విజయ సారథి
తెలుగు దినపత్రిక
RNI / APTEL/2015/64956

టీవీ రిపోర్టర్లు కావలెను
A.P VISION TV
రెండు తెలుగు రాష్ట్రాలలో సంచలనం సృష్టిస్తున్న విజన్ టీవీలో రిపోర్టర్లు & వీడియో గ్రాఫర్లు, కెమెరామెన్లు కావలెను. ఆసక్తి ఉన్న వారు వెంటనే సం॥ సెల్ నెం: 9700370499
యండి. పి.వెంకటేశ్వర్లు

చీఫ్ఎడిటర్: పేరపోగు వెంకటేశ్వర్లు | బుధవారం 17-09-2025 | సంపుటి: 11 | సంచిక: 219 | పేజీలు: 8 | వెల: రూ 3-00
కర్నూలు, నంద్యాల, అనంతపురం, కడప, చిత్తూరు, తిరుపతి, ప్రకాశం, గుంటూరు, నెల్లూరు, విజయవాడ, విజయనగరం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి,శ్రీకాకుళం, కాకినాడ, విశాఖపట్నం, హైదరాబాద్.

# రెండు నెలల్లో ఆన్‌లైన్‌లో వంద శాతం ఫైళ్లు

ఫోరెన్సిక్ ఆడిటింగ్ లాంటివి కూడా తెస్తాం
రెవెన్యూ శాఖ పనితీరు పెరగాల్సిందే
రెవెన్యూలో త్వరితగతిన టెక్నాలజీ ఇంటిగ్రేషన్ పూర్తి
జనవరి నుంచి ఉధృతంగా స్వచ్ఛాంధ్రప్రదేశ్
చేతివృత్తులు, కులవృత్తులకు ఇతోధిక ప్రోత్సాహం
రెండోరోజు కలెక్టర్ల సదస్సులో సిఎం చంద్రబాబు

అమరావతి,సెప్టెంబర్16: రెండు నెలల్లో వంద శాతం ఫైళ్లు ఆన్‌లైన్‌లో ఉండాల్సిందేనని సిఎం చంద్రబాబు స్పష్టం చేశారు. మ్యానిపులేషన్ లేకుండా ఫోరెన్సిక్ ఆడిటింగ్ లాంటివి కూడా తెస్తామన్నారు. :డేటా లేక్, ఆర్టీజీఎస్ లెన్స్, అవేర్ 2.0 అంశాలపై రెండోరోజు కలెక్టర్ల సదస్సులో చంద్రబాబు సమీక్షించారు. ఎన్నిసార్లు చెబుతున్నా రెవెన్యూశాఖ సంతృప్త స్థాయిలో సేవలు అందించట్లేదని సీఎం అసంతృప్తి వ్యక్తం చేశారు. కలెక్టర్లు చూసే దస్త్రాల క్వాలిటీ- ఎంత ఉందో కూడా తనిఖీ చేస్తామన్నారు. నెక్స్ట్ జెన్ టెక్నాలజీ వైపు మనం ముందడుగు వేయాలని ఈ సందర్భంగా కలెక్టర్లకు చంద్రబాబు సూచించారు. ఆర్టీజీ జిల్లా కేంద్రాలు అక్టోబర్ చివరి నాటికి సిద్ధమవుతాయని చెప్పారు. ఇకపోతే రాష్ట్రంలో జనవరి నుంచి వ్యర్థం అనేది ఎక్కడా కనిపించకూడదని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. స్వచ్ఛభారత్ కోసం ఏ జిల్లాలో పైలట్ ప్రాజెక్ట చేపట్టినా..అది రాష్ట్రమంతా వర్తింపజేయాలని సూచించారు. రాష్ట్రంలో స్వచ్ఛాంధప్రదేశ్‌ను ఉద్యమంగా చేపట్టనున్నట్లు తెలిపారు. ఎన్ఆర్ఈజీఎస్ కింద ఘన వ్యర్థాల షెడ్ల నిర్మాణానికి కేంద్రానికి లేఖ రాయాలని నిర్ణయించారు. కలెక్టర్ల సదస్సులో స్వచ్ఛాంధ్ర, అటవీ, మున్సిపల్, పంచాయతీరాజ్ శాఖలపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. గిరిజన, వెనుకబడిన ప్రాంతాల్లో వెదురుతో చేసే ఉత్పత్తుల కోసం ఓ కార్యక్రమాన్ని రూపొందించాలని కోరారు. వెదురు ఉత్పత్తులు చేసేవారికి వెదురును సరఫరా చేసేలా చూడాలని కలెక్టర్లకు సూచించారు. చేతివృత్తులు, కులవృత్తులు దెబ్బతినకుండా కాపాడాలన్నారు.




సీసీ రోడ్ల నిర్మాణం సమయంలో కాలువల కోసం మళ్లీ తవ్వకుండా పైపులైన్లు పెట్టేలా ఎస్ఓపీ చేయాలన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో అర్బన్ సౌకర్యాలతో మోడల్ పంచాయతీలను తీర్చిదిద్దాలని ఆదేశించారు. స్వచ్ఛత అంటే.. శుభ్రత ఒక్కటే కాదు, ప్రజల ఆలోచన కూడా మారాలన్నారు. సెప్టెంబరు 17 నుంచి అక్టోబరు 2 తేదీ వరకు స్వచ్ఛతాహీ సేవ చేపట్టాలని తెలిపారు. సర్క్యులర్ ఎకానమీ పాలసీలు జరగాలన్నారు. ఐదు జోన్లలో ఐదు సర్క్యులర్ ఎకానమీ పార్కులు ఏర్పాటు- చేస్తామని తెలిపారు. రాష్ట్రంలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో సీసీ రోడ్లు ఉన్నా.. డ్రెయిన్లు సరిగ్గా లేవని మేజిక్ డ్రైన్ల నిర్మాణం చేపట్టాలని సూచించారు.. రెవెన్యూలో టెక్నాలజీ ఇంటిగ్రేషన్ త్వరితగతిన పూర్తి చేయాలని చంద్రబాబు నాయుడు ఆదేశాలు జారీ చేశారు. రెవెన్యూ, భూములు, ఆదాయార్జన శాఖలపై కలెక్టర్ల సదస్సులో చర్చించారు. సింహాచల భూముల పంచ గ్రామాల సమస్యను తక్షణం



పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పీజీఆర్ఎస్‌లో వచ్చిన ఫిర్యాదులు పెద్దమొత్తంలో పరిష్కారం అవుతాయని తెలిపారు పోలీసు, రెవెన్యూ విభాగానికి వచ్చిన ఫిర్యాదులో 70 శాతం మేర ఉన్నాయని గుర్తుచేశారు. ఆర్ఓఆర్‌కు సంబంధించిన ఫిర్యాదులే ఎక్కువగా ఉన్నాయని వివరించారు. గత పాలకుల తప్పులతో ఈ స్థాయిలో ఏపీలో రెవెన్యూ, భూ వివాదాల ఫిర్యాదులు వచ్చాయని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

## విద్యార్థులకు పండగే పండుగ..

దసరా సెలవులు ప్రకటించిన ప్రభుత్వం




తెలుగు రాష్ట్రాల ప్రజలకు దసరా అతి పెద్ద పండగ. ఈ పండుగ ఎప్పుడెప్పుడు వస్తుందా? ఎప్పుడెప్పుడు సెలవులు ఇస్తారా అని స్కూల్ విద్యార్థులు ఎంతగానో ఎదురుచూస్తుంటారు. వారే కాదు ఉద్యోగులు సైతం చాలా వెయిట్ చేస్తుంటారు. ఈ క్రమంలో వారికి ఏపీ ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. పాఠశాలలకు దసరా సెలవులపై అధికారికంగా ప్రకటన విడుదల చేసింది. రాష్ట్రంలోని అన్ని పాఠశాలలకు ఈ నెల 24 నుంచి వచ్చే నెల అక్టోబర్ 2 వరకు దసరా సెలవులను ప్రకటించింది. మొత్తం 9 రోజుల పాటు స్కూల్ విద్యార్థులకు దసరా సెలవులు ఇచ్చారు. ఇటు తెలంగాణలోనూ ఈ నెల 21 నుంచి అక్టోబరు 3 వరకు దసరా సెలవులు ప్రకటించారు. అధికారికంగా మొత్తం 13 రోజులపాటు పండగ సెలవులిచ్చారు. వచ్చే నెల 4న స్కూల్స్ తిరిగి ప్రారంభం కానున్నాయి. పెద్ద మొత్తంలో సెలవులు ఉండటంతో హాస్టల్స్‌లో ఉండే విద్యార్థులు తమ సొంతూళ్లకు వెళ్లి హ్యాపీగా పండుగను ఎంజాయ్ చేస్తారు.

## అమరావతిలో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తాం: సీఎం చంద్రబాబు



అమరావతి, సెప్టెంబరు16(: దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు )కి సంబంధించిన 'సజీవ చరిత్ర' పేరిట రూపొందించిన పుస్తకావిష్కరణ కార్యక్రమం ఇవాళ(మంగళవారం) పోరంకిలో జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు, త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డి, అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, మంత్రి కొల్లు రవీంద్ర తదితరులు పాల్గొన్నారు. 1984లో ఎన్టీఆర్ ప్రభుత్వ బర్తరఫ్ తర్వాత సాగిన ఉద్యమంలోని ప్రధాన ఘట్టాలు, దారితీసిన పరిస్థితులపై పుస్తకంలో పొందుపరిచారు. ఈ పుస్తకాన్ని ఎన్టీఆర్ లిటరేచర్ కమిటీ ఛైర్మన్ టీడీ జనార్దన్, రచయిత విక్రమ్ పూల రూపొందించారు. ప్రజాస్వామ్య పరిరక్షణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన చంద్రబాబు, వెంకయ్యనాయుడు, అయ్యన్నపాత్రుడు, ఇంద్రసేనారెడ్డిల అభిప్రాయాలతో ఈ పుస్తకాన్ని రూపొందించారు. ఎన్టీఆర్ సినిమాల్లో పోషించిన ముఖ్యమైన ఘటనలతోపాటు 1984లో చోటు చేసుకున్న పరిణామాలను వివరిస్తూ ఏవీ ప్రదర్శించారు. దేశ రాజకీయాల్లో 1983 ఒక సంచలనమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. సజీవ చరిత్ర పుస్తకం ద్వారా 1984లో చోటు చేసుకున్న వాస్తవాలు ప్రజలకు తెలుస్తాయని తెలిపారు. మూడున్నర దశాబ్దాలపాటు కాంగ్రెస్ పాలనకు 1983 ఆంధ్రప్రదేశ్ ఎన్నికల ఫలితాలు ఒక గుణపాఠమని చెప్పుకొచ్చారు. 161 ఎమ్మెల్యేలను అప్పటికప్పుడు రామకృష్ణ స్టూడియోకి వెళ్లి క్యాంప్ పెట్టారని గుర్తుచేశారు. 37 సంవత్సరాల్లో 26 ప్రభుత్వాలు పడగొట్టారని తెలిపారు. 18 నెలలకి ఒక ప్రభుత్వం పోయిందని.. ఈ మహా పోరాటంలో గెలిచింది ఒక్క ఎన్టీ రామారావు మాత్రమేనని ఉద్ఘాటించారు సీఎం చంద్రబాబు. ప్రజాస్వామ్యం కింద జరిగిన ద్రోహం కింద ప్రజలు తిరగబడ్డారని గుర్తుచేశారు. ఇంద్రసేనారెడ్డి అప్పట్లో ఎమ్మెల్యేలు తీసుకురావడంలో చాలా కీలకపాత్ర పోషించారని తెలిపారు. దేశంలో నాయకులందరినీ ఒక తాటి మీదకు తీసుకొచ్చేందుకు వెంకయ్య నాయుడు ఎంతో కృషి చేశారని ఉద్ఘాటించారు. ఆరోజు గవర్నర్ రామ్ లాల్ ఏకపక్షంగా వ్యవహరించారని వెల్లడించారు. కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు ప్రజలందరూ ఏకతాటిపైకి వచ్చారని చెప్పుకొచ్చారు. ఎప్పుడూ లేని సంఘీభావం ప్రజలు పెద్ద సంఖ్యలో చూపించారని గుర్తుచేశారు. దేశంలో తమకు ఎవరు అకామిడేషన్ ఇవ్వకపోతే ఒక్క రామకృష్ణ హెగ్డే ఒక్కరే కర్ణాటకలో ఆశ్రయం ఇచ్చారని తెలిపారు. ఎన్టీఆర్ ముఖ్యమంత్రి అయిన తర్వాతే చాలామంది తిరిగి ఇంటికి వెళ్లిన పరిస్థితి ఉందని పేర్కొన్నారు సీఎం చంద్రబాబు.

## జగన్‌కి సానుభూతి నటన తప్ప రైతులపై చిత్తశుద్ధి లేదు: అచ్చెన్నాయుడు

అమరావతి,సెప్టెంబరు16: వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పై మంత్రి అచ్చెన్నాయుడు సంచలన వ్యాఖ్యలు చేశారు. రైతుల పట్ల జగన్ మొసలి కన్నీరు కారుస్తున్నారని ధ్వజమెత్తారు. రైతాంగం అభివృద్ధిపై చిత్తశుద్ధిలేని జగన్ అబద్ధపు సానుభూతి నటన కనపరుస్తున్నారని మండిపడ్డారు. ఇవాళ(మంగళవారం) అమరావతి వేదికగా మీడియాతో మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడారు. జగన్ పాలనలో రైతులు కంటతడి పెట్టారని విమర్శించారు. జగన్‌కు పంట మద్దతు ధర విధానం తెలుసా అని ప్రశ్నించారు. రైతులకు అండగా నిలబడటం అంటే డ్రామాలు కాదని, క్షేత్రస్థాయిలో ఫలితాలు చూపించాలని సవాల్ విసిరారు. ఉల్లి, టమాటా రైతుల దీనస్థితి అంటూ జగన్ మొసలి కన్నీరు కారుస్తున్నారని విమర్శించారు. రైతుల కష్టాలను నిజంగా పట్టించుకునే హృదయం జగన్‌కి ఉంటే.. తన పాలనలో రైతులను ఎందుకు దోపిడీకి గురి చేశారని ప్రశ్నించారు మంత్రి అచ్చెన్నాయుడు. రైతుల పట్ల కనీసం చిత్తశుద్ధి లేని జగన్ ఇప్పుడొచ్చి అబద్ధపు సానుభూతి నటన కనపరుస్తున్నారని ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఉల్లి, టమాటా రైతుల కోసం ప్రత్యేక చర్యలు తీసుకుని, కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి, మద్దతు ధర చెల్లించిందని గుర్తు చేశారు. మద్దతు ధరలు, రైతుల గురించి మాట్లాడే కనీస అర్హత జగన్‌కు లేదని ఫైర్ అయ్యారు. రైతులకు అండగా నిలబడటం అంటే డ్రామాలు కాదని.. క్షేత్ర స్థాయిలో ఫలితాలు చూపించడమేనని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.



## 1984లో కాంగ్రెస్ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసింది: వెంకయ్య నాయుడు

అమరావతి, సెప్టెంబరు16: 1984లో ఎన్టీ రామారావు ప్రభుత్వాన్ని అన్యాయంగా కూలదోశారని మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు గుర్తుచేశారు. అమెరికాలో గుండె ఆపరేషన్ చేయించుకోవడానికి వెళ్లిన ఆనాటి ముఖ్యమంత్రి ఎన్టీఆర్‌ని అన్యాయంగా గవర్నర్ రామ్ లాల్‌తో కలిసి నాదెండ్ల భాస్కరరావు దించివేశారని చెప్పుకొచ్చారు. దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు కి సంబంధించిన 'సజీవ చరిత్ర' పేరిట రూపొందించిన పుస్తకావిష్కరణ కార్యక్రమం ఇవాళ(మంగళవారం) పోరంకిలో జరిగింది. ఈ కార్యక్రమంలో వెంకయ్య నాయుడు పాల్గొని ప్రసంగించారు. 1984లో ప్రజాస్వామ్యాన్ని నిస్సిగ్గుగా ఖూనీ చేశారని విమర్శించారు. చరిత్ర పుస్తకాల్లోనే కాదు రాజనీతి శాస్త్ర పుస్తకాల్లో చేర్చాల్సిన అంశం 1984 ఘటన అని తెలిపారు. ఎలాంటి రాజకీయ అనుభవం లేని



ఎన్టీఆర్ మూడు దశాబ్దాల కాంగ్రెస్‌పై తిరుగుబాటు జెండా ఎగురేసిన వ్యక్తి అని ఉద్ఘాటించారు వెంకయ్య నాయుడు.

## తృతీయ పక్షం జోక్యాన్ని భారత్ తోసిపుచ్చింది.. ఒప్పేసుకున్న పాక్ మంత్రి

దోహా: భారత్-పాక్ మధ్య యుద్ధాన్ని తానే ఆపానని పదేపదే చెప్పుకుంటున్న అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మాటలన్నీ అబద్ధాలని తేలిపోయింది. ట్రంప్ మధ్యవర్తిత్వాన్ని తాము కోరలేదని భారత్ ఇప్పటికే విస్పష్టంగా ప్రకటించగా, భారత్ వాదనను దాయాది దేశమైన పాక్ కూడా తాజాగా అంగీకరించింది. ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్థాన్‌తో ద్వైపాక్షిక సమస్యలను తృతీయ పక్షం జోక్యంతో పరిష్కరించుకునే ప్రసక్తే లేదని భారత్ తేల్చిచెప్పిందని పాక్ ఉప ప్రధాని, విదేశాంగ మంత్రి మహమ్మద్ ఇషాక్ దార్ వెల్లడించారు. అల్ జజీరాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఇషాక్ దార్ మాట్లాడుతూ, తృతీయ పక్షం జోక్యం అంశాన్ని అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియోతో ఇస్లాబాద్ ప్రస్తావించిందని, బయట వ్యక్తుల ప్రమేయానికి ఇండియా ఒప్పుకోవడం లేదని ఆయన తనకు చెప్పారని తెలిపారు.

## కళలను పరిరక్షించేలా విజయవాడ ఉత్సవ్

మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడి



విజయవాడ,సెప్టెంబర్16: అంతరించిపోతున్న కళలను పరిరక్షించుకుంటూ 'విజయవాడ ఉత్సవ్' నిర్వహిస్తామని మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. 11 రోజుల పాటు నిర్వహించే ఉత్సవాల్లో ప్రజలను భాగస్వాములను చేయాలని సూచించారు. నగరంలోని ఓ హోటల్‌లో ఉత్సవాల నిర్వహణపై సన్నాహక సమావేశం నిర్వహించారు. దీనికి ఉమ్మడి కృష్ణా జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కూటమి నాయకులు హాజరయ్యారు. ఈ వేడుకలు విజయవంతం చేయడంపై నేతలు చర్చించారు. దసరా అంటే ప్రజలకు విజయవాడ వెళ్లాలనిపించేలా.. దేశం మొత్తం ఇటు వైపు చూసేలా ఈ వేడుకలు నిర్వహిస్తాం. నగరాన్ని పర్యాటకంగా తీర్చిదిద్దేందుకు ఈ ఉత్సవాలు దోహదపడతాయి. ఈ ఏడాది మొదలు పెట్టిన చిన్న ప్రయత్నం ప్రపంచానికి విస్తరించేలా చేస్తాం. మైసూర్ తరహాలో విజయవాడ ఫెస్ట్ నిర్వహిస్తాం. ఈ జిల్లాకు ఇన్‌ఛార్జ్ మంత్రిగా ఉన్న సమయంలో నాకు భాగస్వామ్యం కల్పించడం సంతోషంగా ఉందని సత్యకుమార్ అన్నారు.

# సంపాదకీయం

బుధవారం 17-09-2025

## మణిపూర్ లో మార్పు సాధ్యమేనా

మణిపూర్‌లో కుకీ, మైతీ తెగల మధ్య రెండేళ్లుగా సాగుతున్న ఘర్షణ నేపథ్యంలో భారత ప్రధాని నరేంద్ర మోదీ పర్యటించడం ప్రాధాన్యత సంతరించుకుంది. రెండు తెగల మధ్య ఘర్షణ కారణంగా అల్లర్లు చెలరేగిన తర్వాత మోదీ మణిపూర్‌లో పర్యటించడం ఇదే తొలిసారి. ఈ నేపథ్యంలో మణిపూర్‌లో తిరిగి శాంతిని నెలకొల్పేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తున్నామని మోదీ చెప్పడం ముదావహం. అల్లర్లలో అట్టుడికిన మణిపూర్‌లో రెండేళ్ల తరువాత పర్యటిస్తున్న ప్రధాని మోదీకి తమ గోడును వెళ్లబోసుకున్నారు స్థానికులు. అల్లర్ల కారణంగా సర్వం కోల్పోయామని ప్రధానికి వెల్లడించారు బాధితులు. స్కూళ్లు మూతపడడంతో విద్యకు దూరమయ్యామని చిన్నారులు ప్రధాని మోదీ ముందు కంటతడి పెట్టారు. చిన్నారుల బాధను చూసి మోదీ చలించిపోయారు.. మణిపూర్ ప్రజలు భయపడాల్సిన అవసరం లేదని , మోదీ మీకు అండగా ఉంటాడని వాళ్లను భరోసా ఇచ్చారు. శాంతి తోనే అభివృద్ధి సాధ్యమన్నారు. మణిపూర్ ప్రజలకు కేంద్రం అన్నివిధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు మోదీ.కుకీలు ఎక్కువగా ఉండే చురాచంద్‌పూర్, అలాగే మైతీలు ఎక్కువగా ఉండే ఇంఫాల్‌లో నిర్వహించిన బహిరంగ సభల్లో మాట్లాడారు. తొలుత చురాచంద్‌పూర్‌లో 7,300 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన, తర్వాత ఇంఫాల్‌లో 1,200 కోట్ల ప్రాజెక్టులను ప్రారంభించారు. ఇంఫాల్, చురాచంద్‌పూర్ సభలు పరిశీలించి చూస్తే.. మ ణిపూర్‌లో శాంతి చేకూరాలన్న మాటలు మోదీ నోట వినిపించాయి.నిత్యం ఘర్షణలతో అట్టుడుకుతున్న మణిపూర్‌ను మళ్లీ శాంతికి, అభివృద్ధికి చిహ్నంగా మార్చడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని మోదీ స్పష్టం చే శారు. రాష్ట్రంలో జరిగిన హింసాత్మక ఘటనల వల్ల నిరాశ్రయులైన వారిని ఆదుకుంటామని ప్రధాని సభా వేదికగా ప్రకటించారు. రూ. 7వేల కొత్త ఇండ్లను కట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వానికి ఆర్థిక సాయం అందిస్తున్నట్టు పే ర్కొన్నారు.అంతేకాదు కేంద్రం ఇటీవలే రూ.3 వేల కోట్ల ప్రత్యేక ప్యాకేజీకి ఆమోదం తెలిపిందని.. ఇందులో నిరాశ్రయుల కోసమే ప్రత్యేకంగా 500 కోట్లు కేటాయించామని తెలిపారు. మొత్తంగా చూసుకుంటే మణిపూర్ బాధితులను ఆదుకునేందుకు, శాంతిని నెలకొల్పేందుకు, అభివృద్ధి ప నులు సక్రమంగా జరిగేందుకు కేంద్రం అన్ని విధాలుగా రాష్ట్ర ప్రభుత్వానికి సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తుందని భరోసానివ్వడం కొత్త ఆశలను చిగురించేలా చేస్తోంది.అయితే మోదీ పర్యటనకు ముందే మణిపూర్‌లో ప్రాదేశిక సమగ్రతకు భంగం వాటిల్లకుండా శాశ్వత శాంతి, స్థిరత్వాన్ని తీసుకురావడానికి చర్చల పరిష్కారం అవసరమని కుకీ తిరుగుబాటు గ్రూపులు, కేంద్ర ప్రభుత్వం భావించాయి. సెప్టెంబర్ 4న ఢిల్లీలో జరిగిన త్రైపాక్షిక సమీక్షా సమావేశంలో మణిపూర్‌లోని కీలకమైన జా తీయ రహదారి తిరిగి తెరిచేందుకు కుకీలు అంగీకరించారు.రాష్ట్రానికి జీవనాధారామైన ఈ జాతీయ రహదారిని ప్రయాణికులు, సరుకు రవాణా కోసం తెరిచేందుకు కుకీ, జో తెగలు నిర్ణయం తీసుకున్నాయి. మ ణిపూర్‌లోని రెండు డజన్లకు పైగా ఉన్న కుకీ, జో, హ్మార్ తిరుగుబాటు గ్రూపులకు చెందిన రెండు సంయుక్త సంస్థలతో వివాదాస్పదమైన సస్పెన్షన్ ఆఫ్ ఆపరేషన్స్ (ఎస్‌ఎస్‌వో) ఒప్పందాన్ని పునరుద్ధరించడం మ ణిపూర్‌లో శాంతికి ఊతం కల్పించినట్లయిందిరెండేళ్ల క్రితం మైతీలను ఎస్టీ జాబితాలో చేర్చాలన్న రాష్ట్ర హైకోర్టు ప్రతిపాదనను కుకీలు తీవ్రంగా వ్యతిరేకించారు. ఈ క్రమంలో ఇరు వర్గాల మధ్య చెలరేగిన ఘర్షణలు హింసాత్మకంగా మారాయి. ఈ అల్లర్లలో ఇప్పటివరకు 260 మందికి పైగా మరణించగా.. 40 వేల మంది కుకీలు, 20 వేల మంది మైతీలు నిరాశ్రయులయ్యారు.ఈ ఏడాది ఫిబ్రవరి నుంచి రాష్ట్రపతి పాలనలో మగ్గుతున్న మణిపూర్‌లో రెండేళ్ల తర్వాత మోదీ పర్యటించడాన్ని విపక్షాలు తీవ్రంగా తప్పుబట్టాయి. సందేశాలు మాత్రమే గాయాలను మాన్పలేవు. వేళ్ళూనుకొని ఉన్న వైరాలు ఒక చిన్న నిప్పురవ్వతో మారణకాండకు దారితీస్తున్న తరుణంలో, వైషమ్యాలను, అపనమ్మకాలను నిర్మూలించడానికి ఒక నిరంతర సానుకూల చర్యలు అవశ్యం. మొన్నటిదాకా ఒకరినొకరు చంపుకున్న వారంతా ఇకపై ఒక్కటి కావాలన్న ఆకాంక్ష మంచిదే కానీ, అందుకు బాటలు వేయాల్సిన బాధ్యత పాలకులదే. 29 నెలల నిరంతర అగ్గికి ప్రజలే కారణమన్నట్టుగా, మార్పు వారిలోనే రావాలన్నట్టుగా వ్యాఖ్యలు చేయడం వల్ల ప్రయోజనం ఉండదు. ఇక్కడ అగ్గిరేగింది అభివృద్ధికోసం కాదు. అప్పటికే కుకీజోలకు వ్యతిరేకంగా మాజీ ముఖ్యమంత్రి బీరేన్‌సింగ్ పలు కక్షపూరితమై నిర్ణయాలు చేయడం, మితీలకు ఎస్టీ రిజర్వేషన్ ఇచ్చే ప్రతిపాదనకు రాష్ట్ర హైకోర్టు సానుకూలంగా స్పందించడం కుకీల ఆగ్రహానికి కారణం. వారు నిరసన చేపడితే, మితీలు దాడులు చేసి పరిస్థితిని ఉద్రిక్తంగా మార్చేశారు. హింస దురదృష్టకరమని ప్రధాని అనడం బాగుంది కానీ, అది దురుద్దేశపూరితమైనదని ఆయనకు తెలియకపోదు. భావితరాలకు ద్రోహం చేసింది ప్రజలు కాదు, తమవారేననీ ఆయనకు తెలుసు. నిప్పంటుకున్న క్షణం నుంచి మితీ బీరేన్ దానిని ఆర్పడానికి ప్రయత్నించకపోగా, తన చర్యలు, చేష్టలతో మరింత ఎగదోశాడనడానికి సుప్రీంకోర్టుకు చేరిన ఆడియో టేపులే నిదర్శనం. చివరకు తీవ్రవాద గ్రూపులు సైతం తమను తాము ప్రజారక్షకులుగా అభివర్ణించుకుంటూ రంగంలోకి దిగి, ఎదుటి తెగవారిని ఊచకోతకోసే పరిస్థితులు దాపురించాయి. తప్పించనంతవరకూ శాంతిసాధ్యం కాదని తెలిసికూడా ఢిల్లీపెద్దలు ఆయనను అడ్డగోలుగా సమర్థించారు, పాపంలో తామూ భాగస్వాములైనారు. సర్కారు ఇక కూలిపోకతప్పదన్న ఆఖరుక్షణంలో మాత్రమే బీరేన్‌ను తప్పించి, రాష్ట్రపతిపాలన ద్వారా రాష్ట్రం చేజారిపోకుండా చూసుకున్నారు.

# మొన్న రష్యా ఆయిల్.. ఇప్పుడు మొక్కజొన్న..

### వాణిజ్య చర్చల వేళ భారత్‌పై అమెరికా ఒత్తిడి తంత్రం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 16, ప్రపంచ దేశాలపై ప్రతీకార సుంకాలు బాంబులు విసిరిన అగ్రరాజ్యం... ఆ తర్వాత వాణిజ్య భాగస్వామ్య దేశాలతో చర్చలు జరిపి.. ఒప్పందాలు చేసుకునేలా ముందుకెళ్తోంది. కానీ, భారత్‌పై 25 శాతం అదనపు సుంకాలు, రష్యా నుంచి ఆయిల్ దిగుమతులు చేసుకుంటోందన్న సాకుతో మరో 25 శాతం అదనపు సుంకాలు విధించారు. ఈ క్రమంలో ఇరు దేశాల మధ్య వాణిజ్య ప్రతిష్ఠంభన కొనసాగుతోంది. అయితే, ఆరో విడత చర్చలు ప్రారంభం వేళ అమెరికా మరో ఒత్తిడి తంత్రానికి తెరతీసింది.అసంపూర్తిగా నిలిచిపోయిన భారత్-అమెరికా వాణిజ్య చర్చలు పునఃప్రారంభానికి ముందు అగ్రరాజ్యం తన ఒత్తిడి తంత్రాన్ని కొనసాగిస్తోంది. అమెరికాలో పండిన గుప్పెడు మొక్కజొన్నను కూడా భారత్ కొనుగోలుచేయడం లేదని అమెరికా వాణిజ్య మంత్రి హోవర్డ్ లుట్నిక్ విమర్శించారు. తమ మొక్కజొన్నను కొనుగోలు చేయకపోతే భారత్ తమ మార్కెట్ యాక్సెస్ కోల్పోతుందని ఆక్సియోస్‌కి ఇచ్చిన ఇంటర్వ్యూలో లుట్నిక్ హెచ్చరించారు. అంతేకాదు, భారత్ సుంకాలను తగ్గించకపోతే 'కష్టకాలం' ఎదురవుతుందని బెదిరింపులకు దిగారు. అయితే, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మాత్రం భారత్‌పై ఒత్తిడి తగ్గించే ప్రయత్నం చేస్తుండటం గమనార్హం.భారత్-అమెరికా సంబంధాలు వన్-వేలో ఉన్నాయని వ్యాఖ్యానించారు. 'మాకు వస్తువులు అమ్మి వాళ్లు ప్రయోజనం పొందుతున్నారు.. మా ఆర్థిక వ్యవస్థను వాళ్లు (భారత్) స్తంభింపజేస్తున్నారు.. వారు మా మార్కెట్‌లోకి ప్రవేశించి, విస్తృతంగా ప్రయోజనం పొందడానికి మేము ద్వారాలు తెరిచినప్పుడు వారు మాకు అమ్ముతారు' అని పేర్కొన్నారు.'140 కోట్ల మంది ప్రజలు ఉన్నారని చెప్పుకునే భారత్.. అమెరికాలో పండిన గంపెడు మొక్కజొన్న గింజలను ఎందుకు కొనడం లేదు? వాళ్లు మనకు అన్నీ అమ్మేస్తారు, మన మొక్కజొన్న కొనరని మనం అనుకోవడం తప్పా? వాళ్ల ప్రతిదానిపైనా సుంకాలు విధిస్తారు' అని విమర్శించారు. 'సుంకాలను తగ్గించాలని . మీ సుంకాలను తగ్గించండి, మేము మీతో ఎలా ప్రవర్తిస్తామో అలాగే మాతో కూడా వ్యవహరించండి.. అని భారత్‌ను అధ్యక్షుడు ట్రంప్ కోరుతున్నారు' ట్రంప్ యంత్రాంగం ఏళ్లుగా తప్పులను సరిదిద్దుకుంది... కాబట్టి మేము దీన్ని పరిష్కరించే వరకు వేరే విధంగా సుంకాన్ని కోరుకుంటున్నాం' అని ఆయన అన్నారు. 'అది అధ్యక్షుడి నమూనా, మీరు దానిని అంగీకరించాలి లేదా ప్రపంచంలోని గొప్ప వినియోగదారుడితో వ్యాపారం చేయడం మీకు కష్టమవుతుంది' అని పేర్కొన్నారు.అయితే, కొద్ది నెలలుగా భారత్-అమెరికాలు వాణిజ్య ఒప్పందం కుదుర్చుకునే దశలో ఉన్నాయని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చెబుతూనే.. రష్యా నుంచి ఆయిల్ కొనుగోలు చేస్తుందనే సాకుతో 50 శాతం సుంకాలను విధించారు. దీంతో కొన్ని దశాబ్దాలుగా ఇరు దేశాల మధ్య కొనసాగుతోన్న బలమైన సంబంధాలు ప్రశ్నార్థకంగా మారాయి. భారత్‌పై తొలుత 25 శాతం సుంకాలు విధించిన ట్రంప్.. తర్వాత రష్యా ఆయిల్ పేరు చెప్పి మరో 25 శాతం కలిపి 50 శాతానికి పెంచారు. బ్రెజిల్ తర్వాత అత్యధికంగా భారత్‌పైనే టారీఫ్‌లు విధించింది.రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తూ.. ఉక్రెయిన్‌తో యుద్ధానికి మాస్కోకు నిధులు సమకూరుస్తోందని డొనాల్డ్ ట్రంప్, అతడి యంత్రాంగం ఆరోపిస్తోంది. అయితే, ఈ ఆరోపణలను భారత్ ఖండించింది. ట్రంప్ సుంకాలు అన్యాయమైనవి, అనవసరమైనవి, అనూహ్యమైనవిగా అభివర్ణించింది. రష్యా క్రూడ్ ఆయిల్ కొనుగోళ్లను సమర్థించుకున్న భారత్, తన ఇంధన కొనుగోలు జాతీయ ప్రయోజనాలు, మార్కెట్ పరిస్థితుల ఆధారంగా నడుస్తుందని పునరుద్ఘాటిస్తోంది.చైనాతో వాణిజ్య ఉద్రిక్తతల నేపథ్యంలో ఈ ఏడాది అమెరికా రైతాంగం ఇబ్బందులు ఎదుర్కొకోకతప్పదని అమెరికన్ అగ్రికల్చరల్ సంస్థలు హెచ్చరించినట్టు బీబీసీ నివేదించింది. ఈ ఏడాది ఏప్రిల్ నుంచి అమెరికా, చైనాల మధ్య వాణిజ్య యుద్ధం కొనసాగుతోంది. దీంతో చైనా నుంచి అమెరికా పంట ఉత్పత్తుల కొనుగోళ్లు దారుణంగా పడిపోయాయి. తత్ఫలితంగా అమెరికా రైతులు, చిన్న వ్యాపారాలు దివాళా తీశాయి. బ్లూమ్‌బర్గ్ జూలైలో సేకరించిన డేటా ప్రకారం, ఈ సంఖ్య ఐదేళ్ల గరిష్టానికి చేరుకుంది.వాణిజ్య చర్చలు కొనసాగుతున్నప్పటికీ టెక్నాలజీ యాక్సెస్, సుంకాలు, అరుదైన ఖనిజాల ఎగుమతుల వంటి అంశాల్లో అనే సవాళ్లు ఎదురవుతున్నాయి. ఈ వాణిజ్య చర్చలను ముందుకు తీసుకెళ్తున్న తరుణంలో అమెరికా రైతులకు ట్రంప్ యంత్రాంగం భారత్‌ను కొత్త మార్కెట్‌గా సృష్టించే ప్రయత్నం చేస్తోందని కనిపిస్తోంది.

# టారిఫ్ లతో అమెరికాకు కష్టాలు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 16, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, భారత ప్రధాని నరేంద్ర మోదీ మధ్య సంబంధాలు గత కొన్ని నెలలుగా ఒక ఆసక్తికరమైన మలుపు తిరిగాయి. టారిఫ్‌ల బెదిరింపులు, వాణిజ్య చర్చలు, ఇండో?పసిఫిక్ భద్రతా విషయాలు మధ్య, ఈ రెండు దేశాల మధ్య సహకారం ఒక్కసారిగా ఒత్తిడికి గురైనప్పుడు, మరోవైపు క్వాడ్ వంటి వేదికల్లో పునరుద్ధరణ చెందుతున్నట్లు కనిపిస్తోంది.ట్రంప్ వాణిజ్య విధానాలు భారత్‌పై గట్టిగా పడిపోయాయి. రష్యన్ ఆయిల్ దిగుమతులను ఆపమని డిమాండ్ చేస్తూ, ఆగస్టు 2025లో భారత్ నుంచి అమెరికాకు వచ్చే చాలా దిగుమతులపై 50% టారిఫ్‌లు విధించారు. ఇది భారత వ్యాపారానికి బిలియన్ల డాలర్ల నష్టాన్ని కలిగించే అవకాశం ఉంది. ఆర్థిక విశ్లేషకుల ప్రకారం భారత జీడీపీ 0.8?1% తగ్గుతుందని అంచనా. కానీ, ఈ టారిఫ్‌లు అమెరికాకు కూడా వెనుకబాటు పడిపోయాయి. భారత్ నుంచి వచ్చే చౌక దిగుమతులు (ఉదా., టెక్నాలజీ, ఔషధాలు) అమెరికన్ ఆర్థిక వ్యవస్థకు ముఖ్యమైనవి. ఈ డ్యూటీలు అమెరికన్ వినియోగదారులు, చిన్న వ్యాపారాలకు ధరలు పెంచుతాయి. ట్రంప్ స్వయంగా గుర్తించినట్లు, భారత్‌తో వాణిజ్య ఒప్పందం చేసుకోవడం తప్పనిసరి, ఎందుకంటే టారిఫ్‌లు దీర్ఘకాలంలో అమెరికాకు లాభం కాకుండా, చైనా, ఇతర దేశాలకు అవకాశాలు కల్పిస్తాయి. ఇటీవలి చర్చల్లో, రెండు దేశాలు 'అసలు దూరం లేదు' అని అమెరికా అధికారులు చెప్పారు. ట్రంప్ మోదీతో ఫోన్ కాల్ చేసి, వాణిజ్య అడ్డంకులను తొలగించడానికి ప్రయత్నిస్తున్నారు. ఇది ట్రంప్ మొదటి విధానం ఓటమి కావడానికి ఒక సూచన.మోదీ స్పందన పట్టుదలతో కూడినది. బ్రిక్స్ సదస్సులో(ఆన్‌లైన్ మీటింగ్‌లో) మోదీ హాజరు కాకపోవడం ట్రంప్‌కు ఒక సిగ్నల్‌గా పనిచేసింది, ఎందుకంటే ట్రంప్ బ్రిక్స్‌పై కోపంగా ఉన్నారు. ఇది భారత్‌ను రష్యా, చైనాతో మరింత దగ్గరపడకుండా చూపించింది, అదే సమయంలో అమెరికాతో సంబంధాలను కాపాడుతూ. మోదీ ట్రంప్‌ను బెదిరింపులకు బదులు, బహుళ దేశాలతో (చైనా, రష్యా, బ్రెజిల్) మాట్లాడి, టారిఫ్‌లకు ప్రతిస్పందనగా వైవిధ్యమైన వాణిజ్య మార్గాలు వెతికారు. ఈ వ్యూహం పనిచేసింది. ట్రంప్ మొదట భారత్‌ను 'టారిఫ్ కింగ్'గా విమర్శించారు, కానీ ఇప్పుడు మోదీని 'మంచి స్నేహితుడు'గా పిలుస్తున్నారు. భారత్ రష్యన్ ఆయిల్ దిగుమతులను కొంచెం తగ్గించినప్పటికీ, పూర్తిగా ఆపలేదు. ఇక మోదీ చాణక్య నీతి ? ఒత్తిడిని ఉపయోగించుకుని స్వేచ్ఛను కాపాడటం ఇక్కడ స్పష్టంగా కనిపిస్తుంది. ఫలితంగా, ట్రంప్ భారత్‌ను కోల్పోవద్దని గుర్తించారు, ఎందుకంటే భారత్ లేకుండా ఇండో?పసిఫిక్ వ్యూహం బలహీనమవుతుంది.క్వాడ్ (భారత్, అమెరికా, జపాన్, ఆస్ట్రేలియా) ఇండో?పసిఫిక్ భద్రతకు కీలకం. 2025 చివరిలో భారత్‌లో జరిగే సమావేశానికి మొదట ట్రంప్ రాకపోవచ్చని అంచనా వచ్చింది, టారిఫ్ టెన్షన్ల కారణంగా. కానీ, ఇటీవలి అభివృద్ధి ఆశావాదాన్ని ఇస్తోంది. అమెరికా అధికారులు ట్రంప్ వస్తారని నిర్ధారించారు, మోదీతో ఫోన్ కాల్ జరిగే అవకాశం ఉంది. ఇక్కడ ముఖ్యమైనది సెనేట్ కన్ఫర్మేషన్ హియరింగ్‌లో అమెరికా రాయబారి అభ్యర్థి సెర్జియో గోర్ వ్యాఖ్యలు. ఆయన చెప్పినట్లు, 'క్వాడ్ చాలా ముఖ్యం, ట్రంప్ దీనికి పూర్తి కమిట్‌మెంట్ చూపిస్తారు.' ఇది ట్రంప్ స్వర మార్పును సూచిస్తుంది. మొదట భారత్‌ను ఉపేక్షించాలని భావించారు, కానీ ఇప్పుడు చైనాను అదుపు చేయడానికి భారత్ అవసరమని గుర్తించారు. వియత్నాం లేదా కొరియా వంటి దేశాలు చైనా ఆధిపత్యాన్ని సవాలు చేయలేవు, కానీ భారత్ ఉన్న క్వాడ్ బలమైనది. టారిఫ్‌లు భారత్‌ను బెదరపరచలేదు, కానీ అమెరికా భారత్‌ను కోల్పోతే చైనాకు లాభం.మొత్తంగా, ఈ సంఘటనలు అమెరికా?భారత సంబంధాల్లో మార్పును చూపిస్తాయి. ట్రంప్ మొదట బెదిరింపులతో ముందుకు వెళ్లారు, కానీ భారత్ దౌత్యం ? మోదీ యొక్క పట్టుదల మరియు వ్యూహం ? దాన్ని తిప్పికొట్టింది. టారిఫ్‌లు భారత్‌కు నష్టం కలిగించినప్పటికీ, అవి అమెరికాకు ఎక్కువ హాని చేశాయి.

# నేడు తెలంగాణ విమోచన దినోత్సవం

### -నిజాం నవాబు తోకముడిచి భారత ప్రభుత్వానికి లొంగిపోయిన రోజు-తెలంగాణ ప్రజలకు తెలంగాణ విమోచన దినోత్సవ శుభాకాంక్షలు

అది పరాయి పాలన నుంచి విముక్తి పొందిన దినం సొంతగడ్డపైనే పరాయివారిగా బతుకులీడుస్తున్న ప్రజలు జరిపిన యుద్ధం భూస్వాముల దౌర్జన్యాలు, నిజాం రాజరిక దుర్మార్గ వ్యవస్థ, రజాకర్ల అమానుషాలు తెలంగాణను అణువణువునా పట్టిపీడించిన అన్ని దుర్మార్గాల నుంచి హైదరాబాద్ సంస్థానం విముక్తి పొందడానికి జరిగిన మహా సంగ్రామమది భారతదేశంలో హైదరాబాద్ సంస్థాన విలీనం చరిత్రాత్మకమైన ఉదంతం నిజాం నవాబు తోకముడిచి భారత్‌కు లొంగిపోయిన సందర్భం అసలు సెప్టెంబర్ 17న ఏం జరిగింది? హైదరాబాద్ సంస్థానం భారత్‌లో ఎలా విలీనమైంది? ఓసారి గుర్తు చేసుకుందాం.నిజాం కబంధ హస్తాల నుండి హైదరబాదు సంస్థానం విముక్తిపొందిన రోజును తెలంగాణ విమోచన లేదా విలీన దినం గా పాటిస్తారు.1947 ఆగస్టు 15న బ్రిటిష్ వారి పాలన అంతమై భారతదేశమంతటా స్వాతంత్ర్య సంబరాలు జరుపుకున్నారు.. కానీ దేశం నడి బొడ్డున ఉన్న హైదరాబాద్ సంస్థాన ప్రజలకు ఆ అదృష్టం లేకుండా పోయింది. అప్పటి వరకూ బ్రిటిష్ వారికి సామంతుడిగా ఉన్న హైదరాబాద్ నవాబు మీర్ ఉస్మాన్ అలీఖాన్ తాను కూడా స్వతంత్రుడిని అయ్యానని ప్రకటించుకున్నాడు. హైదరాబాద్ అటు ఇండియాలో, ఇటు పాకిస్తాన్లో కలవదని స్వతంత్రంగా ఉంటుందని ప్రకటించాడు. కానీ సంస్థానంలోని ప్రజలు తాము భారతదేశంలో కలవాలని కోరుకున్నారు. ఆనాటి హైదరాబాద్ సంస్థానంలోని తెలంగాణ, మరాఠ్వాడా, కర్ణాటక ప్రాంతాల్లో ఇంకా ఫ్యూడల్ పాలన కొనసాగుతోంది. ఒకవైపు దేశ్ముఖ్, జాగీర్దార్, దొరల వెట్టి చాకిరిలో గ్రామీణ ప్రజానీకం మగ్గిపోతుంటే, మరోవైపు నిజాం అండతో రజాకార్లు చెలరేగిపోయారు.. ప్రజల మాన, ప్రాణాలకు రక్షణ లేకుండా పోయింది. గ్రామాలపై పడి ప్రజలను దోచుకొని, హత్యాకాండను కొనసాగించారు. నిజాం ప్రోద్భలంతో రజాకార్ల నాయకుడు కాశీం రజ్వీ ఢిల్లీ ఎర్రకోటపై అసఫ్ జాహీ పతాకాన్ని గురేస్తానని విర్ర వీగాడు.. ఇలాంటి పరిస్థితిలో నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా స్టేట్ కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీ, ఆర్యసమాజ్ తమ తమ మార్గాల్లో పోరాటాన్ని చేపట్టాయి. ఈ సంస్థలన్నింటినీ నిషేధించాడు ఉస్మాన్ అలీఖాన్. భారత దేశ నడిబొడ్డున క్యాన్సర్ కంతిలా మారిన హైదరాబాద్ సంస్థానంపై చర్య తీసుకోక తప్పదని నాటి హోం మంత్రి, సర్దార్ వల్లభాయి పటేల్ నిర్ణయించుకున్నారు.. పరిస్థితిని ముందే ఊహించిన నిజాం నవాబు పాకిస్తాన్ సాయం కోసం వర్తమానం పంపడంతో పాటు, ఐక్యరాజ్య సమితిని ఆశ్రయించాడు.. ఈ పరిణామాల నేపథ్యంలో 1948 సెప్టెంబర్ 13న భారత సైన్యం ఆపరేషన్ పోలో పేరిట హైదరాబాద్ సంస్థానాన్ని ముట్టడించింది. దీనికి పోలీస్ యాక్షన్ అనే పేరు పెట్టారు. ఆ తర్వాత సెప్టెంబర్ 17న నిజాం నవాబు లొంగుబాటు ప్రకటన చేశారు. ఈ విధంగా హైదరాబాద్ వాసులకు స్వాతంత్ర్యం వచ్చింది. హైదరాబాదు రాష్ట్రం ఏర్పడింది. అందుకే సెప్టెంబర్ 17ను తెలంగాణ విమోచన దినోత్సవంగా పాటిస్తారు.



## భారత్ నుంచి డీజిల్ దిగుమతులపై ఉక్రెయిన్ ఆంక్షలు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 16 భారతదేశం నుంచి చేసుకుంటున్న డీజిల్ దిగుమతులపై ఆంక్షలు విధించాలని ఉక్రెయిన్ నిర్ణయించింది, అక్టోబర్ 1 నుంచి ఇది అమలులోకి రానుంది. రష్యా నుంచి ముడి చమురుపై ఆధారపడటంపై ఆందోళనలు చెలరేగాయి. ఉక్రేనియా ఎనర్జీ కన్సల్టెన్సీ ఎన్‌కోర్ ప్రకారం.. ఉక్రేనియా భద్రతా సంస్థలు భారతదేశం నుంచి వచ్చే ప్రతి డీజిల్ దిగుమతిని రష్యా మూలమైన భాగాలను గుర్తించడానికి ప్రయోగశాల పరీక్షలు చేపట్టాలని ఆదేశించాయని కన్సల్టెన్సీ పేర్కొంది., శక్తి కన్సల్టెన్సీ ం-95 గతంలో ఈ వేసవిలో ఒక ప్రధాన ఉక్రేనియా చమురు శుద్ధి కర్మాగారం మూసివేయడంతో ఇంధన వ్యాపారులు విదేశీ సరఫరాదారులపై ఆధారపడవలసి వచ్చిందని పేర్కొంది. రష్యా ముడి చమురును గణనీయమైన పరిమాణంలో శుద్ధి చేసే దేశాల్లో భారతదేశం ఒకటి. ం-95 ప్రకారం, ఉక్రెయిన్ రక్షణ మంత్రిత్వ శాఖ కూడా ఒకానొక సమయంలో భారత్ నుంచి దిగుమతి చేసుకునే డీజిల్‌ను సేకరించింది. ఎందుకంటే ఇది సోవియట్ అనంతర సాంకేతిక ప్రమాణాలకు అనుగుణంగా ఉన్నట్లు గుర్తించారు.ఎన్‌కోర్ గణాంకాల ప్రకారం, ఒక్క ఆగస్టులోనే ఉక్రెయిన్ దేశం భారత్ నుండి 119,000 టన్నుల డీజిల్‌ను దిగుమతి చేసుకుంది. ఆ నెలలో మొత్తం డీజిల్ దిగుమతుల్లో ఇది 18 శాతం వాటా అని రాయిటర్స్ నివేదించింది. 2022లో రష్యా పూర్తిస్థాయి దాడిని ప్రారంభించే ముందు, పరిమిత దేశీయ ఉత్పత్తిని భర్తీ చేయడానికి ఉక్రెయిన్ బెలారస్, రష్యా నుంచి ముడి చమురు, ఇంధన దిగుమతులపై ఎక్కువగా ఆధారపడింది. అయితే, యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి ఉక్రెయిన్ ప్రధానంగా పశ్చిమ ఐరోపాలోని దేశాలపై ఆధార పడుతోంది. ం-95 ప్రకారం, 2025 మొదటి అర్ధభాగంలో ఉక్రెయిన్‌లోకి మొత్తం డీజిల్ దిగుమతులు 13 శాతం తగ్గి, 2.74 మిలియన్ మెట్రిక్ టన్నులకు చేరుకున్నాయి. ఉక్రేనియా చమురు శుద్ధి కర్మాగారాలు, నిల్వ సౌకర్యాలను లక్ష్యంగా చేసుకుని రష్యన్ డ్రోన్ దాడులు, క్షిపణి దాడులు కొనసాగుతున్న క్రమంలో ఈ ఆంక్షలు వచ్చాయి.ఉక్రేనియా డ్రోన్లు రష్యా వాయువ్య ప్రాంతంలోని కిరిషి చమురు శుద్ధి కర్మాగారంపై ఆదివారం నాడు దాడి చేశాయి. ఇది దేశంలోనే అతి రిఫైనరీ. డ్రోన్ దాడులతో మంటలు చెలరేగాయని ఫ్రాన్స్ 24 నివేదించింది. సుర్గుట్నెఫ్టెగాజ్ లోని కిరిషినెఫ్టోర్గ్సిన్తేజ్ రిఫైనరీ రష్యాలోని అతిపెద్ద రెండు రిఫైనరీలలో ఒకటి. ఉక్రేనియా డ్రోన్లు దాన్ని లక్ష్యంగా చేసుకున్నాయని రష్యన్ అధికారులు కూడా ధృవీకరించారు. ముడిచమురు శుద్ధి కర్మాగారంపై దాడి చేసినట్లు ఉక్రెయిన్ డ్రోన్ కమాండ్ పేర్కొంది. విజయవంతమైన దాడిని నిర్వహించామని స్పష్టం చేసింది.

## జగదేవ్ పూర్ మండలంలో జిల్లా కలెక్టర్ కె. హైమావతి పర్యటనలు

సిద్దిపేట ,జగదేవ్ పూర్ మండలం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. అటెండెన్స్ రిజిస్టర్ వెరిఫై చేశారు. ఓ పి రిజిస్టర్ వెరిఫై చేస్తూ ఉదయం 11.15 వరకు 2 మాత్రమే ఓ పి చూశారని మెడికల్ ఆఫీసర్ సత్య ప్రకాష్ నీ అడగ్గా మెడిసిన్ స్టోర్ లో మందుల పంపిణీకి వెళ్లివచ్చానని కలెక్టర్ కి తెలిపారు. ఒళ్ళు నొప్పులు, మాములు జ్వరం తో ఆసుపత్రికి వచ్చిన వృద్ధురాలితో మాట్లాడుతూ. ప్రభుత్వ ఆసుపత్రిలోనే వైద్యం చేయించుకోవాలని డాక్టర్ లు చెప్పిన విషయాలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఓ పి కౌంట్, ఫార్మా కౌంట్, మెడికల్ ఆఫీసర్ కౌంట్ తప్పనిసరిగా మ్యాచ్ కావాలని మెడికల్ ఆఫీసర్ ను ఆదేశించారు. అనంతరం బీపీ మరియు షుగర్ పరీక్షలు చేయగా రెండు కూడా సాధారణంగా ఉందని డాక్టర్ కలెక్టర్ కి తెలిపారు. ఆసుపత్రి లోపల మెయింటైన్ మరియు శుభ్రంగా ఉందని సిబ్బందిని అభినందించారు. ఆసుపత్రి పరిసరాలను శుభ్రం చేయించాలని ఏంపిడిఓ ను ఆదేశించారు. మండలంలో తహసిల్దార్ కార్యాలయం జిల్లా కలెక్టర్ భూ భారతి పెండింగ్ అప్లికేషన్ ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. భూ హక్కుల పరిరక్షణ కోసం ప్రభుత్వం ప్రవేశ పెట్టిన భూ భారతి చట్టంఅమలులో ప్రజలనుంచిభూసమస్యల పై వచ్చిన దరఖాస్తులను భూ భారతి చట్టం నిబంధనల ప్రకారం క్షుణ్ణంగా పరిశీలించి యుద్ధప్రాతిపదికన పరిష్కరించాలని తహసీల్దార్ ను తెలిపారు.

విజయ సారథి

బుధవారం 17-09-2025

# అమ్మకానికి మెట్రో..

## భవిష్యత్తుపై తీవ్ర ఆందోళనలు



హైదరాబాద్, సెప్టెంబర్ 16, హైదరాబాద్ లో మెట్రో రైలు ప్రాజెక్టు నుంచి తన వాటాను విక్రయించేందుకు ఎల్ అండ్ టి సంస్థ సిద్ధమని ప్రకటించడం ఇప్పుడు మరోసారి చర్చనీయాంశమైంది. హైదరాబాద్ మెట్రో రైలు ప్రాజెక్టులో తన వాటాను 90 శాతం కంటే ఎక్కువ విక్రయించేందుకు సిద్ధంగా ఉన్నట్లు తె?పింది. హైదరాబాద్ మెట్రో రైలు గత కొన్ని సంవత్సరాలుగా ఆర్థికంగా తీవ్ర నష్టాలను తెచ్చిపెడుతుందని ఎల్ అండ్ టి సంస్థ చెబుతుంది. ఆపరేషన్ నష్టాలు కొన్ని సంవత్సరాలుగా పేరుకుపోవడంతో మెట్రో రైలు నిర్వహణ కష్ట సాధ్యంగా మారిందని ఎల్ అండ్ టి సంస్థ తెలిపింది. హైదరాబాద్ లో మళ్లీ ఫ్లాష్ ఫ్లడ్స్ గత నెలలోనే లేఖను పంపినా... ఆగస్టు నెలలోనే హౌసింగ్ అండ్ అర్బన్ డెవలెప్ మెంట్ శాఖకు లేఖను పంపామని, అయితే తెలంగాణ ప్రభుత్వం నుంచి తమకు ఆశించిన స్థాయిలో ఆర్థిక సాయం అందడం లేదని తెలిపింది. దీంతో తమ సంస్థ మెట్రో రైలు వల్ల మరింత నష్టాలను ఎదుర్కొనే ఛాన్స్ ఉందని, అది భరించలేక తమ వాటాను అమ్మకానికి పెట్టేందుకు ముందుకు వచ్చామని సంస్థ ప్రకటించింది. హైదరాబాద్ లో మెట్రో రైలు బాగా క్లిక్ అయింది. ఆక్యుపెన్సీ రేటు కూడా బాగానే ఉంది. అయితే నిర్వహణ కష్టాలు మాత్రం తడిసి మోపెడవుతున్నాయి. గతంలోనే ఎల్ అండ్ టి సంస్థ మెట్రో రైలును విక్రయించేందుకు సిద్ధమయింది. కొంతకాలంగా మెట్రో రైలుకు ఆశించిన స్థాయిలో ఆదాయం రావడం లేదని, దీనికి తోడు పేరుకుపోయిన బకాయిలతో సంస్థ తీవ్ర ఆర్థిక సంక్షోభంలో చిక్కుకుందని లేఖలో పేర్కొన్నారు. టికెట్ల ద్వారా వచ్చే ఆదాయం నిర్వహణ ఖర్చులకు కూడా సరిపోవడం లేదని, ఈ పరిస్థితుల్లో మెట్రోను నడపడం తమకు భారంగా మారిందని ఎల్ అండ్ టీ అధికారులు ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే, మెట్రో నిర్వహణను పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వానికి అప్పగించాలనే నిర్ణయానికి వచ్చినట్లు వారు తెలిపారు. ఒకవేళ మెట్రో నిర్వహణ కోసం స్పెషల్ పర్పస్ వెహికిల్‌ను ఏర్పాటు చేసి అప్పగించాలని సూచించినా సిద్ధంగా ఉన్నట్లు తెలిపింది. ఆర్థికంగా భారంగా పరిణమించిన మెట్రో రైలు నిర్వహణ తమ వల్ల కాదంటూ చేతులెత్తేసింది. నిర్వహణ ఖర్చులు... ఫేజ్ -1 తో పాటు దాని ఆపరేషన్ మెయిన్ టెయినెన్స్, ఫేజ్ ఎఎ ం, ఫేజ్ ఎఎ ఃని కూడా తీసుకోవాలని ప్రతిపాదిస్తున్నట్లు ఎల్ అండి టి సంస్థ ప్రకటించింది. ప్రాజెక్టుల ఆలస్యం కావడంతో పాటు భూమి స్వాధీనం, అనేక విస్తరణ దశల్లో మార్పులు, యుటిలిటీ షిఫ్టింగ్ వంటి కారణాలతో తమ సంస్థను మరింత ఆర్థికంగా కుంగదీస్తుందని తెలిపింది. గత ఏడాది ఆపరేషన్ ద్వారా వచ్చిన ఆదాయం 1.108 కోట్లు అయిదే, 2023.-2024లో అది 1,399 కోట్లుగా ఉందని చెప్పింది. గత ఏడాదితో పోలిస్తే 21 శాతం తగ్గుదల కనిపించిందన్నారు. గత ఆర్థిక సంవత్సరం 555 కోట్లు నష్టం వస్తే, ఈ ఆర్థిక సంవత్సరం 625 కోట్లు నష్టం వాటిల్లినట్లు పేర్కొంది. 2010లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో మెట్రో రైలు ప్రారంభం కాగా రాష్ట్ర ప్రభుత్వం తగిన సమయంలో ఆర్థిక సాయం చేయకపోవంతో నష్టాలు మరింత పెరిగాయని తెలిపింది. ప్రతిపాదిత రెండో దశ ప్రాజెక్ట్‌లో తలెత్తే నిర్వహణపరమైన సవాళ్లను దీనికి ప్రధాన కారణమని ఒడు సంస్థ పేర్కొంది. ఈ సంస్థ దాదాపు రూ.19,000 కోట్ల పెట్టుబడితో 72 కి.మీ. మెట్రో రైల్ నెట్‌వర్క్ మొదటి దశ అభివృద్ధి చేసింది. ఇది 35 సంవత్సరాల రాయితీ ఒప్పందం కింద 2017లో కార్యకలాపాలను ప్రారంభించింది. ప్రారంభం నుంచే హైదరాబాద్ మెట్రో నష్టాల్లో నడుస్తోంది. ఎల్‌డటి సంస్థ అంచనాల ప్రకారం, ఇప్పటివరకు ప్రాజెక్ట్‌కు దాదాపు రూ.6,000 కోట్ల నష్టాలు పోగయ్యాయి. కోవిడ్-19 మహమ్మారి సమయంలో మెట్రో సేవలు నిలిచిపోవడంతో నష్టాలు మరింత పెరిగాయి. సంస్థకు దాదాపు రూ.13,000 కోట్ల అప్పులు ఉన్నాయని, వాటిపై అధిక వడ్డీ రేట్లు భరించడం కష్టమవుతోందని ఎల్‌డటి తెలిపింది. టికెట్ల ద్వారా వచ్చే ఆదాయం, మాల్స్, ప్రకటనల ద్వారా వచ్చే ఆదాయం నిర్వహణ ఖర్చులకు మాత్రమే సరిపోతోందని, అప్పులు, వడ్డీలు చెల్లించడానికి సరిపోవడం లేదని వివరించింది. గత ఐదేళ్లుగా తెలంగాణ ప్రభుత్వాన్ని ఆర్థిక సహాయం కోరినా, తగిన మద్దతు లభించలేదని ఎల్‌డటి ఆరోపించింది. హైదరాబాద్ మెట్రో ప్రాజెక్ట్‌కు మరో అతిపెద్ద సమస్యగా స్టేజ్ 2 ప్రాజెక్ట్ విస్తరణ ఎల్‌డటి ప్రస్తావించింది. రెండో దశ ప్రాజెక్టును ప్రభుత్వం వేరే సంస్థ ద్వారా నిర్మించాలనుకుంటోందని, మొదటి, రెండో దశల మధ్య ప్రయాణీకుల రాకపోకలు, టికెట్ల ధరలు, నిర్వహణ విషయంలో సవాళ్లు తలెత్తుతాయని ఎల్‌డటి హెచ్చరించింది. రెండు వేర్వేరు సంస్థలు ఒకే నెట్‌వర్క్‌పై పనిచేయడం వల్ల ప్రయాణీకులకు ఇబ్బందులు ఎదురవుతాయని, ఇది తమకు ఆర్థికంగా, నిర్వహణపరంగా పెద్ద నష్టాలను తెచ్చిపెడుతుందని తెలిపింది. ఈ క్రమంలో హైదరాబాద్ మెట్రో ప్రాజెక్టులోని 90 శాతానికి పైగా వాటాను కేంద్ర లేదా రాష్ట్ర ప్రభుత్వాలకు విక్రయించడానికి తాము సిద్ధంగా ఉన్నామని ఎల్‌డటి పేర్కొంది. తద్వారా ప్రాజెక్టు మొత్తం బాధ్యతలను ప్రభుత్వమే తీసుకోవచ్చని సూచించింది. ఎల్‌డటి ఈ నిర్ణయం తీసుకోవడం హైదరాబాద్ మెట్రో భవిష్యత్తుపై తీవ్ర ఆందోళనలను రేకెత్తిస్తోంది. ప్రభుత్వం ఈ సమస్యను ఎలా పరిష్కరిస్తుందో వేచి చూడాలి. ఈ పరిణామం ప్రాజెక్టు భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపవచ్చని నిపుణులు భావిస్తున్నారు

# గ్యాప్ తగ్గిందా... పెరిగిందా...

కరీంనగర్, సెప్టెంబర్ 16, ఒకప్పుడు రాజకీయాలలో విమర్శలు విధానపరంగా ఉండేవి. కాలం మారుతున్న కొద్ది విమర్శలు వ్యక్తిగత జీవితాలలోకి ప్రవేశించాయి. ముఖ్యంగా తెలంగాణలో గడిచిన 10 సంవత్సరాలుగా రాజకీయాలు వ్యక్తిగత జీవితాలను టార్గెట్ చేసే విధంగా మారిపోయాయి. వ్యక్తిగత విమర్శలు చేసుకోవడంలో నాయకులు పోటీపడ్డారు. దానికి తోడు బజారు భాష ఉపయోగించడంతో మరింత చులకన అయిపోయారు. వాస్తవానికి ఇటువంటి పరిణామాలే రాజకీయాలపై మరింత దారుణమైన అభిప్రాయాన్ని ప్రజలకు కలిగేలా చేశాయి. తెలంగాణలో అధికారంలో ఉన్నప్పుడు బండి సంజయ్ మీద భారత రాష్ట్ర సమితి ఎన్నో కేసులు పెట్టింది. భారత రాష్ట్ర సమితి నాయకులు అడ్డగోలుగా విమర్శలు చేశారు. వ్యక్తిగతంగా కూడా టార్గెట్ చేశారు. అప్పట్లో బండి సంజయ్ పార్లమెంట్ సభ్యుడిగా ఉన్నారు. ఆ విషయాన్ని కూడా మర్చిపోయి తెలంగాణ పోలీసులు ఆయనను అనేక సందర్భాల్లో అరెస్ట్ చేసి తీవ్ర ఇబ్బందులకు గురి చేశారు. బండి సంజయ్ మీద కేసీఆర్ నుంచి మొదలు పెడితే కేటీఆర్ వరకు అడ్డగోలుగా మాట్లాడారు. కెసిఆర్ అయితే తల ఆరు వక్కలు అవుతుందంటూ హెచ్చరించారు. కేటీఆర్ తంబాకు నములుతాడని బండి సంజయ్ ని ఉద్దేశించి విమర్శించారు. అంతేకాదు సన్నాసిని పార్లమెంట్ సభ్యుడిగా కరీంనగర్ ప్రజలు ఎన్నుకున్నారని దెప్పి పొడిచారు. ఇటీవల కామారెడ్డి, సిరిసిల్ల ప్రాంతాల్లో భారీగా వర్షాలు కురిసిన నేపథ్యంలో కేటీఆర్, బండి సంజయ్ పరస్పరం ఎదురుపడ్డారు. ఇద్దరు ఒకరికి ఒకరు పరస్పరం నమస్కారం పెట్టుకున్నారు. కుశల ప్రశ్నలు వేసుకున్నారు. దీంతో వీరిద్దరి మధ్య వైరం తగ్గిపోయిందని అనుకుంటే.. కేటీఆర్ బండి సంజయ్ పై పది కోట్లకు పరువు నష్టం దావా వేశారు. ఫోన్ టాపింగ్ కేసులో తనను అనవసరంగా విమర్శిస్తున్నారని అందులో కేటీఆర్ పేర్కొన్నారు. కేటీఆర్ నుంచి లీగల్ నోటీసులు అందుకున్న తర్వాత బండి సంజయ్ స్పందించారు. తను లవంగాలు తింటే కూడా తంబాకు తింటున్నారు అన్నట్టుగా విమర్శించారని.. అడ్డగోలుగా మాట్లాడారని.. అసలు వ్యక్తిగత జీవితాన్ని కూడా టార్గెట్ చేసి విమర్శించారని.. అలాంటి వాటికి తాను ఎన్ని లీగల్ నోటీసులు పంపించాలని బండి సంజయ్ ప్రశ్నించారు. ఇటువంటి లీగల్ నోటీసులకు తాను భయపడబోనని.. గులాబీ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు తనమీద ఎన్నో కేసులు పెట్టిందని.. ఆ కేసులకు తాను ఎన్నడూ భయపడలేదని బండి సంజయ్ పేర్కొన్నారు. అంతేకాదు తాను రాజకీయాల్లోకి స్వతహాగా వచ్చానని.. స్వతహాగానే ఎదిగానని సంజయ్ వెల్లడించారు. కేటీఆర్ మాదిరిగా తండ్రి పేరు చెప్పుకొని తాను రాజకీయాల్లోకి రాలేదని సంజయ్ క్లారిటీ ఇచ్చారు.

## భారతదేశంలో సామాజిక వివక్షతను, బ్రాహ్మణుల ఆధిపత్యానికి వ్యతిరేకంగా తన జీవితకాలం మొత్తం పోరాటం చేసిన మహనీయుడు మన పెరియార్ రామస్వామి

## -నేడు ఆయన 147వ జయంతి

( పెండ్యాల రామ్ కుమార్, మంథని )

భారతీయ సమాజంలో కుల వ్యవస్థ నరనరాల్లో జీర్ణించుకొని అన్ని రంగాల్లో అసమానతలు పెరగడానికి కారణమైంది. ఈ అసమానతలను రూపుమాపడానికి సాహు మహరాజ్, నారాయణ గురు, రామస్వామి పెరియర్ వంటి సామాజిక విప్లవవీరులు చేసిన త్యాగఫలితంగా భారతదేశం స్వేచ్ఛా, సమానత్వం, సామాజిక, ఆర్థిక, రాజకీయాలు పునాదులుగా ఏర్పడిన భారత రాజ్యాంగాన్ని అనుసరిస్తూనే సమసమాజ నిర్మాణానికి దోహదం చేశారు. దక్షిణ భారతదేశ ప్రజలచే ముఖ్యంగా తమిళనాడు ప్రజలచే పెరియర్‌గా తాన్ తై పెరియర్‌గా ఆత్మీయంగా పిలవబడే ఈరోడ్ వెంకట రామస్వామి 1879లో ఈరోడ్‌లో ఇదే రోజు జన్మించారు. సంఘ సంస్కర్తగా, హేతువాదిగా, ఆత్మగౌరవ ఉద్యమ నిర్మాతగా ద్రావిడ ఉద్యమ సారథిగా ఆయన చేసిన సేవలకు గుర్తుగా ప్రజలు ఆయనను పెరియర్‌గా పిలుచుకునేవారు. 'పెరియర్' అంటే 'పెద్ద మనిషి' అని అర్థం. సమాజంలో ఆయన కుల, మత, వర్గ ఆధిపత్యాలపై తిరుగుబాటు చేశాడు. కుల, మత రహిత సమసమాజం కావాలని ఆయన ఆకాంక్ష. కానీ నిన్నగాక మొన్న పరువు హత్యలు ఈ దేశంలో జరిగిన తరుణంలో పెరియర్ జయంతిని నిర్వహించుకుంటున్నామంటే ఆయన ఆకాంక్ష ఇంకా అలాగే ఉంది. మహిళలకు సమాన హక్కులు కావాలని ఆయన కాంక్షించారు. పెరియర్ ముఖ్యంగా సమాజంలో ప్రధానంగా నెలకొని ఉన్న బ్రాహ్మణ ఆధిపత్యాన్ని ప్రశ్నించారు

# స్పీకర్ నిర్ణయంపైనే భవిష్యత్తు

హైదరాబాద్, సెప్టెంబర్ 16, తెలంగాణ అసెంబ్లీలో జరుగుతున్న డిఫెక్షన్ కేసులు రాజకీయ పార్టీల మధ్య ఉద్రిక్తతను పెంచుతున్నాయి. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ టికెట్‌పై గెలిచిన 10 మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరినట్టు ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. ఈ కేసులు యాంటీ?డిఫెక్షన్ చట్టాన్ని, రాజ్యాంగ స్థానాన్ని ప్రశ్నించేలా మలుపు తిప్పుతున్నాయి. సుప్రీం కోర్టు ఆదేశాలు, స్పీకర్ నోటీసులు, పార్టీల వాదనలు ? ఈ ఘటనలు తెలంగాణ రాజకీయాల్లో కొత్త అధ్యాయాన్ని రాస్తున్నాయి2023 డిసెంబర్‌లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత, బీఆర్ఎస్ నుంచి 10 మంది ఎమ్మెల్యేలు దాదంబోయినా నాగేందర్, కడియం శ్రీహరి, తెల్లం వెంకటరావు, పోచారం శ్రీనివాస్ రెడ్డి, కలె యాదయ్య, ఎం. సంజయ్ కుమార్, కృష్ణమోహన్‌రెడ్డి, మహీపాల్ రెడ్డి, ప్రకాశ్ గౌడ్, అరికేపూడి గాంధీ కాంగ్రెస్‌లో చేరినట్టు బీఆర్ఎస్ నేతలు ఆరోపించారు. కాంగ్రెస్ సభ్యత్వం స్వీకరించి, ట్రెజరీ బెంచీల్లో కూర్చున్నారని బీఆర్ఎస్ వాదన. ఇది యాంటీ?డిఫెక్షన్ చట్టానికి (10వ షెడ్యూల్) విరుద్ధమని, డిస్క్వాలిఫికేషన్ పిటిషన్లు 2024 మార్చి?ఏప్రిల్‌లో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు సమర్పించారు. సుప్రీం కోర్టు 2025 జూలై 31న జారీ చేసిన ఆదేశాల్లో, స్పీకర్‌కు మూడు నెలల్లోపు నిర్ణయం తీసుకోవాలని డైరెక్ట్ చేసింది. దీంతో 2025, ఆగస్టు 23న స్పీకర్ 10 మంది ఎమ్మెల్యేలకు నోటీసులు జారీ చేశారు. ఈ నోటీసులు ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరారా లేదా అనే వివరణ కోరారు. ఇది డిఫెక్షన్ కేసుల్లో స్పీకర్ నిర్ణయాలపై రాజ్యాంగపరమైన ప్రశ్నలను లేవనెత్తింది. కోర్టు, స్పీకర్/ఛైర్మన్‌లకు డిఫెక్షన్ నిర్ణయాల బాధ్యతను అప్పగించడం సమర్థవంతమా అని పార్లమెంట్‌ను పరిశీలించమని సూచించింది. స్పీకర్ నోటీసులకు స్పందిస్తూ, 10 మంది ఎమ్మెల్యేలలో 8 మంది 2025 సెప్టెంబర్ 11 నాటికి వివరణలు సమర్పించారు. వారంతా ఐక్యంగా, 'మేము బీఆర్ఎస్‌లోనే ఉన్నాం, కాంగ్రెస్‌లో చేరలేదు' అని పేర్కొన్నారు. ముఖ్యంగా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సమావేశాలు నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సేవల కోసమే అని వాదించారు. కొందరు 'టెక్నికల్‌గా బీఆర్ఎస్‌లోనే ఉన్నాం' అని, సోషల్ మీడియా హ్యాండిల్స్ మార్చలేదని చెప్పుకున్నారు. ఈ ఎమ్మెల్యేలు తమ చట్టపరమైన సలహాలతో స్పందిస్తున్నారు. కొందరు ఢిల్లీలో సుప్రీం కోర్టు న్యాయవాదులను సంప్రదించి, ప్రజల సేవ కోసం అధికార పార్టీలోకి వెళ్లామని, ద్రోహం చేయలేదని వాదిస్తున్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల వివరణలను తిరస్కరిస్తూ, 2025 సెప్టెంబర్ 13 నాటికి స్పీకర్‌కు కౌంటర్ వాదనలు సమర్పించనుంది. పార్టీ నేతలు, 'ఎమ్మెల్యేలు కాంగ్రెస్ నేతల సమక్షంలో చేరారు, కాంగ్రెస్ సమావేశాల్లో పాల్గొన్నారు, కట్టడి బెంచీల్లో కూర్చున్నారు' అని ఆరోపిస్తున్నారు. సోషల్ మీడియా, యూట్యూబ్‌లో డిజిటల్ ఆధారాలు సేకరిస్తున్నారు. దానం నాగేందర్ 2024 లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ టికెట్‌పై పోటీ చేశారు. కడియం శ్రీహరి కూతురు బీఆర్ఎస్ టికెట్ ఇచ్చాక దానిని తిరస్కరించి కాంగ్రెస్‌లో చేరి పోటీచేసి గెలిచారు. ఈ ఫిరాయింపుల వివాదం తెలంగాణ రాజకీయాల్లో అస్థిరతను తెలియజేస్తోంది. బీఆర్ఎస్ 2023లో 39 సీట్లతో రెండో స్థానంలో ఉండగా, 10 మంది ఎమ్మెల్యేలు చెరస్తే 29కి తగ్గుతుంది. ఇది పార్టీ బలాన్ని బలహీనపరుస్తుంది. కాంగ్రెస్‌కు (64 సీట్లు) ఇది అదనపు మద్దతు. కానీ డిస్క్వాలిఫికేషన్ అయితే బై?ఎలక్షన్లు జరగవచ్చు. అప్పుడు రాజకీయ పరిణామాలు మారే అవకాశం ఉంది. చట్టపరంగా ఫిరాయింపులను నిరోధిస్తుంది. కానీ ఎమ్మెల్యేలు 'స్వచ్ఛందంగా' పార్టీ మారితే పార్టీ విలీనం ద్వారా మినహాయింపు పొందుతారు. బీఆర్ఎస్ ఆధారాలు (వీడియోలు, సమావేశాలు) బలంగా ఉంటే స్పీకర్ డిస్క్వాలిఫికేషన్‌కు ఆమోదం ఇవ్వవచ్చు. స్పీకర్ నిర్ణయం తెలంగాణ రాజకీయాల్లో కొత్త మలుపును తీసుకురావొచ్చు.

# బ్లాక్ మెయిల్ కు కార్పొరేట్ సంస్థలు

హైదరాబాద్, సెప్టెంబర్ 16, తెలంగాణలో రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి వైద్య, విద్య విషయాల్లో ప్రయివేటు సంస్థలు షాక్ ఇస్తున్నాయి. ఫీజు రీఎంబర్స్ మెంట్ పథకం కింద నిధులను విడుదల చేయడం లేదని ప్రయివేటు కళాశాలలను బంద్ చేయాలని యాజమాన్యాలు నిర్ణయించాయి. ఈరోజు కొన్ని కళాశాలలను బంద్ చేశాయి. దాదాపు పద్దెనిది వందల కోట్ల రూపాయలకు సంబంధించి టోకెన్లు ఇచ్చినప్పటికీ వాటికి సంబంధించిన నగదు చెల్లింపు జరగలేదని ప్రయివేటు కళాశాలల యాజమాన్యం చెబుతుంది. అవి చెల్లించేంత వరకూ కళాశాలలను బంద్ చేస్తామని ప్రభుత్వానికి ప్రయివేటు కళాశాలల యాజమాన్యం హెచ్చరికలు జారీ చేసింది. దీంతో ప్రభుత్వం వారితో చర్చలు జరిపేందుకు సిద్ధమయింది. అయితే ప్రభుత్వం వాదన మరొకలా ఉంది. ప్రయివేటు కళాశాలలు సరైన అధ్యాపక సిబ్బంది లేకుండా కేవలం రికార్డుల్లోనే చూపుతూ, విద్యార్థుల సంఖ్య విషయంలో కూడా తప్పుడు సమాచారం ఇస్తున్నారని అనుమానిస్తుంది. గత కేసీఆర్ ప్రభుత్వంలోనే ప్రయివేటు కళాశాలల విషయంలో విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్ అధికారులు నివేదిక సమర్పించారు. అనేక ఇంజినీరింగ్ కళాశాలలో సరైన వసతులు లేకుండానే విద్యార్థుల నుంచి ఫీజులను వసూలు చేయడానికి, ఫీజు రీఎంబర్స్ మెంట్ కింద దోచుకోవడానికి సిద్ధమయ్యాయని విద్యార్థి సంఘాలు ఆరోపిస్తున్నాయి. నాణ్యమైన విద్య అందించకుండా ఈ పథకాన్ని దుర్వినియోగం చేసుకుంటూ నకిలీ సర్టిఫికెట్లు పెట్టి దోపిడీకి తెరతీశాయంటున్నారు. మొత్తం మీద ప్రయివేటు కళాశాలల యాజమాన్యం ప్రభుత్వానికి అల్టిమేటం ఇవ్వడంపై ప్రభుత్వం కూడా సీరియస్ అయింది... మరొకవైపు ప్రయివేటు వైద్య శాలలు కూడా ఇదేరకమైన బెదిరింపులకు దిగాయి. బకాయి చెల్లింపులు ఆలస్యం అవుతున్నందుకు నిరసనగా తెలంగాణ ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ హాస్పిటల్స్ అసోసియేషన్ సోమవారం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ నెల సెప్టెంబర్ అర్ధరాత్రి నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రైవేట్ ఆసుపత్రులు ఆరోగ్యశ్రీ సేవలను నిరవధికంగా నిలిపివేయనున్నట్లు ప్రకటించింది. అధికారులతో పలు సార్లు చర్చలు జరిపినా, హామీలు ఇచ్చినా, చెల్లింపుల విడుదలలో ఆలస్యం కొనసాగుతూనే ఉందని స్పష్టం చేసింది. ప్రజలకు, లబ్ధిదారులకు కలిగే అసౌకర్యంపై చింతిస్తూ, తమ పరిస్థితిని అర్థం చేసుకోవాలని కోరింది. అయితే ఆరోగ్య శ్రీ సేవల విషయంలో కూడా దొంగ బిల్లులు చేసుకుని నగదును తమ ఖాతాల్లో వేసుకుంటున్నాయన్న భావన సామాన్య ప్రజల్లో ఉంది.

# కవిత టార్గెట్ యూత్...

వరంగల్ సెప్టెంబరో16, అవి తెలంగాణ ఉద్యమం జోరుగా సాగుతున్న రోజులు. సాంస్కృతిక ఆయుధంతో కవిత ఉద్యమంలోకి వచ్చారు. నెత్తిన బతుకమ్మను ఎత్తుకొని.. గౌరమ్మను కీర్తిస్తూ.. తెలంగాణ ఉద్యమ ఆవశ్యకతను చాటిచెబుతూ అడుగులు వేశారు. చంటి బిడ్డ తల్లి అయినప్పటికీ ఉద్యమం ముందు వరుసలో నడిచారు. నాడు ఉద్యమం చేస్తున్న రోజులో ఎన్నడూ కూడా యువతను భావోద్వేగానికి గురి కావద్దని చెబుతూ ఉండేవారు కవిత.. చదువులను నిర్లక్ష్యం చేయొద్దని.. ఏనాటికైనా తెలంగాణ వస్తుందని.. తెలంగాణ రాష్ట్రంలోనే సమస్యలు తీరుతాయని స్పష్టంగా చెప్పేవారు. వాస్తవానికి రాజకీయ నాయకులు యువతను తమ స్వార్థం కోసం వాడుకుంటారు. తమ రాజకీయ ప్రాపకం కోసం ఉపయోగించుకుంటారు. కానీ కవిత అలా కాదు. అలాంటి పని కవిత ఎన్నడూ చేయలేదు. అందువల్లే ఆమెను యువత విపరీతంగా ఆరాధిస్తూ ఉంటుంది. ఇటీవల జాగృతి ఆధ్వర్యంలో లీడర్ అనే కార్యక్రమం నిర్వహిస్తే దానికి వేలాదిమందిగా యువత హాజరయ్యారు. ఆ కార్యక్రమంలో కవిత చెప్పిన మాటలన్నిటినీ శ్రద్ధగా విన్నారు. రాజకీయం మాత్రమే కాదు, నాయకత్వం అంటే ఏమిటో కవిత వివరించిన తీరుకు యువత ఫిదా అయ్యారు. రాజకీయాలు అంటేనే విరక్తి కలుగుతూ.. రాజకీయ నాయకులు అంటేనే హేయమైన భావం విస్తరించిన నేటి రోజుల్లో కవిత మాటలను యువత శ్రద్ధగా వినడం నిజంగా ఆశ్చర్యకరమే. అయితే ఆ మాటల్లో రాజకీయాల్లోకి రావాలని గాని.. ఒకరి మీద పెత్తనం సాగించాలని కానీ కవిత చెప్పలేదు. జస్ట్ సమాజం కోసం ఎంతవరకు అయితే అంతవరకు చేయడమే మనిషి నైజం అని కవిత చెప్పిన మాటలు యువతను తీవ్రంగా ప్రభావితం చేశాయి. అందువల్లే కవిత నేడు తన పూర్వ రాజకీయ క్షేత్రం నుంచి బయటికి వచ్చినప్పటికీ కూడా ఇంతమంది ఆమెను ఆరాధిస్తున్నారు. ప్రస్తుత తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులకు సంబంధించిన ఫీజుబకాయిలు విపరీతంగా పెరిగిపోయాయి. అటు స్థానిక సమస్య కూడా విద్యార్థులను ఇబ్బంది పెడుతోంది. ఇవే విషయాలను కవితంగా ప్రముఖంగా ప్రస్తావిస్తున్నారు. ప్రభుత్వాన్ని నేరుగా ప్రశ్నిస్తున్నారు.. తన సామాజిక మాధ్యమాల వేదికగానే ప్రభుత్వాన్ని తూర్పారబడుతున్నారు. ముఖ్యంగా ఏపీలో కలిసిన ఆ ఏడు మండలాల ప్రజలు ఎంత ఇబ్బంది పడుతున్నారో కవిత అనేక సందర్భాల్లో చెప్పారు. ఇటీవల భద్రాచలంలో పర్యటించినప్పుడు కూడా ఆ ఏడు మండలాలను తెలంగాణలో కలపాలని డిమాండ్ చేశారు. అవసరమైతే దానికోసం తాను ఉద్యమం చేస్తానని కూడా ప్రకటించారు. ఇక ఫీజు రీయింబర్స్మెంట్ విషయంలోనూ కవిత తగ్గడం లేదు. తను శాసనమండలి సభ్యురాలుగా ఉన్నప్పుడు.. అనేక పర్యాయాలు విద్యార్థుల ఫీజు కష్టాల గురించి ఆమె మాట్లాడారు. ప్రభుత్వం రాజకీయాలను పక్కనపెట్టి విద్యార్థుల సమస్యల పరిష్కరించాలని.. ఎందుకంటే విద్యార్థులు చదువులు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని ఆమె శాసనమండలిలో వ్యాఖ్యానించారు. వాస్తవానికి ఇటీవల కాలంలో విద్యార్థుల సమస్యల గురించి ఈ స్థాయిలో అటు అధికార పక్షంగాని.. ఇటు ప్రతిపక్షం గాని మాట్లాడలేదు. పైగా రాజకీయంగా వాడుకోవడానికి అవకాశం వచ్చినప్పటికీ కూడా కవిత కేవలం విద్యార్థుల భవిష్యత్తు గురించి మాత్రమే మాట్లాడారు. వాస్తవానికి రాజకీయ నాయకులు ఎంత మంది అయినా ఉండవచ్చు. వారి రాజకీయాల కోసం ఏమైనా చేస్తూ ఉండవచ్చు. కానీ ప్రజల బాగు కోసం పనిచేసేవారు కొంతమంది మాత్రమే ఉంటారు. ఆ జాబితాలో కవిత ముందు వరుసలో ఉంటారు. తదుపరి రాజకీయ క్షేత్రం ఎలా నిర్మించుకుంటారు.. ఎలాంటి రాజకీయాలను ఎంచుకుంటారు.. అనే విషయాలను పక్కన పెడితే ఇప్పటివరకు అయితే యువత విషయంలో తిరుగులేని ఉద్యమాన్ని చేస్తున్నారు కవిత. భవిష్యత్తు కాలంలో ఆ యువతే కవితకు అండా దండా

# సోయరైతులకు కష్టాలు

నిజామాబాద్, సెప్టెంబర్ 16, ఆరుగాలం కష్టించి పనిచేసే రైతన్నకు అడుగడుగునా కష్టాలు ఎదురవుతున్నాయి. సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురిసాయన సంతోషం వారిని సమస్యలుకి నెట్టింది. ఓవైపు యూరియా కష్టాలు, మరోవైపు వానలతో పంటలు దెబ్బ తినడంతో రైతులు నష్టాలను చవి చూడాల్సి వస్తుంది. సోయా సాగుకు నడుం బిగించిన రైతులకు అధిక దిగుబడులు సాధించి లాభాలను అర్జించాలన్న ఆశ నిరాశగా మిగిలిపోతుంది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు సోయా పంటలు నేలకొరిగి దర్శనమిస్తున్నాయి. సోయా పంటల పరిస్థితిని చూసి రైతులు లబోదిబోమంటున్నారు. కామారెడ్డి జిల్లాలో పలు ప్రాంతాల్లో సోయా పంట సాగుకు రైతులు అధిక ప్రాధాన్యత ఇస్తారు. జిల్లాలోని గాంధారి, తాడువాయి, లింగంపేట్, మధునూర్, బిచ్కుంద, జుక్కల్, మండలాల్లో నీ గ్రామాల్లో ఎక్కువగా రైతులు సోయా సాగు చేశారు. పంట ఎదుగుతున్న తరుణంలో భారీ వర్షాలు కురియడంతో సోయా పంట తీవ్రంగా దెబ్బతింటుంది. పంట ప్రగతి దశలోనే నిండా ముంచేతడంతో సోయా పరిస్థితి సోగయా లాగా తయారయింది. సోయా సాగు జరుగుతున్న సమయంలో వానాల వల్ల తమ పంట పూర్తిగా నష్టపోయామని, పంటపై పెట్టిన పెట్టుబడి పూర్తిగా నష్టపోయినట్లేనని రైతుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నష్టపరిహారం అందించేందుకు కోరుతున్నారు. కురుస్తున్న వర్షాలకు జిల్లాలో వరి సాగు కూడా ఆశాజనకంగానే మారిందని, వానలతో వరి పంట తడిసి ముద్దవ్వడంతో ధాన్యం పొ ట్టపగిలి పంట సాగుకు నష్టం వాటిల్లి పరిస్థితి ఉంటుందని రైతులు దిగులు దిగాలు చెందుతున్నారు. జిల్లాలో అత్యధికంగా అన్ని మండలాల్లో వరి సాగు అధికంగా జరుగుతోంది. చిన్న సన్నకారు రైతులు నానా తంటాలు పడి పంట సాగుకు అడుగులు వేసినప్పుడు ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు ఇబ్బంది పెడుతున్నాయి. నియోజకవర్గం లో వరి సాగు పరిస్థితి అగమ్య గోచరంగా ఉందని రైతు నాయకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎరువుల కొరత ఇబ్బంది పెట్టినప్పటికీ పంట సాగుకు సన్నద్ధమవుతుంటే భారీ వర్షాలు రైతులను మరింత బాధపెడుతున్నాయని పేర్కొంటున్నారు. చోటుచేసుకుంటున్న మార్పుల వల్ల మరిన్ని వర్షాలు పడతాయని వాతావరణ శాఖ సూచిస్తుండడంతో పంట సాగు పరిస్థితి ఏ విధంగా ఉంటుందన్న ఆలోచన రైతులను కృంగదీస్తోంది. గత రెండు మూడు రోజులుగా కామారెడ్డి జిల్లాను రెడ్ అలర్ట్ ప్రకటించడంతో కురుస్తున్న వర్షాలకు పంట భూములు నీటితో నిండిపోయాయి. మరో రెండు మూడు రోజులు ఇలాగే వర్షాలు కురిస్తే వరి పంట సాగు కూడా ప్రశ్నార్థకంగా మారి ప్రమాదం ఉంటుందని వ్యవసాయ అధికారులు సైతం స్పష్టం చేస్తున్నారు.

# మళ్లీ రుషికొండ ప్యాలెస్ ట్రిక్స్

విశాఖపట్టణం, సెప్టెంబర్ 16,రుషికొండ ప్యాలెస్‌పై వైసిపి పొలిటికల్ గేమ్ మొదలుపెట్టింది.. రుషికొండకు సంబంధించి నిన్న మొన్నటి వరకు కూటమి ప్రభుత్వం వైసీపీ అధ్యక్షుడితో పాటు, నాయకులపైన ఎన్ని విమర్శలు చేసిన వారు సైలెంట్ గా గడిపేశారు.. పార్టీ అధినేత ఆలోచనో లేదా నాయకుల సొంత నిర్ణయాలో తెలియదు కానీ వాయిస్ పెంచుతున్నారు. రిషికొండ ప్యాలెస్ ను ముందు పెట్టి వైసీపీపై ముప్పేట దాడి చేస్తున్న కూటమి పార్టీలను రుషికొండ ప్యాలెస్ వినియోగంపై సవాలిస్తూనే మెడికల్ కాలేజీలను ప్రైవేట్ పరం చేయాలనుకునే ఆలోచనను ఆయుధాలుగా మలుచుకుని వైసిపీ వాయిస్ పెంచి రివర్స్ కౌంటర్ ఇస్తుంది.. కూటమి ప్రభుత్వం టార్గెట్ చేస్తున్న రిషికొండ ప్యాలెస్, మెడికల్ కాలేజీలను ఆయుధాలుగా మార్చుకోవడం వెనక వైసీపీ ప్లాన్ ఏంటి? రుషికొండపై ఎదురు దాడి మొదలుపెట్టిన వైసీపీ. రుషికొండ ప్యాలెస్‌ను సంబంధించి కూటమి ప్రభుత్వంపై వైసీపీ ఎదురుదాడి మొదలుపెట్టింది.. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత వైసీపీ దానిపై క్రియాశీలక పోరాటం చేయడం స్టార్ట్ చేసింది.. ఇప్పటివరకు కూటమి నాయకుల మీదే తీవ్రస్థాయిలో విమర్శలు చేస్తూ వచ్చిన పార్టీ నాయకులు ఇప్పుడు కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలపై పోరాటం చేసి ప్రజల్లో మరింత సాగించడానికి వాయిస్ పెంచుతున్నట్లు కనిపిస్తోంది.. అధికారాన్ని కోల్పోయిన తర్వాత వైసీపీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి బెంగళూరు, తాడేపల్లి ప్యాలెస్‌కే ఎక్కువగా పరిమితం కావడం, కేవలం పరామర్శలు, ఫంక్షన్లకు అటెండ్ అవుతుండడంతో వైసిపి నాయకుల్లో కూడా కొంత నిరుత్సాహం కనిపిస్తూ వచ్చింది.. రైతు సమస్యలపై ఆందోళనల్లో మాత్రమే కనిపించిన జగన్. ఇలాగే ఉంటే మళ్లీ వైసీపీ పార్టీని 2019 కి ముందు ఉన్నట్టు లైన్లో పెట్టడం కష్టం అనుకున్నారో ఏమో తెలియదు గానీ కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలపై వాయిస్ పెంచి యుద్ధం ప్రకటిస్తున్నట్లు వైసీపీ చేపడుతున్న ఆందోళన బట్టి తెలుస్తోంది. ఇప్పుడు వరకు కేవలం పార్టీ అధ్యక్షుడు జగన్ మాత్రమే మామిడి, మిర్చి రైతులు మద్దతు ధరలపై నేరుగా ఆందోళనల్లో పాల్గొన్నాడు.. విద్యార్థుల పక్షాన ఫీజు పోరు, తల్లికి వందనం లాంటి పార్టీ కార్యక్రమాలకు జగన్ పిలుపునిచ్చినా జిల్లాల్లో నాయకులు మాత్రమే పాల్గొని ఆందోళనలు నిర్వహించారు. ఇప్పుడు ఏకంగా వైసిపి అధ్యక్షుడు జగన్‌తో పాటు పార్టీ నాయకులు గట్టిగా గళం విప్పి మాట్లాడుతున్నట్లు కనిపిస్తుంది. రుషికొండ ప్యాలెస్‌ను ఎత్తిచూపుతూ వైసీపీపై విమర్శలు. ముఖ్యంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఏపీ ఆర్థిక రాజధాని విశాఖలో గత ప్రభుత్వ హయాంలో నిర్మించిన రుషికొండ ప్యాలెస్ నిర్మాణాలను ఎత్తిచూపుతూ కూటమి నేతలు తీవ్రస్థాయిలో వైసీపీ అధ్యక్షుడు జగన్ పైన, పార్టీ నాయకులు పైన విమర్శలు చేస్తూనే వస్తున్నారు. కూటమి అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర గడుస్తున్న ఇప్పటికీ కూడా రుషికొండ ప్యాలెస్ పై కూటమి నాయకులు తీవ్రస్థాయిలో విమర్శలు చేస్తున్నా.. ఇప్పటివరకు వైసీపీలో ఏ ఒక్కరు కూడా గట్టిగా వాయిస్ వినిపించి తిప్పి కొట్టే ప్రయత్నం చేయలేదు.. జగన్ సొంతగా వాడుకోవడానికి ప్యాలెస్ నిర్మించారని ఆరోపణలు. విశాఖ రాజధాని అయితే రిషికొండ ప్యాలెస్ లో సీఎం హోదాలో జగన్ ఉంటారు, జగన్ సోంతానికి వాడుకోవడానికి 500 కోట్లతో ప్యాలస్ లు నిర్మించుకున్నారని కూటమి జోరుగా విమర్శలు చేస్తున్నా ఆ విమర్శలను వైసీపీ తిప్పి కొట్టలేకపోయింది.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నర తర్వాత కూడా రుషికొండ ప్యాలెస్ ను వినియోగంలోకి తీసుకు రాకపోవడంతో మళ్లీ రాజకీయం రుషికొండ ప్యాలెస్ చుట్టూ తిరగడం మొదలైంది.. ఇప్పటికే రిషికొండ ప్యాలెస్ ను సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లో పరిశీలించారు. రెండోసారి రిషికొండ భవనాలను పరిశీలించిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నిర్మాణంలో లోపాలు ఉన్నాయని నాణ్యత లేకపోవడంతో భవనాల పెచ్చులు ఊడిపోతున్నాయని తీవ్రస్థాయిలో విమర్శలు చేయడంతో మళ్లీ రుషికొండ రాజకీయం ఏపీ రాజకీయాల్లో మొదలైంది. ప్రస్తుతం ఎదురుదాడికి సిద్ధమైన వైసీపీ. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రోజు నుంచి ఇప్పటివరకు రిషికొండ ప్యాలెస్‌ను బూచిగా చూపిస్తూ వైసీపీపై మాటల దాడి చేస్తూనే ఉంది.. అయినా మొదటి నుంచి కౌంటర్ ఇవ్వడానికి వైసీపీ ఆత్మరక్షణలో పడినట్లు కనిపించినా, ప్రస్తుతం ఎదురుదాడి చేయడానికి సిద్ధమైనట్లు కనిపిస్తుంది? వైసిపిలో ఆ పార్టీ ఓటమి తర్వాత ఏ పని మొదలు పెట్టాలన్నా ఎలాంటి విమర్శ చేయాలన్నా, కొన్ని నిర్ణయాలను ప్రజలకు, నాయకులకు చేరవేసే విధంగా చెప్పాలన్న ఠక్కున గుర్తొచ్చే ఒకే ఒక్క నాయకుడు మండలి ప్రతిపక్ష నేతగా ఉన్న బొత్స సత్యనారాయణ? బొత్స రిషికొండ భవనాల విషయంలో కూటమి ప్రభుత్వానికి ఘాటుగానే కౌంటర్ ఇస్తూ భవనాలను వినియోగంలోకి తీసుకువచ్చి ఆదాయం ఎలా సమకూర్చుకోవాలో లాంటి సలహాలు కూడా ఇవ్వడానికి సిద్ధమయ్యారు. ఆదాయం ఎలా సమకూర్చుకోవాలో బొత్స సలహాలు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ రుషికొండ ప్యాలెస్‌ను రెండోసారి పరిశీలించి, అధికారులతో రివ్యూ నిర్వహించిన తర్వాత ప్రభుత్వానికి రిషికొండ ప్యాలెస్ వినియోగంలోకి తీసుకు రావడంపై కొన్ని సిఫార్సులు కూడా చేశారు. ఇలా పవన్ కళ్యాణ్ రిషికొండ భవనాలను పరిశీలించి పెచ్చులు ఊడిపోతున్నాయి అని విమర్శలు చేశారో లేదో క్షణాల్లో రాష్ట్ర ప్రభుత్వం రిషికొండ భవనాలను వినియోగంలోకి తీసుకురావడానికి ముగ్గురు మంత్రులతో కూడిన ఉప సంఘాన్ని నియమించి రెండు నెలల్లో నిర్ణయం తీసుకుంటామని ప్రకటన చేయడంతో పాటు అసెంబ్లీలో చర్చించి ఏక నిర్ణయం తీసుకుంటామని చెప్పేసింది.. ఇప్పటివరకు కూటమికి ఆయుధంగా మారిన రిషికొండ ప్యాలెస్ భవనాల వినియోగంలోకి తీసుకొచ్చే అంశాన్ని వైసీపీ మెయిన్ టార్గెట్ గా తీసుకుని తన వాయిస్‌ని రైస్ చేసే పనిలో పడింది. మెంటల్ ఆస్పత్రిగా మార్చాలని అశోక్‌గజపతి సూచన. అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య రిషికొండ ప్యాలెస్‌ని ఎలా వినియోగంలోకి తీసుకురావాలనే అంశంపై తీవ్రస్థాయిలో విమర్శలపర్వం కొనసాగుతున్న తరుణంలో గోవా గవర్నర్ పూసపాటి అశోక్ గజపతిరాజు రుషికొండ ప్యాలెస్ ను మెంటల్ హాస్పిటల్‌గా మారిస్తే బెటర్ అనే సూచన చేశారు.. 450 కోట్లతో నిర్మించిన భవనాలు వృధాగా వదిలేసే బదులు మెంటల్ హాస్పిటల్ గా మార్చి రిషికొండ ప్యాలెస్ ను నిర్మించిన వాళ్లను దానిలో ఉంచితే సరిపోతుందని రాజకీయ విమర్శలు చేశారు. జగన్ ఆ భవనాలను నిర్మించే బదులు ఉత్తరాంధ్రలో సుజల స్రవంతి పథకం పూర్తి చేసి ఉంటే ప్రజలకు మంచి నీటిని అందించే అవకాశం ఉండేదని, కానీ గత ప్రభుత్వం అలా చేయలేదని అశోక్ గజపతిరాజు మండిపడ్డారు. అశోక్ వ్యాఖ్యలపై బొత్స సత్తిబాబు కౌంటర్. గవర్నర్ హోదాలో ఉన్న అశోక్ గజపతిరాజు రాజకీయాలు ఎలా మాట్లాడుతారంటూ మాజీమంత్రి బొత్స సత్యనారాయణ ఘాటుగా స్పందించారు? రిషికొండ భవనాలను మెంటల్ హాస్పటల్ గా మార్చాలని స్టేట్మెంట్ ఇచ్చిన వాళ్లకే మతిస్థిమితం సరిగ్గా లేనట్లు ఉందని బొత్స తీవ్రస్థాయిలో మండిపడుతున్నారు. అసలు గవర్నర్ హోదాలో ఉండి రాజకీయాలు మాట్లాడొచ్చా అని ప్రశ్నిస్తూనే, 450 కోట్లతో నిర్మించిన భవనాలు పెచ్చులుడుతున్నాయని పవన్ కళ్యాణ్ చేత ఎత్తి చూపించే బదులు నిర్మాణాలు చేపట్టిన కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవచ్చు కదా అంటూ పవన్ కళ్యాణ్ ని, ప్రభుత్వాన్ని నేరుగా ప్రశ్నిస్తున్నారు.. రిషికొండ భవనాలకు ఏ ప్రభుత్వ హయాంలో బిల్లులు చెల్లించారో కూడా బయట పెట్టాలని బొత్స ప్రభుత్వానికి సవాల్ విసురుతున్నారు.. తెరపైకి మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ వ్యవహారం. కూటమి అధికారంలోకి వచ్చిన రోజు నుంచి ఇప్పటివరకు రిషికొండ భవనాలను ఎలా వినియోగంలోకి తీసుకురావాలో అర్థం కావడం లేదని ప్రభుత్వ పెద్దలు అంటున్నారు. ఆ క్రమంలో ప్రభుత్వానికి బొత్స సత్యనారాయణ ఓ ఉచిత సలహా కూడా ఇచ్చారు.. రిషికొండ భవనాలను ఖాళీగా ఉంచే బదులు డెస్టినేషన్ వెడ్డింగ్స్‌కి ఇస్తే సంవత్సరానికి 25 కోట్ల రూపాయలు ఆదాయం వచ్చే అవకాశం ఉందని ప్రభుత్వం ఆ నిర్ణయం ఎందుకు తీసుకోవడం లేదని వాయిస్ పెంచి మరి ప్రశ్నిస్తున్నారు. కూటమి ప్రభుత్వం ఇలాంటి నిర్ణయం తీసుకుంటే ఇతర రాష్ట్రాలకు వెళ్లి డెస్టినేషన్ మ్యారేజ్ చేసుకున్న ఎంతోమంది రిషికొండ ప్యాలెస్‌పై ఫంక్షన్లు చేయడం వల్ల భారీగా ఆదాయం వస్తుంది అని, ప్రతి సంవత్సరం రిసార్ట్స్ నుండి 8 కోట్ల ఆదాయం వచ్చేది అని పదే పదే చెప్పే కూటమి ప్రభుత్వం తాను ఇచ్చే సలహాలు పాటిస్తే 25 కోట్లు ఆదాయం వస్తుందని సలహాతో.. ప్రభుత్వ విమర్శలకు ఘాటుగా రిప్లై ఇస్తున్నారు. రిషికొండ ప్యాలెస్ మీద వైసీపీ వాయిస్ పెంచుతున్న సమయంలోనే రాష్ట్రంలో ఉన్న మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ వ్యవహారం ఫోకస్ అవుతోంది నుండి ముప్పేట దాడి చేసి టిడిపిని ఇరకటంలో పెట్టడానికి వాయిస్ పెంచి మరి కూటమి ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నట్లు కనిపిస్తుంది. సైలెంట్ గా ఉన్న వైసిపి తన వ్యవహార శైలిని మార్చుకుని ముందు ముందు వాయిస్‌ని ఇదేవిధంగా రైజ్ చేస్తుందో లేదా ప్రారంభించి తర్వాత చూసుకుందాంలే అనుకున్నట్లు వదిలేస్తుందో వేచి చూడాలి.

## దూరమైన నేతలు..ఇక దూరమే

విజయవాడ, సెప్టెంబర్ 16, సీపీ అధినేత వైఎస్ జగన్ ఇక పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉండే నేతలను దూరం పెట్టే అవకాశాలు కనిపిస్తున్నాయి. వైసీపీ ఆంధ్రప్రదేశ్ లో ఓటమి పాలయి పదిహేను నెలలు గడుస్తున్నా ఇంకా చాలా మంది నేతలు పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉన్నారు. వీరందరి పేర్లను పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి తెప్పించుకున్నట్లు సమాచారం. ఇప్పటి వరకూ యాక్టివ్ గాఉన్న నేతలు ఎవరు? దూరంగా వ్యవహరిస్తున్న నేతలు ఎవరన్న దానిపై జాబితా జగన్ కు చేరినట్లు తెలిసింది. దాదాపు వంద మందికిపైగానే నేతలు పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారని తెలిసి జగన్ పార్టీ ముఖ్య నేతల ముందు ఇటీవల అసహనం వ్యక్తం చేసినట్లు సమాచారం వారందరికీ తాను చెప్పినట్లుగా చెప్పాలని, దూరంగా ఉండదలచుకుంటే నిక్షేపంగా పార్టీ నుంచి వెళ్లిపోవచ్చన్న సందేశం పంపాలని నేతలకు చెప్పాలని జగన్ సూచించారట. ఈ బాధ్యతను సజ్జల రామకృష్ణారెడ్డికి అప్పగించినట్లు పార్టీ లో చర్చ జరుగుతుంది. పార్టీ కష్టకాలంలో దూరంగా ఉండే వారిని తనతో పాటు కార్యకర్తలు కూడా మరోసారి దగ్గరకు తీయరని జగన్ కటువుగానే చెప్పినట్లు తెలిసింది. ఓటమిపాలయ్యామని, గత ఎన్నికల్లో పోటీ చేసిన వారికే టిక్కెట్ ఇస్తామని భావిస్తే అది భ్రమ అవుతుందని, నేతలను మార్చేందుకు కూడా తాను వెనకాడబోమని, అవసరమైతే మరో టర్మ్ అధికారానికి దూరంగా ఉంటాను కానీ, ఇటువంటి నేతలను స్పేర్ చేయనని సీరియస్ గానే హెచ్చరికలు పంపినట్లు తెలిసింది. రాష్ట్రంలో యూరియా కొరత సమస్య ఉన్నప్పటికీ ఆ నియోజకవర్గాల్లో రైతులతో కలసి ఆందోళనలో పాల్గొనకపోవడం, మెడికల్ కళాశాల ప్రయివేటీకరణపై పెదవి విప్పకపోవడం వంటి అంశాలను తీవ్రంగా పరిగణించిన జగన్ కొందరు నేతలు వారు సీనియర్లయినా పక్కన పెట్టాలని నిర్ణయించినట్లు తెలిసింది. అందులో నలుగురు సీనియర్ నేతలు కూడా ఉన్నారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. వచ్చే ఎన్నికల్లో తమ వారసులు ఆ యా నియోజకవర్గాల్లో పోటీ చేస్తారని వారు వివరణ ఇచ్చే ప్రయత్నం చేసినా వారసులను కూడా అనుమతించే ప్రసక్తి లేదని తేల్చి చెప్పినట్లు పార్టీకి చెందిన సీనియర్ నేత ఒకరు అన్నారు. దీంతో రానున్న కాలంలో నేతలందరూ బయటకు వస్తారా? లేదా? అన్నది చూడాల్సి ఉంది.

## ఆ ఎమ్మెల్యేలకు షాక్....

అనంతపురం, సెప్టెంబర్ 16, అనంతపురం పట్టణ ఎమ్మెల్యే దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్ ను పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు పట్టించుకోవడం లేదు. ఇటీవల అనంతపురంలో జరిగిన సూపర్ సిక్స్ – సూపర్ హిట్ సభలో స్థానిక ఎమ్మెల్యే భాగస్వామ్యం ఏ మాత్రం లేకపోవడం ఇప్పుడు చర్చనీయాంశమైంది. చంద్రబాబు నాయుడు దగ్గుబాటి వంటి నేతలను పక్కన పెట్టేందుకు సిద్ధమయినట్లు కనపడుతుంది. కేవలం పదిహేను నెలల్లోనే పార్టీకి, ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చే ఏ ఎమ్మెల్యే విషయంలోనూ ఇక ఉదారంగా వ్యవహరించకూడదన్న నిర్ణయానికి చంద్రబాబు వచ్చినట్లు తెలిసింది. అందుకు దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్ కు తొలుత షాక్ ఇచ్చారని పార్టీలో పెద్దయెత్తున చర్చ జరుగుతుంది. వివాదాన్ని కొని తెచ్చుకుంటున్న ఎమ్మెల్యేలను దూరం పెట్టడమే మంచిదని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డిసైడ్ అయినట్లుంది. అందుకే దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్ కు చెందిన నియోజకవర్గంలోనే మూడున్నర లక్షల మందితో భారీ బహిరంగసభ జరిగినా అందుకు సంబంధించిన ఏర్పాట్ల విషయంలోనూ ఆయనను దూరంగా ఉంచడంతో షాక్ ట్రీట్ మెంట్‌కుచంద్రబాబు రెడీ అయ్యారని పార్టీలో వినికిడి. సూపర్ సిక్స్ – సూపర్‌హిట్ సభ ఏర్పాట్లను అనంతపురం జిల్లాలో ఉన్న మిగిలిన ఎమ్మెల్యేలు ,మంత్రులు, దేవినేని ఉమ, వంటి వారకు మాత్రమే పర్యవేక్షించారు. దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్ ను ఏ విషయంలోనూ ఇన్ వాల్వ్ చేయకపోవడంతో మిగిలిన ఎమ్మెల్యేలు దారిలో పడతారని చంద్రబాబు ఈ మార్గాన్నిఎంచుకున్నట్లు కనపడుతుం ది. దగ్గుబాటి ప్రసాద్ పార్టీ హైకమాండ్ కు మరింత దగ్గరయి అనంతపురం అర్బన్ నియోజకవర్గం పరిధిలో తెలుగుదేశం పార్టీలో ఉన్న తన ప్రత్యర్థులకు చెక్ పెట్టాలనుకున్నారు. జూనియర్ ఎన్టీఆర్ కుటుంబ సభ్యులను దూషించడంతో? పాటు నియోజకవర్గంలో పార్టీ నేతలను కలుపుకుని పోకపోవడం కూడా చంద్రబాబు ఆగ్రహానికి కారణమని అంటున్నారు. పిలిచి టిక్కెట్ ఇచ్చినా, తొలిసారి ఎమ్మెల్యేల అయిన తర్వాత పార్టీలో సీనియర్ నేతలను దూరంగా పెడుతుండటంతో పాటు వివాదాల్లో చిక్కుకోవడంతో దగ్గుబాటి ప్రసాద్ ను అనేక సార్లు చంద్రబాబు హెచ్చరించారు

## జనసేనను గాడిన పెట్టేశారా

కాకినాడ, సెప్టెంబర్ 16, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ తాను ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురం నియోజకవర్గంలో సొంత పార్టీలో ప్రక్షాళన చేపట్టారు. ఒకరు ఇన్ ఛార్జిగా ఉంటే ఇబ్బందులు వస్తున్నాయని ఆయన గ్రహించారు. అంతేకాదు పిఠాపురం నియోజకవర్గం జనసేనలో గ్రూపులుగా తయారవ్వడంపై కూడా పవన్ కళ్యాణ్ ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. ప్రజలు ఇచ్చిన అధికారాన్ని ఆధిపత్యం కోసం వినియోగించుకుంటే అందరం ఇబ్బంది పడతామని హెచ్చరించారు. ఒకరు ఇన్ ఛార్జిగా వ్యవహరించడం వల్లనే




ఇలా జరుగుతుందని భావించిన పవన్ కళ్యాణ్ ఇక పిఠాపురం నియోజకవర్గంలో ఏ కార్యక్రమం జరిగినా అందుకు ఫైవ్ మెన్ కమిటీని నియమించారు.. పిఠాపురం నియోజకవర్గంలో ఇక ఏ నిర్ణయమైనా సరే ఫైవ్ మెన్ కమిటీ కూర్చుని నిర్ణయం తీసుకునేలా ఏర్పాటు చేశారు. కాకినాడ పార్లమెంటు సభ్యుడు ఉదయ్ శ్రీనివాస్ ఎమ్మెల్సీ పిడు గు హరిప్రసాద్, పార్టీ జిల్లా అధ్యక్షుడు తుమ్మలబాబు, పిఠాపురం మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు, పార్టీ పిఠాపురం నియోజకవర్గ ఇన్ చార్జి మర్రెడ్డి శ్రీనివాసరావులను ఇన్ ఛార్జులుగా నియమించారు. దీంతో ఇప్పటివరకూ అనేక గ్రూపులుగా ఉన్నవారంతా ఒక్కటయి నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి ఉపకరిస్తుందని పవన్ కళ్యాణ్ అంచనా వేశారు. ఉప ముఖ్యమంత్రిగా తాను పిఠాపురం నియోజకవర్గంపై పూర్తి స్థాయి దృష్టి పెట్టడం లేదు కనుక ఇప్పటి వరకూ మర్రెడ్డి శ్రీనివాసరావు ఇన్ ఛార్జిగా వ్యవహరించారు.. అయితే మర్రెడ్డి శ్రీనివాసరావు ఏకపక్ష నిర్ణయాలతో తాము ఇబ్బందులు పడుతున్నామని ఇటీవల జరిగినసమావేశంలో పవన్ కళ్యాణ్ కు జనసేన నేతలు ఫిర్యాదు చేశారు. దీంతో? వారి ముందే మర్రెడ్డిని పవన్ కళ్యాణ్ సున్నితంగా మందలించినట్లు తెలిసింది. ఒకరిచేతిలో పవర్ ఉండే కంటే ఐదుగురు కలసి తీసుకునే నిర్ణయాలు ఆలోచించి అందరికీ నచ్చేలా ఉంటాయని భావించిన పవన్ కళ్యాణ్ ఐదుగురితో ఒక కమిటీని నియమించారు. పిఠాపురంలో గెలిచారు పవన్ కళ్యాణ్. రాష్ట్రస్థాయిలో మంత్రి పదవులతో పాటు డిప్యూటీ సీఎం హోదాలో ఉండడంతో తరచూ పిఠాపురం రావడానికి కుదరదు. అందుకే నియోజకవర్గ ఇన్చార్జిగా మర్రెడ్డి శ్రీనివాసరావుకు బాధ్యతలు అప్పగించారు. అయితే శ్రీనివాసరావు పార్టీ శ్రేణులను కలుపు కెల్లడం లేదన్న విమర్శ ఉంది. ఇటీవల జనసేన సమావేశంలో పవన్ కు స్థానిక నేతలు ఫిర్యాదు చేశారు. దీంతో వారి ముందే మర్రెడ్డిని పవన్ కళ్యాణ్ సున్నితంగా మందలించినట్లు తెలుస్తోంది. అయితే ఇటీవల ఈ ఫిర్యాదులు పెరగడంతో ఐదుగురు నేతలతో ఒక కమిటీని ఏర్పాటు చేశారు. అంతేకాకుండా ఇకనుంచి జనసేన కార్యక్రమాలన్నీ చేబ్రోలు లోని పవన్ నివాసం నుంచి నిర్వహించనున్నారు. ఇప్పటివరకు నియోజకవర్గ ఇన్చార్జ్ మర్రెడ్డి శ్రీనివాసరావు క్యాంప్ ఆఫీసులో జనసేన కార్యకలాపాలు జరిగేవి. అయితే ఒక్కసారిగా పిఠాపురం జనసేనలో అనేక రకాల పరిణామాలు చోటు చేసుకోవడం విశేషం. దీనిపై బలమైన చర్చ నడుస్తోంది. పార్టీని గాడిలో పెట్టేందుకేనని జనసేన వర్గాలు చెబుతున్నాయిఇక తాజాగా పార్టీ పిఠాపురం నియోజకవర్గంలో జనసేన కార్యక్రమాలను చేబ్రోలులోని పవన్ కళ్యాణ్ నివాసం నుంచే నిర్వహించాలని డిసైడ్ చేయడం కూడా ఆయన తీసుకున్న కీలక నిర్ణయంగా చెప్పాలి. మర్రెడ్డి పిఠాపురంలో ఏర్పాటు చేసుకున్న పార్టీ కార్యాలయాన్ని ఖాళీ చేసి చేబ్రోలు నుంచి నిర్వహించాలన్న ఆదేశాలతో ఇప్పటికైనా పిఠాపురం నియోజవర్గంలో జనసేన గాడినపడుతుందన్న కామెంట్స్ వినపడుతున్నాయి.

## లిక్కర్ కేసులో మరో చార్జిషీట్..

తిరుపతి, సెప్టెంబర్ 16, ఏపీ మద్యం కుంభకోణ కేసులో సిట్ 86 పేజీల మూడో అదనపు చార్జ్‌షీట్ దాఖలు చేసింది. చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, వెంకటేష్ నాయుడు, నవీన్ కృష్ణ, బాలాజీ యాదవ్ లు లిక్కర్ స్కామ్‌లో కీలకంగా ఎలా వ్యవహరించారో ఇందులో వివరించినట్లుగా తెలుస్?తంది. ముఖ్యంగా మద్యం ముడుపుల రవాణా, పంపిణీ , సంబంధిత అక్రమ కార్యకలాపాల గురించి వివరాలను ఈ చార్జిషీట్‌లో పొందు పరిచారు. ఇది కేసు దర్యాప్తులో మరో ముందడుగుగా భావిస్తున్నారు.జూలై 19, 2025న 300 పేజీల ప్రాథమిక చార్జ్‌షీట్‌ను సిట్ దాఖలు చేసింది. ఆగస్టు 11, 2025న 200 పేజీల రెండో చార్జ్‌షీట్, ఇప్పుడు 86 పేజీల మూడో అదనపు చార్జ్‌షీట్ కోర్టులో నమోదు చేసింది. ఈ చార్జ్‌షీట్‌లో మద్యం ముడుపుల రవాణాలో చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి కీలక పాత్ర పోషించారని, అతని సహాయంతో వెంకటేష్ నాయుడు, నవీన్ కృష్ణ, బాలాజీ యాదవ్ ముడుపులను అక్రమంగా తీసుకొచ్చి పంపిణీ చేశారని పేర్కొంది. ఎన్నికల సమయంలో తెలంగాణ నుంచి ఏపీ సరిహద్దులకు రూ. 8.20 కోట్ల నగదును బాలాజీ తీసుకొచ్చినట్లు ఆరోపణలు ఉన్నాయి. చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి మద్యం సిండికేట్‌లో ముడుపుల సేకరణ, దాచిపెట్టడం, బ్లాక్ మనీని వైట్ మనీగా మార్చడంలో పాలుపంచుకున్నారని, అతని పీఏలు నవీన్ కృష్ణ, బాలాజీ యాదవ్ ఈ ప్రక్రియలో సహకరించారని సిట్ వెల్లడించింది. వెంకటేష్ నాయుడు చెవిరెడ్డి మిత్రుడిగా ఈ కార్యకలాపాల్లో ముఖ్య పాత్ర పోషించారని సిట్ తేల్చింది. ఈ నలుగురిలో పరారీలో ఉన్న ఇద్దర్ని ఇండోర్‌లో సిట్ అధికారులు అరెస్టు చేశారు. చెవిరెడ్డి , వెంకటేష్ నాయుడ్ని శ్రీలంకకు వెళ్తూండగా బెంగళూరులో అరెస్టు చేశారు. ఈ కేసులో మొత్తం కేసులో 19 సంస్థలు, 29 మంది వ్యక్తులు నిందితులుగా ఉన్నారు. ఇప్పటికి ఈ కేసులో సిట్ దర్యాప్తులో 268 మంది సాక్షులను విచారించగా, రూ. 62 కోట్లు సీజ్ చేశారు. ఫోరెన్సిక్ ల్యాబ్ నివేదికలు, ఎలక్ట్రానిక్ పరికరాల డేటా, కాల్ రికార్డులు, గూగుల్ టేక్‌అవుట్ సమాచారం వంటి ఆధారాలు చార్జ్‌షీట్‌లో సాక్ష్యాలుగా ప్రవేశ పెట్టారు.

## కొడుకు, కూతురు మధ్య విజయమ్మ

కడప, సెప్టెంబర్ 16,విజయమ్మ దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి సతీమణిగా ఉమ్మడి రాష్ట్రానికి సుపరిచితం. భర్త ఉన్నంతవరకు రాజకీయాల కోసం మాట్లాడలేదు విజయమ్మ. భర్త ఏనాడైతే మరణించారో నాటి నుంచి ఆమె బయటకు వచ్చారు. ముందుగా కుమారుడి కోసం మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీని అభ్యర్థించారు. తన అభ్యర్థనను తిరస్కరించడంతో వ్యతిరేకించారు. జగన్మోహన్ రెడ్డి పార్టీకి అన్నీ తానై వ్యవహరించారు. చివరకు ఆ పార్టీ అభ్యర్థిగా ఎంపీగా పోటీ చేశారు. పార్టీని అధికారంలోకి తెచ్చేందుకు ఊరు వాడ ప్రచారం కూడా చేశారు. తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత అదే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి దూరమయ్యారు. తన అన్న జగన్మోహన్ రెడ్డికి అండగా ఉంటూ వచ్చిన షర్మిల తెలంగాణలో పార్టీ పెట్టడంతో.. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేశారు విజయమ్మ. తర్వాత షర్మిలకు అండగా నిలిచారు. అదే షర్మిల ఏపీ రాజకీయాల కు రావడంతో విజయమ్మ ప్రేక్షక పాత్రకు పరిమితమయ్యారు. అయితే ఆ కుటుంబంలో తలెత్తింది రాజకీయ విభేదం కాదు.. వ్యక్తిగత ఆస్తి వివాదాల్లో మాత్రమే వారి మధ్య విభేదాలు రాజకీయ వైరానికి దారితీసాయని తాజా పరిస్థితులు తెలుస్తున్నాయి.సరస్వతి పవర్ ఇండస్ట్రీకి సంబంధించిన భూముల విషయంలో కోర్టు వివాదం కొనసాగుతున్న సంగతి తెలిసిందే. అయితే తాజాగా ఆమె చెన్నై నేషనల్ కంపెనీ లా అప్పిలేట్ ట్రైబ్యునల్ ను ఆశ్రయించారు. అయితే తన కుమారుడు జగన్మోహన్ రెడ్డి రాజకీయ మైలేజీ కోసమే ఇదంతా చేస్తున్నారని ఆరోపించడం విశేషం. చెల్లెలు షర్మిల తో ఆయనకు రాజకీయ కలహాలను పరిష్కరించుకునేందుకే.. జగన్మోహన్ రెడ్డి ఎన్సీఎల్టీ హైదరాబాద్ బెంచ్ లో పిటిషన్ దాఖలు చేసిన విషయాన్ని ప్రస్తావించారు. సరస్వతీ పవర్ లిమిటెడ్ లో వాటాల బదలాయింపు, రిజిస్టర్ లో వాటాదారుల పేర్లు మార్పుపై ఎన్సీఎల్టీ హైదరాబాదులో ఇదివరకే జగన్ పిటిషన్ దాఖలు చేయడం చేశారు. అయితే తాజాగా విజయమ్మ మాత్రం.. ఆ ఇద్దరూ తన పిల్లలు కావడంతో వారి రాజకీయ గొడవల్లో చిక్కుకున్నానని ఆవేదన వ్యక్తం చేశారు. కుటుంబ వివాదానికి కార్పొరేట్ రంగు పులిమి జగన్ తన రాజకీయ మైలేజీకి వాడుకోవడం విచారకరమని వాపోయారు. గిఫ్ట్ డీడ్ లు కుటుంబ సభ్యుల మధ్య జరిగిన ఒప్పందం అని.. చట్ట ప్రకారం దానికి ప్రాధాన్యమవుతుందన్నారు. కానీ జగన్మోహన్ రెడ్డి మాత్రం ప్రైవేటు, వ్యక్తిగత వివాదాలకు కార్పొరేట్ రంగు అద్ది తమ ప్రతిష్టను దెబ్బతీసే అంశమని విజయమ్మ పేర్కొన్నారు.ప్రస్తుతం విజయమ్మ విచిత్ర పరిస్థితులను ఎదుర్కొంటున్నారు. ఒకవైపు కుమార్తెకు పూర్తిస్థాయిలో అండగా నిలుస్తున్నారు. అలాగని కుమారుడు జగన్మోహన్ రెడ్డిని విడిచి పెట్టుకోవడానికి ఇష్టపడడం లేదు. అయితే ఆమె పరిస్థితిని చూసి చాలామంది ఆశ్చర్యపోతున్నారు. చెన్నై కోర్టులో తాజాగా ఆమె చేసిన ఆరోపణలు చూస్తుంటే జగన్మోహన్ రెడ్డిని పూర్తిగా తప్పు పట్టినట్టు కనిపిస్తున్నారు. కానీ అదే జగన్మోహన్ రెడ్డితో కుటుంబ వేదికలు పంచుకుంటున్నారు. దగ్గరకు తీసుకుని ఆత్మీయతను పంచుతున్నారు. క్షేత్రస్థాయిలో మాత్రం షర్మిల తో కలిసి నడుస్తున్నారు. ఆమెకు సింహభాగం ప్రయోజనాలు కల్పించాలని కోరుతున్నారు. ఒక్కటి మాత్రం నిజం.. పిల్లల మూలంగా విజయమ్మ పూర్తిగా డిఫెన్స్ లో పడ్డారు. ఏం చెయ్యాలో పాలు పోలేని స్థితిలో ఉన్నారు.



# వారానికి ఎంత బీరు తాగితే ఆరోగ్యానికి సురక్షితం?



బీరు, ప్రపంచవ్యాప్తంగా ప్రజాదరణ పొందిన పానీయం. కేవలం రుచి కోసం మాత్రమే కాకుండా, సరదాగాను, విశ్రాంతి కోసం కూడా చాలా మంది బీరును ఇష్టపడతారు. దీనిని తాగడం సరదాగా అనిపించినప్పటికీ, దీన్ని మితంగా తీసుకోవడం ఆరోగ్యానికి మంచిది. మితమైంది అంటే ఎంత అనే విషయం వ్యక్తిగత ఆరోగ్యం, జీవనశైలి, వ్యతిరేక పరిమాణాలను బట్టి మారుతుంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ ఇతర ఆరోగ్య నిపుణుల ప్రకారం, మితమైన మద్యం సేవించడం ప్రతి రోజుకి లేదా వారానికి నిర్దిష్ట పరిమితిలో మాత్రమే చేయాలి. వారానికి ఎంత బీరు తాగొచ్చు? ప్రపంచ ఆరోగ్య సంస్థ మార్గదర్శకాలు: ప్రపంచ ఆరోగ్య సంస్థ మార్గదర్శకాల ప్రకారం, మహిళలు సుమారు 5శాతం ఆల్కహాల్?తో రోజుకు 330 మిల్లీలీటర్ల బీర్ తాగాలని చెబుతోంది. అదే పురుషులు అయితే, 660 మిల్లీ లీటర్ల వరకు తాగొచ్చని అంటుంది. మహిళలు వారానికి 7-14 యూనిట్ల ఆల్కహాల్ కంటే తక్కువగా తాగడం సురక్షితంగా పరిగణించబడుతుంది. ఒక యూనిట్ అంటే సుమారుగా ఒక గ్లాస్ వైన్ లేదా ఒక బీర్ క్యాన్. పురుషులైతే వారానికి 14-21 యూనిట్ల ఆల్కహాల్ కంటే తక్కువగా తాగడం సురక్షితంగా పరిగణించబడుతుంది. "ఊపిరితిత్తులు తేడా రాకుండా ఉండాలంటే ఇలా చేయండి" బీర్ తాగడం వల్ల కలిగే ప్రయోజనాలు: గుండె ఆరోగ్యం: తక్కువ మోతాదులో బీర్ తాగడం వల్ల గుండె ఆరోగ్యం మెరుగుపడుతుందని అనేక అధ్యయనాలు చెబుతున్నాయి. ఇందులోని యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ ఇన్‌ఫ్లామేటరీ గుణాలు ఆరోగ్యానికి మేలు చేస్తాయని నిపుణులు వివరించారు. బీర్‌లో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. శరీరానికి కావాల్సిన ఫైబర్ కంటెంట్ బీర్లో 20శాతం ఉంటుంది. బీర్‌లో పొటాషియం, మెగ్నీషియం పుష్కలంగాఉండి, కిడ్నీలో రాళ్ల కరిగించడానికిసహాయపడతాయి. బీర్ తాగడం వల్ల కలిగే అనర్థాలు: బరువు పెరుగుదల: బీర్ అధికంగా తాగితే బరువు త్వరగా పెరిగిపోతారు. దీనివల్ల ఊబకాయం బారిన పడతారు. రాత్రి సమయాల్లో నిద్ర పట్టదు. ఉదయానికి హ్యాంగోవర్ గా ఉంటుంది. రోజూ బీరు తాగటం వల్ల దీర్ఘకాలంలో నిద్రలేమి సమస్యతోపాటు కిడ్నీ, లివర్ డ్యామేజ్ అవుతుంది. బ్లడ్ ప్రెజర్ పెరుగుతుంది. రోజూ బీరు తాగడం వల్ల కిడ్నీలపై ఎఫెక్ట్ పడుతుంది. ఈ కారణంగా కిడ్నీ స్టోన్ లేదా కిడ్నీ ఫెయిల్యూర్ అయ్యే ప్రమాదం ఉంటుంది.

# రాత్రిపూట ఇలాంటి ఫుడ్ తిన్నారో ముప్పతిప్పలు పడాల్సిందే!



రాత్రి భోజనం రోజంతా చేసిన శ్రమకు విశ్రాంతిని ఇచ్చే సమయం. అయితే రాత్రిపూట తినే ఆహారం మన ఆరోగ్యం మీద పెద్ద ప్రభావం చూపుతుంది. ఈ సమయంలో తీసుకునే ఆహారం జీర్ణక్రియను ప్రభావితం చేయటంతో పాటు నిద్రపై కూడా ప్రభావం చూపుతుంది. సరైన ఆహారాన్ని ఎంచుకోవడం ద్వారా ఆరోగ్య సమస్యలను తగ్గించుకోవచ్చు. రాత్రిపూట ఏం తినాలి, ఏం తినకూడదు అనేది తెలుసుకోవడం చాలా ముఖ్యం 1. హై కేలరీ, ఫ్యాట్ ఫుడ్ పిజ్జా, బర్గర్, చీప్స్ వంటి హై కేలరీ, అధిక కొవ్వు ఉన్న ఆహారాలు రాత్రి తినడం వల్ల జీర్ణక్రియ గందరగోళానికి గురవుతుంది. ఇవి అకాలంగా బరువు పెరగడానికి మరియు హార్ట్ ప్రాబ్లమ్స్‌కు దారితీస్తాయి. వేయించిన ఆహారాలు, ఫాస్ట్ ఫుడ్, క్రీములు వంటి కొవ్వు పదార్థాలు జీర్ణం కావడానికి ఎక్కువ సమయం పడుతుంది. దీని వల్ల నిద్రకు భంగం కలుగుతుంది. "ప్రతిరోజూ భోజనం తర్వాత మజ్జిగ తాగుతున్నారా? గుండె ఆరోగ్యంపై ఎలాంటి ప్రభావం చూపుతుంది?'' 2. మసాలా ఆహారాలు మిర్చి, మసాలా ఎక్కువగా ఉండే ఆహారాలు రాత్రిపూట తీసుకుంటే, ఆమ్లపిత్తం , అజీర్తి సమస్యలు వస్తాయి. వీటి వల్ల నిద్ర లేమి కలిగే అవకాశమూ ఉంది. గ్యాస్, గుండెల్లో మంట వంటి సమస్యలకు కారణమవుతాయి. 3. తీపి పదార్థాలు తీపి పదార్థాలు, స్వీట్ డెసర్ట్స్ వంటి వాటిలో అధికంగా ఉండే చక్కెర రక్తంలో గ్లూకోజ్ స్థాయిని పెంచుతుంది. ఇది నిద్రను అంతరాయం కలిగిస్తుంది. దీర్ఘకాలికంగా చూస్తే ఇది షుగర్ లెవల్స్‌ను కూడా ప్రభావితం చేస్తుంది. దీని వల్ల నిద్రకు అంతరాయం ఏర్పడుతుంది. 4. కాఫీ, టీ, కాఫీ, టీ వంటి కెఫిన్ ఉన్న పానీయాలు నిద్రను ప్రేరేపించే హార్మోన్ మెలటోనిన్ ఉత్పత్తిని తగ్గిస్తాయి. ఇవి నాడీ వ్యవస్థను ఉత్తేజితం చేస్తాయి, దీని వల్ల ప్రశాంతమైన నిద్రకు అంతరాయం కలుగుతుంది. "తల స్నానానికి ముందు జుట్టుకు నూనె రాస్తున్నారా? ఇది మంచిదేనా?"ఃఎ నవంబర్ 30న నాలుగో విడత రైతు రుణ మాఫీ..! ।5. కొల్డ్ డ్రింక్స్ సోడా లేదా పాప్స్ వంటి పానీయాల్లో అధిక షుగర్ , కార్బొనేషన్ ఉంటుంది. ఇవి రాత్రిపూట జీర్ణక్రియను నెమ్మదించడంతో పాటు గ్యాస్ ట్రబుల్స్‌ను కలిగిస్తాయి. ఆల్కహాల్ నిద్ర చక్రాన్ని భంగపరుస్తుంది. దీని వల్ల నిద్రలేమి, నిద్రలో ఆందోళన వంటి సమస్యలు వస్తాయి. 6. పుల్లన పళ్ళు నిమ్మకాయ, టమోటా , నారింజ, మామిడిపండు వంటి పుల్లని పండ్లు ఆమ్లపిత్తం, గ్యాస్ట్రిక్ ఇబ్బందులకు కారణం అవుతాయి. ఇవి రాత్రి జీర్ణక్రియ ప్రక్రియను అసమతుల్యం చేస్తాయి. ఇవి అజీర్తిని కలిగిస్తాయి. 7. అధిక ఫైబర్ ఆహారం రాత్రిపూట అధిక ఫైబర్ ఉన్న ఆహారం తీసుకుంటే, అది జీర్ణక్రియపై భారం పెడుతుంది. ఇది నిద్రలో విఘాతం కలిగించే అవకాశం ఉంది. "శరీరంలో యూరిక్ యాసిడ్ పెంచే కూరగాయలు.. ఎక్కువ తిన్నారో..?" రాత్రి భోజనంలో ఏం తినాలి? రాత్రిపూట తేలికపాటి ఆహారం తినడం మంచిది. సూప్స్, పాలకూర, పెరుగు వంటి ఆహారాలు ఆరోగ్యానికి అనుకూలంగా ఉంటాయి. బాదం, ఆపిల్, బేరి వంటి పండ్లు తినవచ్చు . బ్రౌన్ రైస్, ఓట్స్ వంటి ధాన్యాలు తినవచ్చు. వెచ్చని పాలు తాగడం నిద్రకు మంచిది. భోజనాన్ని నిద్రపోయే ముందు కనీసం 2 గంటల ముందు పూర్తిచేయండి. తేలికపాటి వ్యాయామం లేదా నడక జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. సరైన ఆహారపు అలవాట్లతో రాత్రిపూట ఆరోగ్యకరమైన జీవనశైలిని అభివృద్ధి చేసుకోవచ్చు.

# పీరియడ్స్ సమయంలో శుభకార్యాలకు ఎందుకు వెళ్లరో తెలుసా..?

పీరియడ్స్ అంటే మహిళలకు ప్రతి నెలా వచ్చే రక్తస్రావం. ఇది సహజమైన శారీరక ప్రక్రియ. ఇది ప్రతి నెలా సుమారు 28 రోజులకు ఒకసారి జరుగుతుంది.అయితే పీరియడ్స్ సమయంలో చాలామంది శుభకార్యాలకు దూరంగా ఉంటారు.పీరియడ్స్ సమయంలో శుభకార్యాలకు వెళ్లకూడదనే నమ్మకం చాలా కాలంగా ఉన్న సాంప్రదాయ విశ్వాసం. దీనికి పలు కారణాలు చెప్పబడుతున్నాయి. అయితే వీటిలో ఎక్కువ భాగం సాంస్కృతిక, సామాజిక నమ్మకాలపై ఆధారపడి ఉంటాయి. శాస్త్రీయంగా ఏదైనా నిర్ధారణ లేదు. సాంప్రదాయ నమ్మకాల ప్రకారం: పీరియడ్స్‌ను అశుభంగా భావించే సంస్కృతులు ఉన్నాయి. ఈ సమయంలో మహిళలు శుభకార్యాలకు వెళితే అది అశుభ ఫలితాలను తెస్తుందని నమ్ముతారు.పీరియడ్స్ సమయంలో మహిళలు అశుద్ధులుగా భావించబడతారు. కాబట్టి పవిత్రమైన కార్యక్రమాలకు దూరంగా ఉండాలని చెబుతారు.గతంలో సానిటరీ ప్యాడ్ల వంటి సౌకర్యాలు లేకపోవడంతో పీరియడ్స్ సమయంలో మహిళలు శారీరకంగా అస్వస్థంగా ఉండేవారు. అందుకే శుభకార్యాలకు వెళ్లకుండా ఉండాలని సూచించేవారు. " సాల్మన్ చేప తింటే అందంతో పాటు ఆరోగ్యం.. ఆడవాళ్లు తరచూ తింటే?" ఆధునిక దృక్పథం: పీరియడ్స్ ఒక సహజ ప్రక్రియ. ఇది అశుభం కాదు. శాస్త్రీయంగా ఈ నమ్మకానికి ఎలాంటి ఆధారం లేదు.ఆధునిక సమాజంలో మహిళలు సమాన హక్కులను పొందుతున్నారు. పీరియడ్స్‌ను అశుభంగా భావించడం కాలం చెల్లిన భావన.పీరియడ్స్ సమయంలో మహిళలు తమ ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవాలి. అవసరమైతే విశ్రాంతి తీసుకోవాలి. కానీ శుభకార్యాలకు వెళ్లడం వల్ల ఆరోగ్యంపై ప్రభావం పడదని నిపుణులు చెబుతున్నారు. నవంబర్ 30న నాలుగో విడత రైతు రుణ మాఫీ..! । ముగింపు: పీరియడ్స్ సమయంలో శుభకార్యాలకు వెళ్లకూడదనే నమ్మకం సాంస్కృతికంగా వారసత్వంగా వస్తున్నది. అయితే ఆధునిక సమాజంలో ఈ నమ్మకానికి స్థానం లేదు. మహిళలు తమ శరీర శాస్త్రాన్ని అర్థం చేసుకోవాలి. తమ ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవాలి. సమాజం కూడా మహిళలను సమానంగా చూడాలి.



# టీ తాగేటప్పుడు ఈ ఆహారాలు ఎట్టి పరిస్థితుల్లో తినొద్దు.. తిన్నారో?




టీ భారతీయుల జీవితంలో ఒక ముఖ్యమైన పానీయం. ఉదయం లేవగానే ఒక కప్పు టీ తాగడం చాలామందికి అలవాటు. అయితే, చాలామంది టీతో పాటు అనేక రకాల ఆహార పదార్థాలను తీసుకుంటారు. కానీ ఈ అలవాటు ఆరోగ్యానికి హానికరం కావచ్చు. టీతో కలిపి తీసుకునే కొన్ని ఆహారాలు జీర్ణ సమస్యలు, ఎసిడిటీ వంటి సమస్యలకు దారితీయవచ్చు. కానీ, టీతో పాటు ఏ ఆహారాలు తీసుకోవాలి, ఏవి తీసుకోకూడదు అనేది చాలా మందికి తెలియదు. టీతో కలిపి కొన్ని ఆహారాలు తీసుకోవడం వల్ల ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. టీతో కలిపి తినకూడని ఆహారాలు: 1. ఇనుము-సమృద్ధి ఆహారాలు తాజా ఆకుకూరలు, మటన్, ఐరన్ అధికంగా ఉన్న ఆహారాలు టీ తాగేటప్పుడు తీసుకోవడం ఆరోగ్యానికి తగదు. టీలో ఉన్న టానిన్స్ ఇనుము శోషణను తగ్గిస్తాయి, ఇది శరీరంలో రక్తహీనతకు కారణమవుతుంది. "టీ లబ కాఫీ : ఆరోగ్యానికి ఏది మంచిదో తెలుసా?" 2. పాలు, పెరుగు పాలు కలిపిన టీ తీసుకోవడం సాధారణమైన విషయం. అయితే, కొన్ని సందర్భాల్లో టీతో పాటు పాల ఉత్పత్తులను ఎక్కువగా తీసుకుంటే జీర్ణవ్యవస్థకు ఇబ్బంది కలగవచ్చు. క్రీములు లేదా ఎక్కువ పాలు కలిపిన టీతో దూరంగా ఉండడం మంచిది. పాలు టీలోని పదార్థాలతో కలిసి పోషకాల శోషణను తగ్గిస్తాయి. 3. సిట్రస్ ఆహారాలు నిమ్మరసం, కమలా వంటి ఆమ్లజన్య పండ్లు టీ తాగేటప్పుడు తీసుకోవడం వల్ల జీర్ణ వ్యవస్థలో అసౌకర్యాలు కలిగే అవకాశం ఉంది. టానిన్స్, ఆమ్ల పదార్థాలు కలిసి ఆకలిని తగ్గించి గ్యాస్ సమస్యలు తెస్తాయి 4. తీపి పదార్థాలు టీ తాగేటప్పుడు అధిక తీపి పదార్థాలు (కేక్స్, చాక్లెట్లు) తీసుకోవడం రక్తంలో చక్కెర స్థాయిలను అధికం చేసి, అది కొవ్వు పెరగడానికి దారితీస్తుంది. దీని వల్ల అవయవాలు ప్రభావితమవుతాయి. "పేపర్ కప్‌లో టీ, కాఫీ తాగితున్నారా?.. ఒక్క సారి ఈ విషయాలు తెలుసుకోండి." నవంబర్ 30న నాలుగో విడత రైతు రుణ మాఫీ..! 5. ఆమ్లజన్య కూరగాయలు టమోటాలు , ఎండుమిరపకాయల వంటి ఆమ్లజన్య కూరగాయలను టీ తాగేటప్పుడు తినడం వల్ల కడుపులో మంటలు, అసౌకర్యాలు వస్తాయి. ఉల్లిపాయల్లో సల్ఫర్ అధికంగా ఉంటుంది. ఇది టీలోని పదార్థాలతో కలిసి జీర్ణ సమస్యలను కలిగిస్తుంది గుడ్డులోని ప్రోటీన్ టీలోని పదార్థాలతో కలిసి జీర్ణం కావడానికి కూడా కష్టపడుతుంది. 6. గ్రీన్ టీతో చిక్కులు గ్రీన్ టీ తాగేటప్పుడు అధిక కార్బోహైడ్రేట్లు లేదా ఘన ఆహారాలు తినడం వల్ల టీ యొక్క శోషణకు ఆటంకం కలుగుతుంది. ఫ్రూట్ సలాడ్‌లో ఉండే ఫ్రక్టోజ్ టీతో కలిపి జీర్ణ సమస్యలు, ఎసిడిటీ వచ్చే అవకాశం ఉంది. మొలకెత్తిన గింజల్లో ఉండే ఎంజైమ్‌లు టీలోని పదార్థాలతో కలిసి జీర్ణ సమస్యలను కలిగిస్తాయి. 7. తీవ్ర సుగంధ ద్రవ్యాలు కలిగిన ఆహారాలు మసాలా ఆహారాలు టీలోని పదార్థాలతో కలిసి జీర్ణ వ్యవస్థపై ఒత్తిడిని పెంచుతాయి. జీడిపప్పు, గుడ్లు, మసాలా పదార్థాలు ఎక్కువగా కలిగిన ఆహారాలను టీ తాగేటప్పుడు దూరంగా ఉంచడం మంచిది. ఇవి టీని అసహనీయంగా మారుస్తాయి. "ఉదయాన్నే ఈ శంఖు పుష్పాల టీ తాగితే చాలు అందంతో పాటు ఆరోగ్యం రెట్టింపు!" టీని ఎప్పుడు తాగాలో, ఏం తినాలో వ్యక్తి నుండి వ్యక్తికి మారుతూ ఉంటుంది. మీ ఆరోగ్య పరిస్థితులను బట్టి మీరు ఏం తినాలి అనేది నిర్ణయించాలి. ఏదైనా సందేహం ఉంటే మీ వైద్యుడిని సంప్రదించండి.

# చలికాలంలో పైనాపిల్ తింటున్నారా? అయితే ఆగండి!

పైనాపిల్ ఆరోగ్యానికి ఎంతో మంచి చేస్తుంది. పైనాపిల్ లో ఉండే పోషకాలు మన శరీరానికి కావలసిన ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను ఇస్తాయి. ఇది ఉష్ణ మండల ప్రాంతాలకు చెందిన ఒక రుచికరమైన పండు .తియ్యటి రుచి, వాసన తో ఉండే ఈ పైనాపిల్ లో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. అయితే పైనాపిల్ చలికాలంలో తినక పోవడమే మంచిది అని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. వీళ్ళు పైనాపిల్ తినొద్దు చలికాలంలో పైనాపిల్ ఎక్కువగా తినొద్దని, ఇది తినడం వల్ల నోరు కొట్టుకుపోయే ప్రమాదం వస్తుందని చెబుతున్నారు. గర్భిణీలు కూడా ప్రెగ్నెన్సీ వచ్చిన తొలి రోజుల్లో పైనాపిల్ ని తినడం మంచిది కాదని, ఇది గర్భస్రావాన్ని పెంచే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. చలికాలంలో చాలా మంది అలర్జీ సమస్యలతో బాధపడుతూ ఉంటారు. అటువంటివారు పైనాపిల్ తినడం మంచిది కాదని చెబుతున్నారు. "ఉదయాన్నే గోండు కటిరా నీటిని తాగితే మీలో ఆ శక్తికి తిరుగుండదు!!" ఈ నొప్పులతో పైనాపిల్ తినొద్దు పైనాపిల్ అలర్జీని మరింత పెంచుతుందని ఇందులో ఉండే ఎంజైమ్ లు పెదవులు మందంగా మారడం, నోరు కొట్టుకుపోవడం వంటి దుష్ప్రభావాలకు కారణం అవుతుందని చెబుతున్నారు. ఇక ఆర్థరైటిస్ తో బాధపడేవారు పైనాపిల్ ను శీతాకాలంలో పొరపాటున కూడా తినకూడదు. ఇది కీళ్లనొప్పులను, ఒళ్ళు నొప్పులను తీవ్రతరం చేస్తుంది. ఈ సమస్యలు ఉన్నవారు పైనాపిల్ జోలికి పోకండి సైనస్ సమస్యలు శీతాకాలంలోనే ఎక్కువ వేధిస్తాయి. ముక్కు మూసుకుపోవడం, గొంతు నొప్పి రావడం, కఫం సమస్యలు చోటు చేసుకోవడం, పొడి దగ్గు రావడం వంటి ఇబ్బందులు శీతాకాలంలోనే వస్తాయి.ఈ సమస్యలతో బాధపడేవారు పైనాపిల్ అస్సలు తినకూడదు.తింటే సమస్య మరింత జటిలం అవుతుంది. పైనాపిల్ లో ఎక్కువ మొత్తంలో సుక్రోజ్ షుగర్ ఉంటుంది. ఇది త్వరగా జీర్ణం కాదు.నవంబర్ 30న నాలుగో విడత రైతు రుణ మాఫీ..! । షుగర్ ఉన్నవారు, యాంటీ బయాటిక్స్ వాడేవారు పైనాపిల్ తినొద్దు మధుమేహ వ్యాధిగ్రస్తులు ఈ చక్కెరను త్వరగా జీర్ణం చేసుకోలేరు. కాబట్టి మధుమేహ వ్యాధిగ్రస్తులు కూడా పైనాపిల్ ను తినకుండా ఉంటే మంచిది. యాంటీబయాటిక్స్ తీసుకునేవారు పైనాపిల్ తినకూడదు. ఎందుకంటే పైనాపిల్ లో బ్రొమెలైన్ ఎంజైమ్ యాంటీబయోటిక్స్ ప్రభావాన్ని బాగా తగ్గిస్తుంది. దీంతో ఆరోగ్యం దిగజారిపోతుంది. కనుక చలికాలంలో పైనాపిల్ ని ఎక్కువగా తినకుండా ఉంటేనే మంచిది. పైన పేర్కొన్న అనారోగ్య సమస్యలతో బాధపడేవారు చలికాలంలో పైనాపిల్ జోలికి పోకండి.






# ఇడ్లీ తినడానికి కూడా డబ్బులుండేవి కాదు



ప్రముఖ కోలీవుడ్ నటుడు ధనుష్ గురించి కొత్తగా పరిచయం చేయనక్కర్లేదు. ఓ వైపు హీరోగా సినిమాలు చేస్తూనే మరోవైపు దర్శకుడిగా, నిర్మాతగా, సింగర్ గా తన మల్టీ టాలెంట్ తో ఆడియన్స్ ను ప్రతీసారీ సర్‌ప్రైజ్ చేస్తూ ఉంటారు. ఇండస్ట్రీలోకి వచ్చిన కొత్తలో ఎన్నో అవమానాలు ఎదుర్కొన్న ధనుష్ ఇప్పుడు సౌత్ లోని బెస్ట్ యాక్టర్లలో ఒకరిగా పేరు తెచ్చుకుని అందరి ప్రశంసలు అందుకుంటున్నారు. నిత్య మీనన్ తో రెండోసారి. రీసెంట్ గా కుబేర సినిమాతో సూపర్‌హిట్‌ను అందుకున్న ధనుష్ ఇప్పుడు ఇడ్లీ కడై అనే సినిమాలో నటిస్తూ దర్శకత్వం వహించారు. తెలుగులో ఈ సినిమా ఇడ్లీ కొట్టు అనే టైటిల్ తో రిలీజ్ కానుంది. నిత్య మీనన్ ఈ సినిమాలో ధనుష్ కు జోడీగా నటించారు. ఆల్రెడీ వీరిద్దరి కాంబినేషన్ లో తిరు సినిమా రాగా ఆ మూవీ మంచి సక్సెస్ ను అందుకుంది. ఇప్పుడు రెండోసారి వీరి కలయికలో మూవీ వస్తుండటంతో దీనిపై మంచి అంచనాలున్నాయి. కాలంతో పాటూ మారాల్సిందే షాలినీ పాండే, ప్రకాష్ రాజ్ కీలక పాత్రల్లో నటించిన ఇడ్లీ కడై అక్టోబర్ 1న ప్రేక్షకుల ముందుకు రానుండగా రిలీజ్ దగ్గర పడుతున్న నేపథ్యంలో తాజాగా ఈ మూవీకి సంబంధించిన ఆడియో లాంచ్ ఈవెంట్ ను నిర్వహించారు మేకర్స్. ఈ ఈవెంట్ లో ధనుష్ మాట్లాడుతూ తన చిన్న నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. చిన్నప్పుడు తనకు ప్రతీ రోజూ ఇడ్లీ తినాలని ఆశగా ఉండేదని కానీ అప్పుడు తన వద్ద ఇడ్లీ కొనుక్కోవడానికి డబ్బులుండేవి కావని, ఇప్పుడు డబ్బులున్నా తన చిన్నతనంలో తినేటప్పుడు ఉన్నంత ఆనందం, టేస్ట్ లేవని, ఏదైనా కాలంతో పాటూ మనం కూడా మారాల్సిందేనని చెప్పుకొచ్చారు ధనుష్. ఫేక్‌కు, రియాలిటీకి చాలా తేడా ఉంటుంది అదే ఈవెంట్ లో ట్రోలింగ్ గురించి కూడా ధనుష్ మాట్లాడారు. అసలు హేటర్స్ కాన్సెప్టే లేదని, అందరూ అందరి హీరోల సినిమాలు చూస్తారని, ఎవరో 30 మంది ఓ టీమ్ గా చేరి, 300 ఫేక్ ఐడీలను క్రియేట్ చేసి కావాలని కొంతమంది హీరోలపై ద్వేషాన్ని చూపిస్తున్నారని, అయితే ఆ 30 మంది కూడా సినిమా చూస్తారని, బయట కనిపించే దానికీ, రియాలిటీకి చాలా తేడా ఉంటుందని, దాన్ని అందరూ గమనించాలని ధనుష్ తెలిపారు. వడ చెన్నై సీక్వెల్ ను అనౌన్స్ చేసిన ధనుష్ ఇదిలా ఉంటే ఈ సినిమా తర్వాత తాను చేయనున్న సినిమాను కూడా ధనుష్ అనౌన్స్ చేశారు. త్వరలోనే తాను వెట్రిమారన్ దర్శకత్వంలో వడ చెన్నై సీక్వెల్ ను చేయబోతున్నానని చెప్పారు. ఏదేమైనా ధనుష్ సినిమా సినిమాకీ పెద్దగా గ్యాప్ తీసుకోకుండా ఒక దాని తర్వాత మరొకటి లైన్ లో పెడుతూ ఆడియన్స్ ను అలరించే ప్రయత్నం చేస్తూ వస్తున్నారు. మరి ఇడ్లీ కడై సినిమా ధనుష్ కు ఎలాంటి ఫలితాన్నిస్తుందో చూడాలి.

# రాజాసాబ్ అందుకేనా అంత వరకూ! ‘

‘రాజాసాబ్‘ అసలు రంగు ఇప్పుడిప్పుడే బయట పడుతుందా? రిలీజ్ విషయంలో ఇంతకాలం జరిగిందంతా ఓ దోబూచులాటేనా? అంటే అవుననే అనాలేమో. ప్రభాస్ కథానాయకుడిగా మారుతి దర్శకత్వంలో ప్రతిష్టాత్మకంగా ‘ది రాజాసాబ్‘ పట్టాలెక్కిన సంగతి తెలిసిందే. రిలీజ్ విషయంలో గత ఏడాది జరిగిన ప్రచారం పక్కన బెడితే? 2025 లో ఏ రేంజ్ లో ప్రచారం జరిగిందో తెలిసిందే. జనవరి నుంచి సినిమా రిలీజ్ అవుతుంది? అనే ప్రచారం మొదలైంది. సంక్రాంతి సీజన్ పోయిన తర్వాత మార్చి రిలీజ్ అన్నారు. అక్కడ నుంచి ఏప్రిల్ , మే నెలలు కూడా తెరపైకి వచ్చాయి. ఖండించకపోవడం ఓ రకమైన గేమ్: ఇదంతా చూసి చిత్రీకరణ పూర్తయినా పోస్ట్ ప్రొడక్షన్ పనులు జాప్యం కారణంగానే రిలీజ్ వాయిదా పడుతుందన్నది జనాల్లోకి వెళ్లిపోయింది. అందుకు తగ్గట్టు యూనిట్ కూడా అంతే తెలివిగా వ్యవహరించింది. సినిమాపై బజ్ ఎక్కడా తగ్గకుండా జరిగిన ప్రచారాన్ని అలాగే వదిలేసారు. ఏనాడు రిలీజ్ ప్రచారాన్ని ఖండించలేదు. సినిమా గురించి రాస్తే ఆదో ప్రచారంగా భావించారు. జనాల్లో నలుగుతోన్న ప్రచారాన్ని ఖండించి ఆపేయడం ఎందుకు అనుకున్నారో? ఏమో గానీ రిలీజ్ ప్రచారాన్ని ఏనాడు ఖండించలేదు. ఆ తర్వాత ఆగస్టు..దసరా అంటూ తెరపైకి రాగా? ఈసారి మాత్రం డిసెంబర్ లో రిలీజ్ పక్కా అని అధికా రికంగా ప్రకటనిచ్చారు. కానీ కొన్ని రోజులకే డిసెంబర్ లో కష్టమంటూ తేల్చేసారు. కొత్తగా జనవరి రిలీజ్ అంటూ మరో ప్రచారం జరుగుతోంది. దీంతో మరోసారి షూటింగ్



డిలే కారణమే తెరపైకి వస్తోంది. ఈ సినిమాకు సంబంధించిన కొత్త షెడ్యూల్ ఈనెల 18 నుంచి కేరళలో మొదలవుతుంది. అక్కడ ప్రభాస్ పై ఓ పాట చిత్రీకరించనున్నారు. దీంతో షూటింగ్ పూర్తవుతుందనుకుంటున్నారా? అబ్బే అదేం కాదు. అనంతరం గ్రీస్ లో మరో షెడ్యూల్ నిర్వహిస్తారు. ఈ రెండు సన్నివేశాల్ని బట్టి అర్దమైంది ఏంటంటే? సినిమా షూటింగ్ చాలా నెమ్మదిగానే జరుగుతోందని క్లారిటీ వస్తోంది. అయితే మధ్యలో కార్మికుల సమ్మె కారణంగా షూటింగ్ కొన్ని రోజుల పాటు షూటింగ్ నిలిచిపోయింది. ఈ నేపథ్యంలో కొంత జాప్యం జరిగింది. ఆ కారణంగానే జనవరి కి రిలీజ్ వాయిదా పడిందన్న మాట అంతే బలంగా వినిపిస్తోంది.

# హిందీలో మిరాయ్ సంచలనం.. అగ్ర హీరోల క్లబ్ లో తేజ సజ్జా!



తెలుగు సినీ ఇండస్ట్రీ నుంచి పాన్ ఇండియా స్థాయిలో సక్సెస్ సాధించడం అంత సులభం కాదు. ఇప్పటివరకు ఆ లెవెల్‌లో నిలబడ్డ వారు చాలా తక్కువ మంది మాత్రమే. ప్రభాస్, అల్లు అర్జున్, రామ్ చరణ్, ఎన్టీఆర్ లాంటి టాప్ స్టార్స్ మాత్రమే హిందీ బెల్ట్‌లో పెద్ద రేంజ్ వసూళ్లు సాధించారు. అయితే ఇప్పుడు వారి జాబితాలోకి యంగ్ హీరో తేజ సజ్జా పేరు కూడా చేరడం ఇండస్ట్రీలో చర్చనీయాంశంగా మారింది. తాజాగా రిలీజ్ అయిన మిరాయ్ సినిమా మూడు రోజుల్లోనే హిందీ వెర్షన్ ద్వారా 10 కోట్ల మార్క్ దాటేసింది. ఇది తేజ సజ్జా కెరీర్‌లోనే కాకుండా టాలీవుడ్‌లోనూ ఒక అరుదైన రికార్డ్. ఇప్పటివరకు ఈ ఫీట్ సాధించిన తెలుగు హీరోలలో కేవలం నలుగురే ఉన్నారు. అలాంటి లెజెండరీ కాంపిటీషన్‌లో తేజ సజ్జా తనకంటూ ఒక ప్రత్యేక స్థానం సంపాదించుకోవడం అతనికి పెరుగుతున్న స్టార్‌డమ్‌కు నిదర్శనం. మిరాయ్ సినిమా కేవలం తెలుగు రాష్ట్రాల్లోనే కాదు, దేశవ్యాప్తంగా ప్రభావం చూపిస్తోంది. అడ్వెంచర్, మైథాలజీ, సూపర్ హీరో అంశాలు కలగలిపిన ఈ కథ అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకర్షిస్తోంది. ముఖ్యంగా నార్త్ బెల్ట్‌లో సాధించిన ఈ వసూళ్లు, తేజ సజ్జా మార్కెట్‌ని కొత్తగా డిఫైన్ చేస్తున్నాయి. పాన్ ఇండియా స్థాయిలో వరుస విజయాలను అందుకోవడం చాలా అరుదు. కానీ తేజ సజ్జా ఆ అరుదైన గౌరవాన్ని సంపాదించుకుంటూ, ఇండస్ట్రీలో తదుపరి పెద్ద పేరు అవుతున్నాడని స్పష్టమవుతోంది. ఇక ఈ విజయానికి మరో ముఖ్య కారణం దర్శకుడు కార్తీక్ ఘట్టమనేని. అతను రూపొందించిన విజువల్స్, కథనం, యాక్షన్ సన్నివేశాలు సినిమాలోని సూపర్ హీరో కాన్సెప్ట్‌కి మరింత బలం చేకూర్చాయి. మంచు మనోజ్ పోషించిన విలన్ రోల్, శ్రీయ సరన్ తల్లిగా చేసిన ఎమోషనల్ పెర్ఫార్మెన్స్ కూడా సినిమాకి మరింత బూస్ట్ ఇచ్చాయి. టెక్నికల్ డిపార్ట్‌మెంట్‌లో ఉన్న నాణ్యత హిందీ ఆడియన్స్‌ని కూడా ఆకట్టుకుంది. సినిమా మూడో రోజు ముగిసే సరికి వరల్డ్‌వైడ్ గ్రాస్ 81 కోట్లను దాటేసింది. అందులో హిందీ బెల్ట్ నుంచి 10 కోట్ల పైగా రావడం, సాధారణమైన విషయమేవి ౹ా కాదని ట్రేడ్ అనలిస్ట్‌లు చెబుతు౹ఎ ౹ార్కు. చిన్న వయసులోనే ఈ రేంజ్‌లో విజయం సాధించడం తేజ సజ్జా కెరీర్‌కి మిరాయ్ గేమ్ ఛేంజర్ అని వారు అభిప్రాయపడుతున్నారు. మొత్తానికి, మిరాయ్ తో తేజ సజ్జా తనకంటూ ఒక స్పెషల్ స్పేస్ క్రియేట్ చేసుకున్నాడు. వరుస పాన్ ఇండియా హిట్స్‌తో అతను ఇప్పుడు నెక్స్ట్ బిగ్ హీరోగా ఎదుగుతున్నాడని ఇండస్ట్రీలో చర్చ నడుస్తోంది. ఇలాగే కంటెంట్ ఆధారంగా సక్సెస్‌లు సాధిస్తే, త్వం లోనే టాప్ స్టార్స్ సరసన నిలుస్తాడనే నమ్మకం అభిమానుల్లో పెరుగుతోంది.



# ఓజీ మేకర్స్ పై మెగా ఫ్యాన్స్ ఒత్తిడి.. అలా చేయాలని డిమాండ్

పవన్ కళ్యాణ్ లేటెస్ట్ సినిమా ఓజీ ఈ ఏడాది తెలుగు సినిమా ప్రపంచంలోనే అత్యంత క్రేజీ ప్రాజెక్ట్ గా నిలిస్తోంది. ఇప్పటికే విడుదలైన గ్లింప్స్ ప్రేక్షకులలో భారీ అంచనాలు క్రియేట్ అయ్యాయి. మరోవైపు ప్రీ రిలీజ్ బిజినెస్, అడ్వాన్స్ సేల్స్ లో ఓజీ దుమ్ముదులిపేస్తుంది. దీంతో సినిమామై హైప్ అంతకంతకూ పెరుగుతోంది. అయితే ఈ సినిమా పాన్‌ఇండియా రేంజ్ లో తెరకెక్కుతోంది. అందుకే ఓజీను తెలుగు రాష్ట్రాలే కాకుండా బయట రాష్ట్రాల్లోనూ బాగా ప్రమోట్ చేయాల్సిన అవసరం మేకర్స్ కు ఉంది. పూనమ్ పవన్ ప్రధాన పాత్రలో నటిస్తున్న ఈ సినిమా, పొరుగు రాష్ట్రాలలో కూడా మంచి మార్కెట్ ను దక్కించుకునే సత్తా ఉందని సినీ విశ్లేషకులు చెబుతున్నారు. అందుకే ప్రమేషన్స్ ను వీలైనంత త్వరగా ప్రారంభించాల్సిన అవసరం ఉంది. దానివల్లే సినిమా ఎక్కువ మందికి రీచ్ అవుతుందని మేకర్స్ గమణించాల్సిన అవసరం ఉంది. రీసెంట్ గా తేజా సజ్జా నటించిన మిరాయ్ సినిమా, భారీ ప్రమోషన్ల వల్లే పెద్ద స్థాయిలో ఓపెనింగ్ సాధించిందన్న విషయం ఓజీ టీమ్ గుర్తించాల్సిందే. ఓజీ ఒక ప్రాంతీయ చిత్రం మాత్రమే కాదు. ఇది పాన్‌ఇండియా వైడ్ గా రిలీజ్ అవుతున్న సినిమా. అందుకే, దేశవ్యాప్తంగా ప్రమోషన్లపై దృష్టి పెట్టాల్సిన సమయం ఇదే. సినిమా యాక్షన్ థ్రిల్లర్ జానర్ లో రూపొందినది కాబట్టి, అన్ని భాషల ప్రేక్షకులనూ ఈ జానర్ ఆకట్టుకుంటుంది. ఈ సినిమాలో ప్రముఖ బాలీవుడ్ నటుడు ఇమ్రాన్ హష్మి నెగెటివ్ పాత్రలో నటిస్తున్నారు. నార్త్ ఇండియాలో ప్రమోషన్లలో ఆయనన భాగం చేయాలి. అలా అయితే రీచ్ అయ్యే ఛాన్స్ ఉంది. అయితే పవన్ కళ్యాణ్.. ఈ సినిమా రిలీజ్ కు మూడు రోజులు ప్రమోషన్లకు టైమ్ ఇవ్వనున్నట్లు తెలిసింది. అయితే, ప్రస్తుత హైప్ ను దృష్టిలో ఉంచుకుని ఆయనను నార్త్ ఇండియా ప్రమోషన్లకు కూడా ఆయనను తీసుకెళ్లే ప్రయత్నం చేయాలి. అటు మెగా ఫ్యాన్స్ కూడా ప్రమోషన్స్ వీలైనంత త్వరగా ప్రారంభించాలని మెగా అభిమానులు ఇప్పటికే సోషల్ మీడియాలో నిర్మాతలపై ఒత్తిడి తీసుకొస్తున్నారు. సినిమా రిలీజ్ కు 10 రోజులే ఉండడంతో పూర్తి స్థాయిలో ప్రమోషన్లను ప్రారంభించాలని డిమాండ్ చేస్తున్నారు. కాగా, ఈ భారీ యాక్షన్ ఎంటర్టైనర్ కి సుజీత్ దర్శకత్వం వహించారు. డీవీవీ ఎంటర్టైన్‌మెంట్స్ బ్యానర్ పై డీవీవీ దానయ్య నిర్మించారు. యంగ్ బ్యూటీ ప్రియాంక అరుళ్ మోహన్ హీరోయిన్ గా నటిస్తున్నారు. థమన్ స్వరాలు అందిస్తున్నారు. సినిమా విడుదలకు 10 రోజులే ఉండటంతో, ప్రమోషన్లలో వేగం పెంచాల్సిన సమయం ఆసన్నమైంది.



## కాకినాడ ఐడిఎ మరియు ఆదిత్య ఎన్ ఎస్ ఎస్ యూనిట్ ఆధ్వర్యానఆదిత్య కళాశాల లో ప్రపంచ ఓజోన్ దినోత్సవం




కాకినాడ సెప్టెంబర్ 16: లక్ష్మీ నారాయణ నగర్, కాకినాడ. స్థానిక ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాల( స్వయం ప్రతిపత్తి) ఎన్ఎస్ఎస్, కాకినాడ ఐడిఏ సంయుక్త ఆధ్వర్యం లో ఓజోన్ పొర సంరక్షణ మీద వక్తృత్వ పోటీలు నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కాకినాడ ఐడిఎ కార్యదర్శి డాక్టర్ అడ్డాల మాట్లాడుతూ చిన్న చర్యలు పెద్ద మార్పులకు దారితీస్తాయని ,ప్రకాశవంతమైన రేపటి కోసం ఈ రోజు నుంచే ఓజోన్ పొరను రక్షించే కార్యాచరణ చేపట్టాలని కోరారు ప్రపంచ ఓజోన్ దినోత్సవం 2025 యొక్క థీమ్ “సైన్స్ నుండి గ్లోబల్ యాక్షన్ వరకు ఈ థీమ్, ఓజోన్ క్షీణతపై శాస్త్రీయ పరిశోధనలు ఎలా ప్రపంచవ్యాప్త విధానాలను మరియు విజయవంతమైన అంతర్జాతీయ సహకారాలను రూపొందించాయో, ముఖ్యంగా మాంట్రియల్ ప్రోటోకాల్‌తో, హైలైట్ చేస్తుందని తెలిపారు. ఓజోన్ పొరను రక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని,వ్యర్థాలను సరిగ్గా నిర్వహించి మరియు రీసైకిల్ చేయడం,ఓజోన్ రక్షణ కోసం భారీ ఎత్తున చెట్లను నాటడం మరియు ఓజోన్ భద్రత గురించి అందరికీ అవగాహన కల్పించాల్సిన బాధ్యత మన పై ఉందని అన్నారు. అనంతరం విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఐ డి ఏ వైద్య బృందాన్నిఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రెటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఐడిఏ సభ్యులు డాక్టర్ శ్రీ వల్లి , డాక్టర్ సాయి కార్తీక్, వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, క్యాంపస్ ఇన్చార్జి మూర్తి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు టి తేజేశ్వరరావు, డి అశ్విని మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజా రక్షణలో సర్పవరం పోలీసులు.



కాకినాడ సెప్టెంబర్ 16 కాకినాడ జిల్లా ఎస్పీ జి బిందు మాధవ్ ప్రత్యేక ఆదేశాల మేరకు.. కాకినాడ ఉపవిభాగ సహాయ పోలీసు సూపరింటెండెంట్ పాటిల్ దేవరాజ్ మనీష్ పర్యవేక్షణలో సర్పవరం పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ బి. పెద్దిరాజు సర్పవరం పోలీస్ బృందంచే నిందితుడిని అరెస్టు చేసి అతని వద్ద నుంచి వాహనాలను రికవరీ చేశారు. సర్పవరం సబ్-ఇన్‌స్పెక్టర్ పీ. శ్రీనివాస్ కుమార్, సర్పవరం పోలీసులు సామర్లకోట మండలం పండ్రవాడ గ్రామానికి చెందిన పెంకే తేజాను అరెస్టు చేసి అతని వద్ద నుంచి సుమారు ?6,50,000/- విలువ చేసే 11 టూ-వీలర్ వాహనాలు రికవరీ చేశారు.ఈ ఆపరేషన్‌లో ప్రధాన పాత్ర పోషించిన క్రైమ్ సిబ్బంది హెచ్ సి లు సత్తిబాబు, రాజు, గణేష్, పిసిలు రవి, శ్రీనివాస్, అనిల్, చిన్న బాబు, కిషోర్ లను సి.ఐ. బి. పెద్ది రాజు ప్రత్యేకంగా అభినందించారు.

## సర్వప్రాణకోటి హితంగా సాగాలి !

తిరుమల,సెప్టెంబర్16): సమస్తమూ శుభంగా సుఖంగా ఉండాలన్న అభిలాషను మన సనాతన ధర్మం ప్రస్ఫుటం చేస్తుంది. నలుదిశలా జ్ఞానకాంతులు ప్రసరించినప్పుడు, మనిషిలో ఆ తేజం ప్రతిఫలిస్తుంది. అటువంటి వికాసాన్నే అతడు ఆహ్వానించాలి. సానుకూల దృక్పథాన్ని అలవరచుకుంటే- మనసులో స్వార్థానికి, ద్వేషానికి తావు ఉండదు. కాలం ఇచ్చే అవకాశాల్ని అందిపుచ్చుకోవాలే తప్ప, సాటివారివి దోచుకోకూడదు. అదే విశ్వహిత కాంక్ష. సర్వ ప్రాణికోటికీ నేను మిత్రుణ్ని అని తెలిసినవాడు శాంతి పొందుతాడు' అని శ్రీకృష్ణ ఉవాచ. 'నాకు వారంతా తెలుసు' అనే అహంభావం కాదు, 'వారందరికీ నేను తెలుసు' అనుకోవడంలోఎంతో సంతోషం ఉంటుంది. నిస్వార్థమైన ప్రేమ గల హృదయ కవాటాలు ఎప్పుడూ తెరుచుకునే ఉంటాయి. అసంఖ్యాక మిత్రుల్ని అవి ఆహ్వానిస్తాయి. నాలుగు మంచి మాటల వల్ల పోయేదేముంది- అహం తప్ప! బాధాతప్త హృదయానికి ఊరట కలిగించేది స్నేహస్పర్శ ఒక్కటే. అది ఆర్ద్రమైన్ర సానుభూతికి స్పష్టమైన సంకేతం. అటువంటి విజయం మెచ్చుకోలు నిరంతర విజయ పరంపర కలిగిస్తాయి.!శ్రీకృష్ణ పరమాత్మ గోవర్ధన గిరిని తన చిటికెన వేలితో ఎత్తి పట్టుకున్నప్పుడు, అక్కడి జనమంతా నిశ్చింతగా ఆ పర్వతం కిందకు వెళ్లి తలదాచుకున్నారు. అది తమమీద పడుతుందని అనుమానించినవారు బయటే ఉండిపోయి, ఇంద్రుడు సృష్టించిన రాళ్లవాన బారినపడ్డారు.

## డొక్కా సీతమ్మ కాంటీన్ లో పేదలకు అన్నదానం

కాకినాడ సెప్టెంబర్ 16:జగ్గంపేట నియోజకవర్గం జగంపేట టౌన్ పాత పోలీస్ స్టేషన్ ఆవరణలో తుమ్మలపల్లి సత్యనారాయణ భూపతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మరియు జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో డొక్కా సీతమ్మ కాంటీన్ నిర్వహించారు. ఈరోజు ఈ కార్యక్రమాన్ని జనసేన నాయకులు ప్రారంభించి పేదలకు అన్నం వడ్డించారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు మాట్లాడుతూ అందరికీ అన్నం పెట్టే డొక్కా సీతమ్మను మా పవన్ కళ్యాణ్ ఆదర్శంగా తీసుకుంటే మా నాయకుడు తుమ్మలపల్లి రమేష్ పవన్ కళ్యాణ్ గారిని స్ఫూర్తి గా తీసుకుని తన సొంత ఖర్చులతో ప్రతి మంగళవారం నిర్విరామంగా డొక్కా సీతమ్మ క్యాంటీన్ నిర్వహిస్తున్నారని, సేవా కార్యక్రమాలను చేస్తున్నారని అన్నారు. ఈరోజు డొక్కా సీతమ్మ కాంటీన్ ద్వారా సుమారు 500 మందికి అన్నదానం నిర్వహించారు.ఈ కార్యక్రమం లో మాదారపు వీరబాబు, కురుమల్ల నాగేశ్వరావు, సత్తి సోమరాజు, గంధం శ్రీను, అంకం ఓం కృష్ణ, అడబాల వీరబాబు, రామకుర్తి శ్రీమన్నారాయణ, యర్రా సాయి డ్రిల్ మాస్టారు, గవర ఆనందరావు, కోన బాబ్జి, గోకాడ తాతరావు తదితరులు పాల్గొన్నారు.



## కదిరిలో నిర్వహించే సేవా పక్షోత్సవాలు విజయవంతం చేయండి

కదిరి సెప్టెంబర్ 16: ఈరోజు కదిరి పట్టణంలో భారతీయ జనతా పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో సేవా పక్షోత్సవాలకు సంబంధించి సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది, నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకొని ఈ నెల 17వ తేదీ తేదీ నుంచి అక్టోబర్ 2 గాంధీ జయంతి వరకు ఈ సేవా పక్షోత్సవాలను నిర్వహించడం జరుగుతుంది, ముఖ్యంగా రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయడం,అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయడం మోడీ డాక్యుమెంట్రీ ప్రదర్శన,పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జీవిత చరిత్ర మరియు ఆత్మ నిర్భర్ భారత్ పై సెమినార్లను మరియు స్వదేశీ వస్తువుల ప్రచారం నిర్వహించడం గురించి ప్రజలకు తెలియజేయాలని తీర్మానించడం జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర మాజీ కార్యవర్గ సభ్యులు తలపుల గంగాధర్ , జిల్లా సేవా పక్షోత్సవాలు కన్వీనర్ కసెట్టి రామ్మోహన్ , బిజెపి నాయకులు కడపల సోమశేఖర్ రెడ్డి పట్టణాధ్యక్షుడు పీట్ల రామకృష్ణ , మార్కెట్ యార్డ్ బోర్డ్ డైరెక్టర్ షేక్ సమీవుల్లా , బార్ ఇంతియాజ్ , అశోక్ బాబు , కొత్త రమేష్ బాబు , కృష్ణవేణి అమ్మ, కిష్టప్ప , గోవర్ధన్, వెంకటేష్ నాయక్, బుడదల హరీష్ బాబు, శీను, నారాయణ, తదితరులు పాల్గొన్నారు



## క్యూఆర్ కోడ్ ఆధారిత స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ

అచ్చుతాపురం,సెప్టెంబర్16 :మండలం లోని మడుతూరు గ్రామంలో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉమ్మడి విశాఖ జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి మోటూరు శ్రీవేణి మాట్లాడుతూ పాత రేషన్ కార్డులు స్థానంలో ప్రభుత్వం క్యూఆర్ కోడ్ తో ఉన్న స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేపట్టిందని,ప్రభుత్వం పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు కొన్ని వేల కోట్లు సబ్సిడీ భరిస్తూ బియ్యం, పంచదార,గోధుమలు మొదలైన సరుకులను తక్కువ ధరలకు అందిస్తుంటే కొంతమంది దళారులు వాటిని ప్రజలనుండి తక్కువ ధరలకు కొని తిరిగి అధిక ధరలకు మార్కెట్లో అమ్ముతున్నారని,ఈ అక్రమాలను చెక్ పెట్టడం కోసం ప్రభుత్వం క్యూఆర్ కోడ్ తో రేషన్ కార్డులు తీసుకురావడం జరిగిందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ రెవెన్యూ అధికారి నాయుడు, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు సచివాలయ సిబ్బంది కూటమి నాయకులు శనివాడ ఆనందరావు, పిల్లా వరలక్ష్మి ,నీరుకొండ సంతోష్, బలిరెడ్డి శ్రీనివాసరావు, శనివాడ చిన్ని ,కర్రి అప్పలరాజు,నందారపు నారాయణరావు శనివాడ గోవింద, కొత్తపల్లి సన్యాసినాయుడు, నడుపూరు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా జరిగిన ఆరోగ్య శాఖామంత్రి సత్య కుమార్ యాదవ్ జన్మదిన వేడుకలు

ధర్మవరం సెప్టెంబర్ 16 పట్టణంలోనిఎన్డీఏ కార్యాలయంలో ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ జన్మదినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొని మంత్రివర్యుల ఫోటోకు పూలమాలలు వేసి, కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. వేడుకల భాగంగా సామాజిక సేవా కార్యక్రమాలు కూడా చేపట్టి, ఎన్డీఏ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో బీజేపీ కార్యకర్తలు ప్రజలకు భోజనం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ, రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ధర్మవరం నియోజకవర్గ అభివృద్ధికి అనేక కార్యక్రమాలు తీసుకొచ్చారని, ప్రజలతో అనుబంధాన్ని పెంపొందిస్తూ ఎల్లప్పుడూ అభివృద్ధి మరియు సంక్షేమం కోసం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఆయన ఆశీస్సులతో ధర్మవరం మరింత అభివృద్ధి చెందుతుందన్న విశ్వాసం వ్యక్తం చేశారు. అలాగే రాష్ట్ర ప్రజలకు, ముఖ్యంగా ధర్మవరం నియోజకవర్గ ప్రజలకు అభివృద్ధి దిశలో దారిచూపుతున్న సత్యకుమార్ యాదవ్ సేవలు అపూర్వమైనవని, ప్రజా సమస్యల పరిష్కారం, వైద్య రంగంలో పురోగతి, యువతకు అవకాశాల కల్పన వంటి అంశాలలో ఆయన కృషి అందరికీ ఆదర్శమని తెలిపారు. ఇలాంటి నాయకుడు మనకు దొరకడం అదృష్టకరమని, ఆయన ఆశీస్సులతో ధర్మవరం ప్రజలు ముందుకు సాగుతున్నారని అన్నారు. జన్మదినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరూ మంత్రివర్యుల పట్ల గౌరవం, అభిమానాన్ని వ్యక్తం చేస్తూ, ఆయన నిరంతరం ప్రజాసేవలో విజయవంతం కావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పలువురు నాయకులు మాట్లాడుతూ ? సత్యకుమార్ యాదవ్ రాష్ట్ర రాజకీయాల్లో ఒక నూతన దిశను చూపిస్తూ, సమాజంలోని అన్ని వర్గాల అభివృద్ధికి కృషి చేస్తున్నారు. మంత్రివర్యుల పుట్టినరోజు ప్రతి కార్యకర్తకు ప్రేరణ కలిగించే రోజు అని అభిప్రాయపడ్డారు.



## ధర్మవరం పట్టణంలో బ్యాంకింగ్ ఉచిత శిక్షణ అర్హత పరీక్షలు విజయవంతం

### ఒంటేరు శ్రీనివాసులు రెడ్డి పిలుపు




ధర్మవరం సెప్టెంబర్ 16 : యువత తమ జీవితంలో ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని దాన్ని సాధించేంతవరకు విశ్రమించకూడదని ఉపాధ్యాయ సంఘాల గౌరవ సలహాదారు, సంస్కృతి సేవా సమితి రాష్ట్ర కార్యదర్శి ఒంటేరు శ్రీనివాసులు రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ధర్మవరం పట్టణంలోని ప్రభుత్వ కే.హెచ్. డిగ్రీ కళాశాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ జన్మదిన పురస్కరించుకుని, సంస్కృతి సేవా సమితి ఆధ్వర్యంలో గురు రాఘవేంద్ర బ్యాంకింగ్ కోచింగ్ సెంటర్ (నంద్యాల) సహకారంతో 120 మంది విద్యార్థులకు బ్యాంకింగ్ ఉచిత శిక్షణ అర్హత పరీక్షలు నిర్వహించబడ్డాయి.ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మాట్లాడిన ఒంటేరు శ్రీనివాసులు రెడ్డి, జాతి నిర్మాణంలో యువత కీలక పాత్ర వహించాలన్నారు. అపజయం ఎదురైన సందర్భాల్లో నిరుత్సాహపడకుండా, మేధావుల చరిత్రను అధ్యయనం చేసి ప్రేరణ పొందాలని సూచించారు. తరువాత అర్హత పరీక్షలో పాల్గొన్న విద్యార్థినులకు ప్రవేశ పత్రాలను పంపిణీ చేశారు. ప్రతిభా ఆధారంగా అర్హులైన విద్యార్థులను ఎంపిక చేసి, వారిని నంద్యాలలోని గురు రాఘవేంద్ర బ్యాంకింగ్ కోచింగ్ సెంటర్లో శిక్షణ పొందేలా అవకాశం కల్పిస్తామని తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు మంత్రి సత్యకుమార్ యాదవ్ చేతుల మీదుగా ప్రవేశ పత్రాలు త్వరలోనే అందజేస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు, కళాశాల ప్రిన్సిపల్ ప్రభాకర్ రెడ్డి, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఓబులేష్, పట్టణ అధ్యక్షులు చంద్ర, రూరల్ అధ్యక్షులు చంద్ర, ఉట్ల నరేంద్ర, కళాశాల సిబ్బంది, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.


## మంత్రి పుట్టినరోజు అనాధ ఆశ్రమం లో అన్నదానం వృద్దులకు దుప్పట్లు పంపిణీ

ధర్మవరం సెప్టెంబర్ 16 ధర్మవరంనియోజకవర్గం అభివృద్ధి రాష్ట్ర ప్రజలకు, ముఖ్యంగా ధర్మవరం నియోజకవర్గ ప్రజలకు అభివృద్ధి దిశలో దారిచూపుతున్నరాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వై. సత్యకుమార్ యాదవ్ జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ మంగళవారం ధర్మవరం మండలం గొట్లూరు అనాధ ఆశ్రమం లో బీజేపీ నాయకులు జి. ముత్యాల గౌడ్ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో బీజేపీ నాయకులు డోలా రాజా రెడ్డి అంబటి సతీష్ కుమార్,ఓమ్ కార్ గౌడ్, రమణా రెడ్డి, శంకర్ చంద్ర, ఒంటెరు శ్రీ నివాస రెడ్డి, చరణ్ రెడ్డి, గిరి, ఆదిరెడ్డి, సత్య, ఈశ్వర్, సాయి తదితరులు బీజేపీ అభిమానులు, మిత్రులు పాల్గొన్నారు. ఈ సందర్బంగా జి. ముత్యాలు గౌడ్ మాట్లాడుతూ మంత్రి పుట్టినరోజు అన్నదానం చేయడం అపూర్వమైనదని ప్రజా సమస్యల పరిష్కారం, వైద్య రంగంలో పురోగతి, యువతకు అవకాశాల కల్పన వంటి అంశాలలో ఆయన కృషి అందరికీ ఆదర్శమని తెలిపారు. ఇలాంటి నాయకుడు మనకు దొరకడం అదృష్టకరమని ఆయన ఆశీస్సులతో ధర్మవరం ప్రజలు ముందుకు సాగుతున్నారని అన్నారు. జన్మదినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరూ మంత్రివర్యుల పట్ల గౌరవం, అభిమానాన్ని వ్యక్తం చేస్తూ, ఆయన నిరంతరం ప్రజాసేవలో విజయవంతం కావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పలువురు నాయకులు మాట్లాడుతూ సత్యకుమార్ యాదవ్ రాష్ట్ర రాజకీయాల్లో ఒక నూతన దిశను చూపిస్తూ, సమాజంలోని అన్ని వర్గాల అభివృద్ధికి కృషి చేస్తున్నారు. మంత్రివర్యుల పుట్టినరోజు ప్రతి కార్యకర్తకు ప్రేరణ కలిగించే రోజు అని అభిప్రాయపడ్డారు.ఆశ్రమం నిర్వాహకులు, సీనియర్ జర్నలిస్ట్ ఎల్. పి. చంద్ర మంత్రి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.



## గోపాలపట్నం ఎస్సీ కాలనీలో వృద్ధుడి హత్య

విశాఖపట్నం, సెప్టెంబర్ 16 :గోపాలపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎల్లపువానిపాలెం ఎస్సీ కాలనీలో దారుణ హత్య జరిగింది. స్థానికుడు అలమండ నితీష్ (23) అదే కాలనీలో నివసిస్తున్న బిశెట్టి పరదేశి (75)పై బండరాయితో దాడి చేసి హత్య చేశాడు.వృద్ధుడిని రక్షించడానికి ప్రయత్నించిన స్థానికులను కూడా నిందితుడు బెదిరించినట్లు సమాచారం. ఘటనపై స్పందించిన పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. క్లూస్ టీమ్ సంఘటన స్థలానికి చేరుకుని ఆధారాలు సేకరిస్తోంది.



## మిస్టరీ మరణాలు గుట్టు తేలేనా

### అంతు చిక్కని ఆ నలుగురి మరణాలు

తిరుపతి,సెప్టెంబర్16: తిరుపతి జిలలా పాకాల అడవిలో బయటపడిన మృతదేహాలు స్థానికంగా కలకలం రేపిన విషయం తెలిసిందే. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. పాకాల మండలం గాదంకి టోల్‌ప్లాజా సమీపంలోని అడవిలో 2 మృతదేహాలు లభ్యమైనట్లు- తెలిపారు. అయితే.. మృతదేహాల పక్కనే 2 గోతులు తీసి పూడ్చిన ఆనవాళ్లు ఉన్నట్లు- పేర్కొన్నారు. ఆ రెండు గోతుల్లో చిన్నారుల మృతదేహాలు ఉన్నట్లు- అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. చిన్నారులను పాతిపెట్టిన చోట మంగళవారం తవ్వకాలు జరపనున్నట్లు- పోలీసులు వెల్లడించారు. తిరుపతి సమీపంలోని పాకాల అడవిలో ఈనెల 14న మృతదేహాలను పోలీసులు గుర్తించారు. అందులో ఓ మృతదేహం పాండిచ్చేరికి చెందిన కలై సెల్వన్‌దే అని తేలింది. అదే ప్రదేశంలో లభించిన మృతదేహాలను అతడి వదిన జయమాలిని, ఆమె ఇద్దరు కుమార్తెలవని గుర్తించారు. నలుగురి మరణాలను హత్యలుగా పోలీసులు భావిస్తున్నారు.

కాగా, మృతురాలు తన భార్య అంటూ.. వెంకటేశన్ అనే వ్యక్తి పోలీసులను ఆశ్రయించాడు. హత్యలకు వివాహేతర సంబంధమే కారణంగా పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. పాకాల అడవిలో బాగా కుళ్లిన స్థితిలో మృతదేహాలు బయటపడ్డాయి. పశువుల కాపర్లు మృతదేహాలను చూసి, పోలీసులకు సమాచారం అందించారు. వారు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. అక్కడ ఓ వ్యక్తి మృతదేహం చెట్టుకు వేలాడుతుండగా, పక్కనే వస్త్రం కప్పి ఉన్న మహిళ శవం ఉంది. ఆ పక్కనే మరో రెండు గోతులు తీసి పూడ్చిపెట్టిన ఆనవాళ్లూ కనిపించాయి. అందులో చిన్నారుల మృతదేహాలు ఉండొచ్చని అనుమానిస్తున్నారు. గుంతలు తవ్వేందుకు ఉపయోగించిన పార సమీప చెట్లపొదల్లో లభ్యం అయ్యాయి. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. అయితే వారి మరణాలకు గల కారణాలు ఇంకా తెలియరాలేదు.

# రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు మంత్రాలయం విద్యార్థి ఎంపిక.

మంత్రాలయం(విజయసా రథి):మంత్రాలయం జడ్పీ ఉన్నత పాఠశాల



విద్యార్థిని రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు వ్యా యామ ఉపాధ్యాయుడు నరసింహరాజు, రవీంద్ర తెలిపారు. 9వ తరగతి విద్యార్థిని అక్షయ రైడింగ్‌లో చక్కగా రాణించి కర్నూలు జిల్లా జట్టుకు ఎంపికైనట్లు వెల్లడించారు. ఈనెల 22న ఎన్టీఆర్ జిల్లాలో రాష్ట్రస్థాయి పోటీలు జరగనున్నాయని పేర్కొన్నారు. పోటీలలో జిల్లా తరఫున ఆడే జట్టులో మంత్రాలయం విద్యార్థి అక్షయ ఉండడం పాఠశాలకు శుభ సూచకం అని అన్నారు. విద్యార్థి కబడ్డీ పోటీలలో రాష్ట్రస్థాయిలో కూడా రాణించి జాతీయస్థాయిలో కూడా రాణించడానికి వ్యాయామ ఉపాధ్యాయులు రవీంద్ర నరసింహ రాజులు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు. విద్యార్థిని ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుల్తానా వరలక్ష్మి ఉమామహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# హుండీల లెక్కింపుకు తరలిన స్త్రీ శక్తి



.మంత్రాలయం(విజయసారథి):మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం హుండీల లెక్కింపునకు తెలంగాణ కర్ణాటక ఆంధ్ర రాష్ట్రాల నుండి స్త్రీ శక్తి కదలి వచ్చింది. ఆయా రాష్ట్రాలలో ఉచిత బస్సు సర్వీసు ఉండడంతో అధిక సంఖ్యలో మహిళా భక్తులు హుండీ లెక్కింపునకు తరలివచ్చారు. ఉచిత బస్సు లేని సమయాలలో కూడా సేవాభావంతో స్వామివారి సేవకు తరలి వచ్చామని నంద్యాల జిల్లా కేంద్రానికి చెందిన శ్రీ బాలాజీ సేవా ట్రస్ట్ ఆర్గనైజర్లు లీలా పరమేశ్వరి, శివమ్మ తెలిపారు.

# ఆముదాలవలస మున్సిపాలిటీలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన



ఆముదాలవలస(విజయ సారథి):ఆమదాలవలస నియోజకవర్గంలో ఆమదాలవలస మున్సిపాలిటీలో రవికంటి పేట గ్రామం లో శాసనసభ్యులు, రాష్ట్ర పియుసి చైర్మన్ కూన రవికుమార్ మంగళవారం ఆముదాలవలస మున్సిపాలిటీ పరిధిలోని 8, 18, 19, 20, 21 వార్డుల్లో మొత్తం రూ. 74 లక్షల బీపీఎస్ / బీఆర్ఎస్ నిధులతో చేపట్టబోయే సిసి రోడ్లు మరియు డ్రెయినేజీ కాలువల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ప్రజల అవసరాలను గుర్తించి, మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోంది. ప్రతి వార్డులో ప్రజలకు మంచి రోడ్లు, పారిశుద్ధ్య సదుపాయాలు అందించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నాం. ఈ పనులు పూర్తయిన తర్వాత ప్రజలకు వార్డుల్లో రవాణ సౌకర్యం , పారిశుద్ధ్యం మెరుగవుతుంది, మురికి నీటి నిలువు సమస్యలు తలెత్తకుండా ఉంటాయి" అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కూటమి ముఖ్య నాయకులు మాజీ మున్సిపల్ చైర్మన్ తమ్మినేని గీతా విద్యాసాగర్, జనసేన ఇంచార్జ్ పి రామ్మోహన్ తెదేపా పట్టణ అధ్యక్షుడు ఎస్.మురళి పిఎసిఎస్ చైర్మన్ మాధవి , నారాయణపురం ప్రాజెక్ట్ చైర్మన్ సనపల డిల్లేశ్వరరావు,పార్టీ కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు ప్రజలు అధిక సంఖ్యలోపాల్గొన్నారు.

# శ్రీ మఠం హుండీ ఆదాయం 3 కోట్ల 50 లక్షలు

**శ్రీ మఠం హుండీ లెక్కింపు పూర్తి**

**హుండీల లెక్కింపులో బాలాజీ సేవా ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు**

**మేనేజర్లు ఎస్ కె శ్రీనివాస్ రావు,వెంకటేష్ జోషి ఆధ్వర్యంలో లెక్కింపు కార్యక్రమం**



మంత్రాలయం(విజయసారథి):మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం సెప్టెంబర్ నెల 27 రోజులకు సంబంధించిన హుండీ లెక్కింపు కార్యక్రమం మంగళవారం ఉదయం ప్రారంభించగా సాయంత్రానికి పూర్తి అయినట్టుశ్రీ మఠం మేనేజర్లు ఎస్ కె శ్రీనివాస్ రావు,వెంకటేష్ జోషి ఒక ప్రకటనలో తెలియజేశారు. హుండీ లెక్కింపు వివరాలు శ్రీ మఠం అధికారులు వెల్లడిస్తు రూ .3,39,12,143 నగదు రూపంలో రూ.11,05,000 చిల్లర నాణేల రూపంలో వచ్చినట్లు శ్రీ మఠం అధికారులు తెలిపారు.నగదు,నాణేల రూపంలో మొత్తం కలిపి రూ .3,50,17,143 రూపాయలు రాగా, బంగారు 138 గ్రాములు, వెండి 950 గ్రాములు వచ్చిందని తెలిపారు. లెక్కింపు పూర్తి అయిన తర్వాత నగదు చిల్లర నాణేలను స్థానిక బ్యాంకులలో జమ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ధార్మిక అధికారి శ్రీపతి ఆచార్, సహాయ మేనేజర్ ఐపి నరసింహమూర్తి,శ్రీ మఠం ఇంజినీర్ సురేష్ కోణాపుర్, సూపరిండెంట్ పురానిక్ అనంత స్వామి, దేవాదాయ శాఖ అధికారులు, శ్రీ మఠం సెక్యూరిటీ సిబ్బంది, సేవాకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# కలిశెట్టి అప్పలనాయుడు గారిని మర్యాదపూర్వకంగా కలుసుకున్న అరుణ్ కుమార్ త్రెడ్స్ ఐటి ప్రతినిధి

శ్రీకాకుళం(విజయసారథి):విజయనగరం జిల్లా మెంబర్ అఫ్ పార్లమెంటరీ కలిశెట్టి అప్పలనాయుడు ని త్రెడ్స్ ఐటి ప్రతినిధి అరుణ్ కుమార్ క్యాంపు కార్యాలయం రణస్థల ములో కలుసుకున్నారు శ్రీకాకుళం జిల్లా విజయనగరం జిల్లాలో ఎంటర్ప్రైడినరీ స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ ర్యాంపు ఎమ్మెస్ ఎం ఇ ద్వారా ఆంధ్ర రాష్ట్రం ప్రతిష్టాత్మకంగా నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రివర్యులు ప్రతి ఇంట్లో ఒక వ్యాపారవేత్త ఉండాలి అనే లక్ష్యంతో చేయుచున్నటువంటి ఈ కార్యక్రమం వివరాలను ఎంపీ కి తెలియచేశారు ఆయా ప్రాంతాలలో ఉన్నటువంటి మొబలైజేషన్ ఇబ్బందులను వారి దృష్టిలోనికి తీసుకొచ్చారు పార్లమెంటరీ పరిధిలో ఉన్న ప్రతి ఒక్క ప్రాంతానికి మహిళలు యువత వ్యాపారవేత్తలు ఈ అవకాశం సద్వినియోగపరుచుకునేటట్లుగా పత్రికా ముఖంగా సోషల్ మీడియా ప్రచారం చేయాలని ఎంపీ తెలియజేశారు ఈ సందర్భంగా వారిని మర్యాదలతో సత్కరించారు ఈ కార్యక్రమంలో రాజు పవన్ గౌతమ్ జక్కయ్య టీమ్ మెంబర్స్ పాల్గొన్నారు.



# ఎమ్మెల్సీ జయమంగళ రాజీనామా కేసు

**మండలి ఛైర్మన్‌కు హైకోర్టు షాక్**

**ఖర్చుల కింద పదివేలు జమ చేయాలని ఆదేశాం**

అమరావతి,సెప్టెంబర్16 ఎమ్మెల్సీ జయమంగళ వెంకట రమణ రాజీనామా ఆమోదించాల ంటూ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ నేపథ్యంలో శాసన మండలి చైర్మన్ తరపు న్యాయవాదికి మంగళవారం ఏపీ హైకోర్టు షాక్ ఇచ్చింది. పిటిషన్‌కు కౌంటర్ దాఖలు చేసేందుకు సమయం ఇవ్వాలంటే అందుకు ఖర్చుల కింద రూ.10వేలు చెల్లించాలంటూ సదరు న్యాయవాదిని ఈ కేసు విచారిస్తున్న జస్టిస్ రామకృష్ణ ప్రసాద్ ఆదేశించారు. బుధవారం సాయంత్రం 5 గంటల లోపు లీగల్ సర్వీస్ అథారిటీకి ఈ నగదు చెల్లింపులు జరగాలంటూ శాసన మండలి చైర్మన్ తరపు న్యాయవాదికి స్పష్టం చేశారు. జయవ ంగళవెం కట రమణ..తొలుత టీడీపీ తరఫున ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. అయితే 2019 ఎన్నికల్లో వైసీపీ అధికారంలోకి వచ్చింది. దీంతో ఆయన ఆ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఆ కొద్ది నెలలకు ఆయనకు ఎమ్మెల్సీ పదవి కేటాయించి.. శాసన మండలికి పంపారు. అనంతరం తనకు విలువ ఇవ్వడం లేదంటూ 2024, నవంబర్‌లో తన ఎమ్మెల్సీ పదవితోపాటు- వైసీపీకి ఆయన రాజీనామా చేశారు. ఆ లేఖను శాసన మండలి చైర్మన్ కె. మోషేన్ రాజుకు స్వయంగా అందజేశారు. కానీ ఆ లేఖను చైర్మన్ ఆమోదించ లేదు. ఈ నేపథ్యంలో తన రాజీమానా లేఖను ఆమోదించేలా శాసన మండలి చైర్మన్‌ను ఆదేశించాలంటూ జయమంగళ వెంకట రమణ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ నేపథ్యంలో తమకు కొంత సమయం ఇవ్వాలంటూ శాసన మండలి చైర్మన్ తరఫు న్యాయవాది కోర్టుకు కోరారు. ఇప్పటికే చాలా సమయం ఇచ్చామని.. మరింత సమయం అంటే ఎలా అంటూ జస్టిస్ రామకృష్ణ ప్రసాద్ తీవ్ర అసహనం వ్యక్తంచేశారు. మరింత సమయం అంటే.. ఖర్చుల కింద రూ. 10 వేలు చెల్లించాలంటూ సదరు న్యాయమూర్తిని ఆదేశించారు. ఈ కేసు తదుపరి విచారణను శుక్రవారానికి వాయిదా వేశారు.

# కోట్లల్లో ఆదాయం వస్తున్నా తిప్పలే

**సామాన్యులకు సకాలంలో దక్కని దర్శనం**

**విఐపిల సేవలో తరిస్తున్న పాలకవర్గం**

తిరుమల,సెప్టెంబర్16: ఎవరు అధికారంలోకి వచ్చినా సామాన్య భక్తుల పేరు చెప్ప, విఐపిల సేవల్లో టిటిడి తరిస్తోంది. భగవంతుడికి -భక్తుడికి మధ్యన టిటిడి గీత గీసింది. అదేపనిగా విఐపిలు రావడం,వారికి సమయంకేటాయించడం పరిపాటిగా మారింది. తిరుమలకు సంబంధించిన అనేక విషయాలను మాజీ ప్రధాన అర్చకులు రమణదీక్షితులు, మాజీ ఇవోలు గతంలో లేవనెత్తిన అంశాలను మూలన పడేశారు. రాజకీయంగా వాడుకోవడం ద్వారా సమస్యను గత టిడిపి ప్రభుత్వం తప్పుదోవ పట్టించింది. జగన్ ఐదేళ్ల పాలనలో అదే జరిగింది. ఇప్పుడుమళ్లా టిడిపి పాలనలోనూ అదే జరుగుతోంది. తిరుమల సమస్యలపై చర్చించకుండా కేవలం పక్కదోవ పట్టించే విధంగా వ్యవహరించరాదు. ఇదో రకంగా స్వామి భక్తులను అవమానించడం తప్ప మరోటి కాదు. సమస్యను లేవనెత్తితే చర్చించే ధైర్యం చేయలేక పోయారు. ప్రపంచ ప్రఖ్యాత అధ్యాత్మిక క్షేత్రమైన తిరుమల, తిరుపతి దేవస్థానం (టిటిడి) స్వార్థపూరిత రాజకీయాలకు రణక్షేత్రంగా మారడం అవాంఛనీయం. ప్రజాసేవయే పరమావధిగా ఏర్పాటైన టిటిడి పాలక మండలి తర్వాత తర్వాత కాలంలో రాజకీయ నాయకులకు అధ్యాత్మిక విడిదిగా మారిపోయింది. అన్యమత ప్రచారాలు జరుగుతున్నా తేలికగా తీసుకున్నారు. గతంలో తిరుమల సంపదతో పేదలకు అత్యాధునిక వైద్య సేవలు, ఉన్నత విద్యాసముపార్జన చేసేందుకు వీలుగా విద్యా సంస్థలు నెలకొల్పి మానవ సేవే ప్రధానమని చాటారు. జంతు సంపదను, వృక్ష సంపదను పరిరక్షించేందుకు చర్యలు చేపట్టి పర్యావరణహితానికీ కృషి సల్పారు. అలాంటి విశిష్టత ఉన్న తిరుమల, తిరుపతి దేవాలయాలు ఇప్పుడు రాజకీయ నేతల స్వార్థ ప్రయోజనాలకు వేదికగా మారిపోవడం దురదృష్టకరం. గతంలో అర్చకులు, సిబ్బంది సంక్షేమం కోసమంటూ ఏర్పాటు చేసిన ధార్మిక పరిషత్‌ను తర్వాత కాలంలో ఎత్తివేశారు. కోటానుకోట్ల సంపదపైనా, బంగారు, వజ్ర తదితర ఆభరణాల నిర్వహణపైనా ప్రభుత్వ జవాబుదారీతనం, పారదర్శకతపై ఎలాంటి చర్యలు తీసుకున్నారో భక్తకోటికి తెలియచేయాలి. కోట్లాది రూపాయల సంపాదన పోగుపడుతున్నా అవన్నీ ఎక్కడికి పోతున్నాయో..సరైన రీతిలో వెచ్చిస్తున్నారో తెలియడం లేదు. భక్తులకు సకల సౌకర్యాలు కల్పించాల్సింది పోయి వారి దర్శనానికే ఇబ్బంది పడాల్సిన పరిస్థితులు తెచ్చారు. గంటలు, రోజులు తరబడి క్యూలైన్లలో పడిగాపులు పడుతుంటే, విఐపిలు స్వేచ్ఛగా, సులువుగా దర్శనం చేసుకుని వెళుతున్నారు. వీటిని సరిదిద్దుకుని ముందుకు సాగాల్సిన అసవరం ఉంది.

# రాష్ట్ర వ్యాప్తంగా వెయ్యి ఆలయాల నిర్మాణం

**23న బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ**

**బ్రహ్మోత్సవాల్లో సిఫార్సు లేఖల దర్శనాలు రద్దు**

**24 చంద్రబాబు దంపతులు శ్రీవారికి పట్టువస్త్రాల్ర సమర్పణ**

**ఇస్రో సహకారంతో భక్తుల సంఖ్యను గణనకు నిర్ణయం**

**టిటిడి పాలకమండలి పలు కీలక నిర్ణయాలు**

తిరుమల,సెప్టెంబర్16: రాష్ట్ర వ్యాప్తంగా వెయ్యి ఆలయాలను నిర్మించాలని తితిదే ధర్మకర్తల మండలిలో నిర్ణయించారు. ఒక్కో అసెంబ్లీ స్థానంలో 6 ఆలయాల వరకు నిర్మిస్తామని తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు తెలిపారు. ధర్మకర్తల మండలి సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను ఆయన మీడియాకు వెల్లడించారు. మతమార్పిడుల కట్టడికి శ్రీవాణి ట్రస్టు నిధులతో ఆలయాలు నిర్మిస్తామన్నారు. ప్రధానంగా శ్రీవారి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై చర్చించినట్లు- తెలిపిన ఆయన.. తొలిసారిగా బ్రహ్మోత్స వాలను ఇస్రో పరిశీలిం చబోతున్నట్లు- చెప్పారు. ఈనెల 23న బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ జరుగుతుంది. 24 నుంచి అక్టోబరు 2 వరకు బ్రహ్మోత్సవాల నిర్వహణకు ఏర్పాట్లు- చేస్తున్నాం. ఈనెల 24న మీనలగ్నంలో ధ్వజారోహణం, అనంతరం సీఎం చంద్రబాబు దంపతులు శ్రీవారికి పట్టువస్త్రాలు సమర్పిస్తారు.

పది రోజులపాటు సిఫార్సు లేఖలపై వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు చేయబోతున్నట్లు వెల్లడించారు. ఈనెల 28న శ్రీవారి గరుడసేవకు 3 లక్షల మందికి పైగా వస్తారని అంచనా వేస్తున్నాం. చిన్నపిల్లలు తప్పిపోకుండా జియో ట్యాగింగ్ విధానం అమలు చేయబోతున్నాం అని బీఆర్ నాయుడు తెలిపారు. అంతకుముందు ఈవో అనిల్‌కుమార్ సింఘాల్, బోర్డు సభ్యులతో కలిపి శ్రీవారి బ్రహ్మోత్సవాల బుక్‌లెట్-2025ని బీఆర్ నాయుడు విడుదల చేశారు.తిరుమల శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలకు విస్తృత ఏర్పాట్లు- చేస్తున్నట్లు- టిటిడి ఛైర్మన్ బీఆర్ నాయుడు వెల్లడించారు. తిరుమల అన్నమయ్య భవన్ లో మంగళవారం చైర్మన్ అధ్యక్షతన టిటిడి పాలక మండలి సమావేశం జరిగింది. అనంతరం ఈ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను ఈవో అనిల్ కుమార్ సింఘాల్ తో కలిసి చైర్మన్ మీడియాకు వివరించారు. తిరుమలలో శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు సెప్టెంబర్ 24 నుండి అక్టోబర్ 2వ తేదీ వరకు జరుగనున్నాయి. భక్తుల సౌకర్యార్థం విస్తృతంగా ఏర్పాట్లు చేపడుతున్నామని అన్నారు. బ్రహ్మోత్సవాలలో భాగంగా సెప్టెంబర్ 24వ తేదీన రాష్ట్ర ప్రభుత్వం తరుపున ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వామివారికి పట్టు- వస్త్రాలను సమర్పిస్తారు. ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో పటిష్ట ఏర్పాట్లు- చేపడుతున్నాం. అదే రోజు రాత్రి 9 గంటలకు శ్రీవారు పెద్దశేష వాహనంలో ముఖ్యమంత్రి పాల్గొంటారు. సెప్టెంబరు 25వ తేదీన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిఏసి- 5 శ్రీ వెంకటాద్రి నిలయాన్ని ప్రారంభిస్తారు. అదేవిధంగా 2026వ సంవత్సరానికి సంబంధించిన క్యాలెండర్లు, డైరీలను ఆవిష్కరిస్తారని తెలిపారు. ఈ ఏడాది బ్రహ్మోత్సవాలకు ఇస్రో సహకారంతో శాట్ లైట్ ఆధారంగా భక్తుల సంఖ్యను గణన చేసేందుకు చర్యలు చేపట్టామని వివరించారు.

# ఆదానీ సిమెంట్‌కు భూ కేటాయింపులు రద్దు చేయాలి

**సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు డిమాండ్**

విశాఖపట్టణం,సెప్టెంబర్16(ఆర్ఎన్ఎ): పెదగంట్యాడలో అదానీ గంగవరం గ్రైడింగ్ సిమెంట్ యూనిట్‌కు భూ కేటాయింపులు, అనుమతులు రద్దు చేయాలని, జనావాసాలకు దూరంగా పరిశ్రమలు ఏర్పాటు- చేయాలని సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.జగ్గనాయుడు డిమాండ్ చేసారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్.కె.ఎస్.వి.కుమార్, వి.క్రిష్ణారావులతో కలిసి సిఐటియు జిల్లా కార్యాలయంలో మంగళవారం ప్రెస్‌మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా జగ్గనాయుడు మాట్లాడుతూ ... విశాఖ జిల్లా పెదగంట్యాడ మండలం సర్వే నెంబరు 97పి, 98,99పి, 101పి లో సుమారు 20ఎకరాల భూమిని ఆదానీ మెస్సర్స్ అంబూజా సిమెంట్స్ లిమి-టె-డ్‌కు గంగవరం సిమెంట్ గ్రైడింగ్ యూనిట్ ఏర్పాటు-కు కట్టబెట్టడానికి కూటమి ప్రభుత్వం సిద్ధపడుతోంది. ఇందుకు అక్టోబరు 8న ప్రజాభిప్రాయసేకరణ చేపడుతున్నట్లు- ఆంధప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి ప్రకటన విడుదల చేసింది. సాగరతీరం, స్టీల్‌ఎ÷-లాంట్, జనవాసాలకు మధ్య ఈ పరిశ్రమ ఏర్పాటు- వలన పెదగంట్యాడ, గాజువాక, గంగవరం ,మల్కాపురం పరిసర ప్రాంతాల్లో నివాసముంటు-న్న సుమారు 12 లక్షల మంది ప్రజల ఆరోగ్యాలకు, జీవరాసులకు హాని జరుగుతుంది. ఈ పరిశ్రమ వలన గాలి, నీరు, భూగర్భ జలాలు కలుషితమవుతాయి. శబ్ద కాలుష్యం పెరుగుతుంది. భారీ వాహన రాకపోకలు పెరిగి ప్రమాదాలు పెరుగుతాయి. ప్రాణనష్టం అధికమవుతుంది. ఈ ప్రాంతం గుండా ప్రతిరోజు కొన్ని వేలమంది ఉద్యోగులు, కార్మికులు, ప్రజలు ప్రయాణాలు సాగిస్తున్నారు. వీరికి రక్షణ వుండదు. ఈ పరిశ్రమకు కేటాయించదలచిన భూముల్లో వఅక్షాలు, కొన్ని రకాల వణ్యప్రాణులు కనుమరుగ వుతాయి. అదానీ ప్రయోజనాల కోసం 12 లక్షల మంది ప్రజలు, జీవరాసుల ప్రాణాలను ఫణంగా పెట్టడం అన్యాయం. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గార్లు వెంటనే జోక్యం చేసుకోవాలి. ఈ భూ కేటాయింపులు, అనుమతులు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అదానీ గంగవరం సిమెంటు- గ్రైడింగ్ పరిశ్రమ ఏర్పాటు-వలన అదనపు కాలుష్యం తప్ప ఈ ప్రాంత ప్రజలకు ఒరిగిందేమి లేదు. కేవలం 60 పర్మినెంటు-, 200మందికి కాంట్రాక్టు ఉపాధి మాత్రమే లభిస్తుంది.అది కూడా స్థానికులకు ఇస్తారన్న గ్యారంటీ-లేదు. అదానీ గంగవరం పోర్టు కాలుష్యం వలన ఇప్పటికే గంగవరం, గాజువాక, మల్కాపురం ప్రాంతాల ప్రజలు తీవ్ర రోగాల బారినపడుతున్నారు. ఇళ్లలోపలకు రసాయనాలు, దుమ్ము, పౌడరు వచ్చి చేరుతున్నాయి. మహిళలకు గర్భస్రావాలవుతున్నాయి. వయస్సులతో నిమిత్తం లేకుండా అన్ని తరగతుల ప్రజలు రోగాల బారినపడి ఆసుపత్రుల పాలవుతున్నారు. దీనికి తోడు ఆదానీ సిమెంటు- పరిశ్రమ వస్తే ఈప్రాంత ప్రజల జీవితాలు మరింత దుర్భరమవుతాయి.

అదానీకి తమ లాభాలు తప్ప ప్రజల ప్రయోజనాలు పట్టవని ఆచరణలో తేలిపోయింది. గంగవరం పోర్టు కాలుష్యంతో అపార్ట్‌మెంట్లు-, కాలనీల ప్రజలు, విద్యా సంస్థలు, వైద్య సంస్థలు నరకం చూస్తున్నారు. కాబట్టి 12 లక్షల మంది ప్రజలకు హానిచేసే అదానీ గంగవరం సిమెంట్ గ్రైడింగ్ యూనిట్‌కు ఎటు-వంటి అనుమతులు ఇవ్వరాదని, భూ కేటాయింపులు, ప్రజాభిప్రాయ సేకరణ రద్దు చేయాలని కూటమి ప్రభుత్వాన్ని సిపిఎం డిమాండ్ చేస్తున్నది. లేనిపక్షంలో ప్రజాందోళన తప్పదని హెచ్చరించారు. గాజువాక నియోజకవర్గం పెదగంట్యాడ, మల్కాపురం, గంగవరం ప్రజలు ఆందోళనకు సన్నద్ధం కావాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.

PRINTED, EDITED, PUBLISHED AND OWNED BY P.VENKATESWARLU, PRINTED AT UTTEJITHA PRINTERS, H.No.801, BUDHAWARPETA, KURNOO 518001,A.P,
PUBLISHED FROM HO.NO.45/403- 10, BHAGATSING NAGAR, KURNOOL AP, Cell : 9700370499, Email : vijayasarathi2010@gmail.com